

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

10-10-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 251, పేజీలు : 12 వెల : 6.50


దేశంలో కులగణనకు సిడబ్ల్యుసి ఏకగ్రీవ మద్దతు

5లో

బిజెపి ఫేర్‌వెల్‌కు మోగిన నగారా: ఖర్గే

# మార్చి, ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు



సోమవారం విజయవాడలో జరిగిన వైఎస్సార్సీ విస్తృత స్థాయి సమావేశంలో ప్రసంగిస్తున్న సిఎం జగన్. హాజరైన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు

## రాష్ట్రంలో మళ్లీ మన ప్రభుత్వమే

వైఎస్సార్సీ విస్తృత సమావేశంలో సిఎం జగన్

- 99% వాగ్దానాలు నెరవేర్చాం.. ఫిబ్రవరిలో కొత్త మేనిఫెస్టో
- 25 నుంచి 3 ప్రాంతాల్లో బస్సు యాత్రలు
- నవంబర్ 10 దాకా జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులు
- డిసెంబర్ 11 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'
- అన్ని ప్రాంతాల అభివృద్ధికే 3 రాజధానులు
- చంద్రబాబుపై రాజకీయ కక్షలేదు, అరెస్టు సమయంలో లండన్‌లోనే ఉన్నా
- చంద్రబాబును మోయడమే పవన్ పని: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో మళ్లీ తమ ప్రభుత్వమే వస్తుందని, ప్రజలను నమ్ముకున్నాం, వారికిచ్చిన వాగ్దానాలన్నింటిని నేరవేర్చాం కాబట్టే ఇంత నిర్భయంగా,ధీమా ఈ విషయం చెబుతున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వైఎస్సార్సీ తప్ప ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న పార్టీ దేశంలోనే లేదన్నారు.2018లో ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో అధికారం ఇచ్చారన్నారు.వారి ఆశల మేరకు పాలన అందించామన్నారు. ప్రజలు మనలను ఈ సారి ఎన్నికల్లో గతంలో కన్నా ఘన విజయం అందిస్తారని తెలిపారు.పరిపాలన వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశలో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామన్నారు.52 నెలలుగా ప్రజలకు తొలి సేవకుడిగా బాధ్యతగా వ్యవహరించానన్నారు. అధికారం బాధ్యతను ఇచ్చిందన్నారు. మన ప్రభుత్వం సువర్ణాక్షాలతో లిఖించేలా పాలన అందించామన్నారు.మూడు ప్రాంతాల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ మూడురాజధానుల ఏర్పాటు చేస్తామన్నారు. వైఎస్సార్సీపీ తప్ప ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్న నమ్మకంతోనే ప్రజల ముందుకు వెళ్తున్నామన్నారు.విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో వైకాంగ్రెస్‌పార్టీ క్షేత్రస్థాయి నుంచి ఎంఎల్‌ఏలు తదితర ప్రజాప్రతినిధులు, పార్టీనేతలు, ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా సిఎం జగన్ మాట్లాడుతూ వైకాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలంతా నా కుటుంబసభ్యులే నన్నారు. 52నెలల పాలనలో వ్యవస్థలో అనేకమార్పులు తీసుకువచ్చా

≫2



## అర్థశాస్త్రంలో క్లాడియాకు నోబెల్

**స్టాక్‌హోం, అక్టోబరు 9:** 2023 సంవత్సరానికి గాను ఆర్థిక శాస్త్రంలో అమెరికాకు చెందిన క్లాడియా గోల్డిన్‌కు నోబెల్ పురస్కారం లభించింది. మహిళల లేబర్ మార్కెట్ ఫలితాలపై విశేష కృషి చేసినందుకుగాను ఆమెకు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ ఈ బహుమతిని కేటాయించింది. క్లాడియా గోల్డిన్ అమెరికాకు చెందిన ప్రముఖ లేబర్ ఎకనమిస్ట్. హార్వర్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. మహిళా శ్రామికశక్తి, సంపాదనలో లింగ వ్యత్యాసం, ఆదాయ అసమానత, సాంకేతిక మార్పు, విద్య, వలసలతో సహా అనేక రకాల అంశాలపై ఆమె పరిశోధన చేశారు. 1990 ల్లోనే హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక విభాగంలో పనిచేసిన ఏకైక మహిళ క్లాడియా గోల్డిన్. మహిళా ఆర్థిక శక్తిపై ఆమె తీవ్రమైన పరిశోధన చేశారు. నోబెల్ బహుమతుల విజేతలను ప్రకటించే క్రమంలో ఇప్పటికే వైద్య, భౌతిక రంగాల్లోని అవార్డు గ్రహీతలను ప్రకటించిన కమిటీ బుధవారం రసాయన శాస్త్రం, గురువారం సాహిత్యం, శుక్రవారం నోబెల్ శాంతి రంగాల్లో బహుమతుల విజేతలను ప్రకటించింది. చివరగా ఈ నెల 9న ఆర్థికశాస్త్రంలో విజేతను ప్రకటించింది జ్యూరీ. నోబెల్ విజేతలకు డిసెంబరు 10న బహుమతులను ప్రదానం చేస్తారు. గత యేడాది నోబెల్ గ్రహీతలకు 10 మిలియన్ల స్వీడిష్ క్రోనర్లు అందజేశారు. ఈసారి ఆ బహుమతిని మరింత పెంచుతూ 11 మిలియన్ల క్రోనర్లు ఇవ్వనున్నారు.



# నవంబర్ 30న తెలంగాణలో పోలింగ్

- మరో నాలుగు రాష్ట్రాలకూ షెడ్యూలు విడుదల చేసిన సిఇసి రాజీవ్ కుమార్
- చత్తీస్‌గఢ్‌లో రెండు దశలుగా పోలింగ్
- మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరంలో ఒకే విడతలో ఎన్నికలు
- డిసెంబర్ 3న కౌంటింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 9:** 2024 సార్వత్రిక సమరానికి ముందు కీలకమైన ఐదు రాష్ట్రాల ఎన్నికలకు నగారా మోగింది. తెలంగాణతో పాటు రాజస్తాన్, మిజోరాం, మధ్య ప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం సోమవారంనాడు ఢిల్లీలో షెడ్యూల్ ప్రకటించింది. మధ్యప్రదేశ్, రాజస్తాన్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఇసి వెల్లడించింది. రాజస్తాన్‌లో నవంబర్ 23న,మధ్యప్రదేశ్‌లో నవంబర్ 17న ఎన్నికలు జరగనున్నాయి. చత్తీస్‌గఢ్‌లో రెండు విడతల్లో పోలింగ్ జరపనున్నట్లు ఈసీ తెలిపింది. నవంబర్ 7,17వ తేదీల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొంది. మిజోరంలో నవంబర్ 7న... చివరగా నవంబర్ 30న తెలంగాణలో పోలింగ్ నిర్వహించనున్నారు. అన్ని రాష్ట్రాల ఎన్నికల కౌంటింగ్ డిసెంబర్ 3న జరగనుంది. కౌంటింగ్ పూర్తయిన వెంటనే అదే రోజు ఫలితాలు విడుదల చేయనున్నట్లు ఈసీ ప్రకటించింది. తెలంగాణలో మొత్తం 119 స్థానాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా... మధ్యప్రదేశ్‌లో 230,రాజస్తాన్‌లో 200,చత్తీస్‌గఢ్‌లో 90,మిజోరాంలో 40 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. షెడ్యూల్ విడుదలతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చింది.

ఐదు రాష్ట్రాల్లో మొత్తం ఓటర్లు 16 కోట్లు, పురుష ఓటర్లు 8.2 కోట్లు, మహిళా ఓటర్లు 7.8 కోట్లు, తొలిసారి ఓటు వేసేవారు 60.2లక్షలు ఉన్నారు. మొత్తం పోలింగ్ స్టేషన్లు 1.77 లక్షలు ఏర్పాటు చేయనున్నారు. రాజస్తాన్‌లో అక్టోబర్ 30న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు తుది గడువు నవంబర్ 6న, నామినేషన్ల పరిశీలన నవంబర్ 7న, నామినేషన్ల ఉపసంహారణ గడువు నవంబర్ 9న ఉండనుంది. ఇక్కడ మొత్తం ఓటర్లు 5కోట్ల 25లక్షల మంది ఉన్నారు. మధ్యప్రదేశ్‌లో అక్టోబర్ 21న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇక్కడ మొత్తం ఓటర్లు ఐదు కోట్ల 60లక్షల మంది ఉన్నారు. చత్తీస్‌గఢ్‌లో అక్టోబర్ 13న తొలి విడత నోటిఫికేషన్, అక్టోబర్ 21న రెండో విడత నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇక్కడ

≫2



# హైకోర్టులో చంద్రబాబుకు షాక్

## 3 కేసుల్లో పిటిషన్లు కొట్టివేత

ముందస్తు బెయిలు అభ్యర్థనకు తిరస్కృతి

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ శాసనసభలో విపక్షనేత నారా చంద్రబాబు నాయుడుకు హైకోర్టు షాకిచ్చింది.ఆయన ఫైబర్‌నెట్, అమరావతి ఇన్నర్‌రింగ్‌రోడ్డు,అంగళ్లు కేసులో హైకోర్టులో దాఖలు చేసిన మూడు ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తూ సోమవారం హైకోర్టు తీర్పును వెలువరించింది.ఈ మూడు కేసులపై హైకోర్టు ఇటీవల విచారణ పూర్తి చేసి తీర్పును రిజర్వు చేసింది. ఎపిలో అమరావతి పరిధిలో మాస్టర్ ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్‌రింగ్ రోడ్డు,దానిని అనుసంధానించే రహదారుల ఎలైన్‌మెంట్ వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని అదికార పార్టీకి చెందిన మంగళగిరి ఎంఎల్‌ఏ ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సిఐడి గత ఏడాది మే 9న పలువురిపై కేసును నమోదు చేసింది.చంద్రబాబును మొదటి నిందితునిగా ఈ కేసులో సిఐడీ పేర్కొంది.ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ చంద్రబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.ఈ కేసులో చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సిద్దార్ధ లూథ్రా వాదనలు వినిపించారు. సిఐడి తరపున ఏజీ శ్రీరామ్ వాదనలువ వినించారు.ఉభయ పక్షాల వాదనలు పూర్తయిన తరువాత న్యాయస్దానం తీర్పు రిజర్వ్ చేసింది.ఈ రోజు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.గత ప్రభుత్వహాయంలో ఫైబర్‌నెట్ అక్రమాలు జరిగాయంటూ చంద్రబాబు సిఐడి కేసు నమోదు చేసింది,ఈ కేసులో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు సిద్దార్ధ లూథ్రా,సిద్దార్ధ అగర్వాల్ వాదనలు విన్పించారరు.ప్రభుత్వ విధాన నిర్ణయాలకు చంద్రబాబును బాధ్యున్ని చేయడం సరికాదని,ఈ కేసులో ఆయన ప్రమేయం లేదని వాదించారు.ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు.చంద్రబాబుపై ఈ కేసులో పక్కా ఆధారాలున్నాయని, విచారణ జరుపకుండానే ఆయన ముందస్తు బెయిల్ కోరడం,కేవలం సాక్షులను ప్రభావితం చేయడానికని సిఐడీ తరపున ఎజి శ్రీరామ్ వాదించారు.

ఈ బెయిల్ పిటిషన్ హైకోర్టు కొట్టివేసింది."సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధబేరి" ఆగస్టు 4న అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు వివాస్పదంగా మారాయి.ఈ నేపథ్యంలో అంగుళ్ళలో వైకాంగ్రెస్‌పార్టీ, టిడిపి కార్యకర్తల మధ్య ఘర్షణలు చెలరెగాయి.ఈ సందర్భంగా ఇరువర్గాలపై నమోదైన కేసుల్లో టిడిపి నేతలపై చంద్రబాబుతో సహా 179మందిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకున్నారు.ఈ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది.

**చంద్రబాబు బెయిల్, సిఐడి కస్టడీ పిటిషన్లును డిస్మిస్ చేసిన ఎసిబి కోర్టు**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్. సిఐడి కస్టడీ పిటిషన్లు రెండింటిని ఎసిబి కోర్టు సోమవారం మధ్యాహ్నం తరువాత డిస్మిస్ చేసింది.తీర్పు సమయంలో ఎసిబి కోర్టు న్యాయవాది ఎటువంటి కీలక వ్యాఖ్యలు చేసినట్లు సమాచారంలేదు.ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి వుంది.చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే, సిఐడి తరపున ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదించారు.గత శుక్రవారం విజయవాడ ఎసిబి కోర్టులో వాదనలు ముగిసాయి.ఈ కేసులో తీర్పును కోర్టు రిజర్వు చేసినట్లు న్యాయమూర్తి హిమబిందు ప్రకటించారు. ఈ రోజు తీర్పును

≫2

చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై 'సుప్రీం' విచారణ నేటికి వాయిదా 2లో

## ఐఆర్ఆర్ కేసులో మరో ఐదుగురు నిందితులు

వారిలో నారాయణ భార్య రమాదేవి

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది.ఈ కేసులో ఇప్పటికే మాజీ సిఎం చంద్రబాబు, మాజీ మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ మరికొంత మంది నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో నారా లోకేష్, నారాయణలను తదుపరి ఆదేశాల వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. లోకేష్ ముందస్తు బెయిల్ పిటిషన్ న్యాయస్దానం విచారణ పరిధిలో ఉంది.తాజాగా ఈ కేసులో నిందితుడు నారాయణ భార్య రమాదేవితో సహా, నారాయణ కళాశాల ఉద్యోగి ధనుంజయ్‌కుమార్ భార్య ప్రమీల, నారాయణ బంధువు ఆవుల మణిశంకర్, నారాయణ భార్య రమాదేవి బంధువు రాపూరి సాంబశివరావు, వరుణ్‌కుమార్ కొత్తాపు పేర్లను సీఐడీ నిందితుల జాబితాలో చేర్చింది.

ఈ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను ఎపి హైకోర్టు సోమవారం కొట్టివేసింది. ఇక ఈ కేసులో నారాయణ, లోకేష్‌లను విచారణకు హాజరు కావాల్సింది సిఐడి ఆదేశించింది.

# కృష్ణాజలాలపై న్యాయపోరాటం

## కేంద్ర నోటిఫికేషన్ వ్యతిరేకిద్దాం: సిఎం జగన్



ఇరిగేషన్ శాఖ అధికారులతో సిఎం జగన్ ఉన్నతస్థాయి సమావేశం

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జలాలపై పునః సమీక్షను చేసేందుకు కేంద్రం ప్రభుత్వం కొన్ని విధి,విధానాలను మార్పుస్తూ జారీ చేసిన నోటిఫికేషన్ అంశంపై తీవ్రంగా స్పందించాలని ఎపి ప్రభుత్వం అభిప్రాయపడుతుంది. ఈ క్రమంలో కేంద్రం నీటి జలాల కేటాయింపు అంశాలపై జారీ చేసిన మార్గదర్శకాల అభ్యంతరం తెలుపుతూ ప్రధాని నరేంద్రమోడీ,కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలకు మరో పర్యాయం లేఖ రాయాలని నిర్ణయించారు.కృష్ణానది జలాల పంపిణీపై రాష్ట్ర ప్రయోజానికి సంబంధించి ఏ మాత్రం రాజీ పడొద్దని అధికారులకు సిఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు.

జలవనరుల శాఖ అధికారులతో తన మజిలీ కార్యాలయంలో సిఎం జగన్ సోమవారం కీలక సమీక్షా సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాలపై కేంద్రం తాజా విధివిధానాలు జారీ చేసిన దృష్ట్యా వీటిపై సమావేశంలోచర్చించారు. మంత్రి అంబటి రాంబాబు, జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్‌తో ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.కృష్ణా జలాల పునః సమీష ద్వారా రాష్ట్రానికి జరిగే నష్టంపై సీఎం జగన్ సమీక్షా సమావేశంలో అధికారులు వివరించారు. సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపైన సమగ్రంగా చర్చించారు. కృష్ణా జలాల పంపిణీపై గతంలో ఇచ్చిన కేటాయింపులపై సమగ్రంగా చర్చించారు. కెడబ్ల్యుడిటి-2 తీర్పుద్వారా మిగులు జలాల కేటాయింపుల్లోను నష్టం జరుగుతోందని అధికారులు సీఎం జగన్ దృష్టికి తెచ్చారు. కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాలతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టాన్ని ఉల్లంఘించేలా ఉందన్నారు.ఇప్పటికే సుప్రీం కోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉండగా,గెజిట్ విడుదల చేసారని వివరించారు.,అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టంలోని క్లాజ్-4ను సైతం ఉలంఘించి ఈ విధి విధానాలు జారీ చేసారన్నారు ట్రైబ్యునల్ కేటాయింపులు, పంపకాలను పునఃపరిశీలించరాదని చట్టం చెబుతున్నా,, దానిరి విరుద్ధంగా కేంద్రం విధివిధానాలను చేసిందని సిఎం జగన్ దృష్టికి తీసుకునివెళ్లారు. అదే తెలంగాణా 214 టీఎంసీలు తరలిస్తున్నా, ఆ మేరకు ఎపి వాటాలపై మౌనం వహించడంపైనాసమావేశంలో చర్చించారు. ఈ అంశంలో న్యాయపోరాటంతో పాటు కేంద్రంపై తీవ్రవత్తిడి తేవాలని సిఎం జగన్ ఆదేశించారు.



వాడపల్లిలో వినూత్న రీతిలో పడవలపై జెండాలు, ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న దృశ్యం

# ప్రజాస్వామ్యానికే ప్రమాదకరం

## టిడిపి నిరసన దీక్షల్లో పార్టీ శ్రేణులు

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు

**అమరావతి, అక్టోబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడిన పాలనంతా కక్ష తీర్చుకోవటం, దాడులు చేయటం మాత్రమేనని రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నేతలు హోరెత్తారు.. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో పైసా అవినీతి నిరూపించకుండా చంద్రబాబుపై కక్షసాధంపులో భాగంగానే అరెస్టుచేశారన్నారు.. రెండేళ్లుగా విచారణ సాగిస్తూ కూడా ఇప్పటికీ రూపాయి చంద్రబాబుకు చేరిందనటానికి ఆధారాలే చూపలేకపోయారన్నారు. ఇంతకన్నా దిక్కుమాలిన పాలన ఇంకెక్కడైనా ఉంటుందా అని నేతలు పేర్కొన్నారు.. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ 'బాబుతో నేను' కార్యక్రమాన్ని 27వ రోజు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు.. ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావటం తథ్యమని అన్నారు.. శింగనమల నియోజకవర్గ బుక్కరాయ సముద్రంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు ఆమరణ దీక్ష 2వ రోజు కొనసాగుతోంది... పార్లమెంట్ పారీన అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు.. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడులోమండలంలోని నాడు కోనాయపాలెంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేపట్టారు.. గుడిమెట్ల గ్రామంలో ద్వారకా వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కొత్తపేట నియోజకవర్గంలో బండారు సత్యానందరావు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కడప ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బెస్తసాధికార

≫2

# ఖర్గేతో రఘువీరా, గిడుగు భేటీ

2లో

# మార్చి, ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు

≫ మన్నారు. గ్రామ స్థాయిలోనే సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చామన్నారు.ప్రతి 50 ఇళ్ళకు ఒకరు ఉండేలా వలంటీర్ వ్యవస్థను తీసుకునివచ్చామన్నారు.మేనిఫేస్టోలో చెప్పిన విధంగా 99శాతం హామీలను నేరవేర్చామన్నారు. వైఎస్ జగన్ అంటే మాట నిలబెట్టుకుంటాడని నిరూపించుకున్నామన్నారు. వ్యవస్థలోగాని, పాలనలోగాని ఇన్ని మారు ్పలు తెచ్చిన పార్టీ లేదన్నారు.ఫ్రిబవరిలో వైఎస్సార్పీ మేనిఫెస్టోతో ప్రజల వద్దకు వెళదామన్నారు. మారి ్చలో ఎన్నికలకు సన్నద్దమవుదామన్నారు.వైఎస్సార్పీపీ శ్రేణులంతా గ్రామ స్థాయి నుంచే మమేకమవ్వాలన్నారు.నేతలు,కార్యకర్తలు కలిసికట్టుగా అడుగులు వేయాలన్నారు,.రాబోయేది కురక్షేత్రం యుద్దం,పేదవాడికి,పెత్తందార్లుకు మధ్య యుద్దమన్నారు,పేదవాడి పార్టీ వైఎస్సా ర్సీపీ.రాబోయే రోజుల్లో జరిగేది క్లాస్‌వార్ అన్నారు.పేదవాడు ఒక వైపు,పెత్తందార్లు మరో వైపు పేదవాళ్ళు మొత్తం ఏకం కావాలన్నారు.అప్పుడే పెత్తందార్లను ఎదుర్కోగలమన్నారు.ఎన్నికల సంగ్రామంలో పొత్తు ప్రజలతోనే, మీ బిడ్డ పొత్తులపై ఆధారపడడు. దేవుడిని, ప్రజలనే నమ్ముకున్నానన్నారు. సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించిన ప్రభుత్వం మనదన్నారు. రాష్ట్రంలోని 87శాతం కుటుంబాలకు సంక్షేమాన్ని అందించామన్నారు.ఎక్కడా లంచాలకు తావులేదన్నారు.వివక్షకు చోటులేదన్నారు.మనం అమలు చేసిన ప్రతీ కార్యక్రమం ఒక విప ్లవమన్నారు. ధైర్యంగా ప్రతి ఇంటికి వెళ్లి అడగడం ఒక చరిత్ర అన్నారు.ఎన్నికల తరువాత కుడా ఎప్పుడూ ఎమ్మెల్యేలు ప్రజల మధ్యలోనే ఉన్నారు,వైఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని మనం ప్రజలకు మరింత మంచి చేయడానికి తీసుకుని వస్తున్నామన్నారు.

నవంబర్ 1 నుంచి వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 10 వరకు కొనసాగుతుంది. వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలోకి తీసుకు వెళ్ళాలన్నారు,.మండల స్థాయి నేతలు సచివాలయాలను సందర్శించాలన్నారు, రాష్ట్రంలో జరిగిన మంచి గురించి ప్రజలకు చెప్పాలన్నారు.2019లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న విషయాన్ని చెప్పాలన్నారు.రాష్ట్రానికి, ప్రతి ఇంటికి జరిగిన మంచిని తెలపాలన్నారు. టిడిపి,దత్తపుత్రుడి మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. చంద్రబాబుపై నాకు రాజకీయ కక్షలేదు,ఆయన అరెస్ట్ సమయంలో లండన్‌లో ఉన్నానన్నారు, ఆయన బయట వున్నా,బయట ఉన్నా ఒక్కటే,మోసాలు,వెన్నుపోట్లు,విధ్వంసం చేయడం తప్ప అన్నారు. దత్తపుత్రుడు బిజెపితో ఉన్నానంటున్నాడు. మళ్లీ టిడిపితో పొత్తు ప్రకటించాడన్నారు.బహుశా అతని ఉద్దేశం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలితో సహా అంతా సగం టిడిపి వాళ్లే అని కాబోసునన్నారు.15ఏళ్ళు రాజకీయాల్లో ఉండి పవన్ చేసిందేమీటీ,చంద్రబాబును భుజాన మోయడం తప్పగ్రామాల్లో క్యాడర్ లేదన్నారు.మన ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిద్దామన్నారు.అందుకోసం అక్టోబరు 25 నుంచి డిసెంబర్ 31 వరకు బస్సు యాత్ర,మూడు ప్రాంతాల్లో బస్సు యా త్ర ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర ఉంటుంది.ఎమ్మెల్యేలు,సీనియర్ల ఆధ్వర్యంలో బస్సు యాత్ర జరుగుతుంది.ఈ బస్సు యాత్ర బృందంలో ఎస్సీ.ఎస్టీ,బీసీ,మైనార్టీ నేతలుంటారు.ప్రతీరోజు మూడు మీటింగ్‌లు జరుగుతాయి, ప్రభుత్వం చేసిన మంచి,సామాజిక న్యాయం,సాధికారత గురించి తెలియజేయాలన్నారు,.ఇది బస్సు యాత్ర మాత్రమే కాదన్నారు.

సామాజిక న్యాయయాత్ర అన్నారు. పేద వారికి జరిగిన మంచిని వివరించే యాత్రన్నారు. బస్సు యాత్రలో పార్టీ శ్రేణులు పాల్గొనాలన్నారు.రాష్ట్రంలో జరిగిన మంచి గురించి ప్రజలకు చెప్పాలన్నారు. టిడిపి, దత్తపుత్రుడి మోసాలను ప్రజలకు వివరించాలన్నారు,ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తామన్నారు.డిసెంబర్11 నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జనవరి15 వరకు ఆడుదాం,ఆంధ్రా క్రీడా సంబురం జరుగుతుందన్నారు,గ్రామ స్థాయిలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులను గుర్తిస్తామన్నారు.భారత్‌లో వైనాట్ ఎపి పరిస్థితి రావాలన్నారు, విజేతలు రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటారు. జనవరి1వ తేది నుంచి పెన్షన్ పెంపు కార్యక్రమం ఉంటుంది,ఇచ్చిన మాట ప్రకారం రూ.3000 పెన్షన్ పెంపు అందిస్తామన్నారు.

అవ్వాతాతలు, వితంతువులకు రూ.మూడు వేల పెన్షన్‌ను వచ్చే జనవరి నుంచి ఇచ్చిన మాట ప్రకారం ఇస్తామన్నారు.వైఎస్సా ర్సీపీ అధికారంలోకి రాక ముందు 39లక్షల మందికి పెన్షన్లు ఉండేవన్నారు.మేము అధికారంలోకి వచ్చాక 66 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చామన్నారు. నెలకు రూ.2వేల కోట్లు భారం చిరునవ్వుతో భరిస్తున్నామన్నారు.జనవరి10 నుంచి జనవరి20వరకు వైఎస్సా ర్ చేయూత అందిస్తామన్నారు.


రూ.19వేల కోట్లు చేయూత ద్వారా అందిస్తున్నామన్నారు.జనవరి10 నుంచి జనవరి 20 వరకు వైఎస్సా ఆర్ చేయూతను అందిస్తామన్నారు.రూ.19వేల కోట్లు చేయూత ద్వారా అందిస్తున్నామన్నారు.జనవరి 20 నుంచి 30వరకు వైఎస్సా ర్ ఆసరా ఇస్తామన్నారు. ఇప్పటికే మూడు దఫాలుగా ఆసరా ఇచ్చామన్నారు. పొదుపు సంఘాలకు మొత్తంగా రూ.31వేల కోట్లు అందిస్తున్నామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని పార్టీ నుంచి చేపడుతున్నామన్నారు. వచ్చే రెండు కార్యక్రమాలు చేపడతామన్నారు.గతంలో చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల చాలా పాజిటీవ్ వచ్చిందన్నారు.దాదాపు 98 లక్ష సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు.అర్హులైనవారికి అవసరమైన ధృవ పత్రాలను జారీ చేసామన్నారు.ఇప్పుడు ఆరోగ్య సురక్షను చేపట్టామన్నారు. ఆరోగ్యపరంగా ప్రతి ఇంటిని జల్లెడపడతామన్నారు.1.60కోట్లు కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు.ఇప్పటికే ఈ కార్యక్రమం కింద 15వేలకుపైగా ఆరోగ్యశిబిరాలను నిర్వహించే కార్యక్రమం రోజువారిగా జరుగుతుందన్నారు.

నవంబరు10 నాటికి ఈ కార్యక్రమం ముగిస్తే ఆ వెంటనే ఇంకో కార్యక్రమం మొదలవుతుందన్నారు.హెల్త్ క్యాంపుల్లో ఉచితంగా మందులు, పరీక్షలు చేస్తామన్నారు. గుర్తించిన వారికి చేయూతనిచ్చి వారికి మెరుగైన చికిత్సలు అందిస్తామన్నారు.నయం అయ్యేంత వరకు విలేజీ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో వారికి చేయూతనిస్తామన్నారు.ఇందులో ప్రజాప్రతినిధులను, పార్టీ శ్రేణులను మమేకం చేస్తామన్నారు,మొత్తం 5 దశల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు.మొదటి దశలో వాలొంటీర్లు.గృహ సారధులు ప్రతి ఇంటికీ వెళ్లి ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి వివరిస్తారు.రెండో దశలో ఏఎన్ఎంలు, సీహెచ్‌దవోలు,ఆశా వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి పరీక్షలు చేయడానికి వెళ్తారు. ఆరోగ్యశ్రీపైన అవగాహన కల్పిస్తారన్నారు.

మూడో దశలో వాలంటీర్లు.గృహ సారధులు, ప్రజా ప్రతినిధులు క్యాంపు ఏర్పాటు,తేదీ. వివరాలు తెలియచేస్తారన్నారు.నాలుగో దశలో క్యాంపులను ఏర్పాటు చేసామన్నారు,వీటికి మంచి స్పందన వచ్చిందన్నారు.ఐదో దశలో అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వారికి నయం అయ్యేంత వరకు చేయూత నిస్తారని వివరించారు. ఏఎన్ఎం/సిహెచ్‌ఓల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో అవసరమైన శిక్షణను, ప్రచార సామాగ్రిని టెస్టింగ్ కిట్లను, ఔషధాలను,అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలని సూచించారు.ఫిబ్రవరిలో ఎన్నికల ప్రణాళిక వస్తుందన్నారు.బహుశా మార్చి, ఏప్రిల్ నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతా యన్నారు.మనం ఘన విజయం సాధిస్తామన్నారు.

## ఖర్గేతో రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు భేటీ

**విజయవాడ,అక్టోబరు 9, ప్రభాత'వార్త' ప్రతినిధి :** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో సిడబ్లుసి సభ్యులు ఎన్ రఘువీరారెడ్డి, పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సోమవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం జరిగిన మర్యాదపూర్వక భేటీలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పలు విషయాలు చర్చకువచ్చాయి. పార్టీ సంస్థాగత అంశాలతో పాటు రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీబలోపేతం పైన నేతల మధ్య చర్చ జరిగింది.


ఖర్గేకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డి

## పోలింగ్

≫ మొత్తం ఓటర్లు 2 కోట్ల 30 లక్షల మంది ఉన్నారు. మిజోరంలో అక్టోబర్ 13న నోటిఫికేషన్ విడుదల కానుంది. మొత్తం ఓటర్లు 8 లక్షల 52వేల మంది ఉన్నారు. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాలలో నాలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు వచ్చే ఏడాది జనవరిలో గడువు ముగియనుంది. మిజోరం ప్రభుత్వానికి డిసెంబర్ 17 వరకు గడువు ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ఒకేసారి షెడ్యూల్ విడుదల చేసింది.

**నాలుగు రాష్ట్రాలలో..**

మధ్యప్రదేశ్ - నవంబర్ 17
రాజస్థాన్ - నవంబర్ 23
మమిజోరం - నవంబర్ 7
చత్తీస్‌గఢ్ - నవంబర్ 7, 17

## తిరుమలలో తెలంగాణ సిఎం కెసిఆర్ సతీమణి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్9:** బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సతీమణి కల్వకుంట్ల శోభ తిరుపతికి వెళ్లారు. హైదరాబాద్ నుంచి తిరుపతి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న అనంతరం ఆమె తిరుమలకు వెళ్లారు. ఈ సందర్భంగా టిటిడి అధికారి రామకృష్ణ పుష్పగుచ్చం ఇచ్చి ఆమెకు స్వాగతం పలికి బస ఏర్పాట్లు చేశారు. తిరుమలలో సోమవారం రాత్రికి అక్కడే ఉండి మంగళవారం ఉదయం స్వామి వారిని ఆమె దర్శించుకోనున్నారు.

## ప్రజాస్వామ్యానికే ప్రమాదకరం

≫ కమిటీ కన్వీనర్ రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఒంటిమిట్ట రామాలయం వరకు పాదయాత్ర చేశారు.. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్‌శ్రీనివాసులు రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి హరిప్రసాద్ పాల్గొన్నారు.. చీరాలలో యాదవ సామాజిక వర్గం నాయకులు మెడలకు ఉరితాళ్లు బిగించుకుని వినూత్నంగా నిరసన తెలిపారు.. నెల్లూరులో కోటంరెడ్డిశ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో మేము సైతం.. దీక్ష చేపట్టారు.. గేదె మెడలో పోస్టర్‌వేసి పాలిచ్చే గేదెల్లారా.. మీరన్నా పరిపాలించటం నేర్పండి.. ఈమూర్ఖపు దున్నపోతు జగన్‌రెడ్డికి అంటూ వాల్‌పోస్టర్లు వేశారు. బత్తలపల్లిలో శివాలయం నుంచి పోట్లమరీ గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం వరకు తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐటిడిపినేతలు పాదయాత్రగా వెళ్లారురు. కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం గుడిపల్లిలో మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు చౌదరి ఆధ్వర్యంలో చిత్రలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలునిర్వహించారు.. అనంతరం చేతులకు సంకెళ్లు వేసుకుని వినూత్ననిరసన తెలిపారు. పెనుగొండ నియోజకవర్గం పెద్ద చెరువు కట్ట (గేట్) శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం గేట్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి పెనుగొండ పట్టణ కేంద్రంలో కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం వదరకు 7కి.మీ మేర పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి బికె పార్ధసారధి, మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జి గుండుమల తిప్పిస్వామి పాదయాత్ర చేపట్టి సంఘీభావంతెలిపారు.. ఒంగోలు నియోజకవర్గంలో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.. సిపిఐ రాష్ట్ర కమిటీ కార్యదర్శి రామకృష్ణ సంఘీభావం తెలిపారు.. యలమంచిలి నియోజకవర్గం వాడపల్లిలో వినూత్న రీతిలో అవలో పడవలపై జెండాలు,ప్లకార్డులతో చెవిలో పువ్వులతోనిరసన తెలిపారు. మాజీఎంపి పప్పుల చలపతిరావు, పార్లమెంట్‌పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగ జగదీశ్వరరావు. యలమంచిలి నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ నిరసన కార్యక్రమాల్లో పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు, బొండా ఉమామహేశ్వరరావు, రెడ్డప్పగారి శ్రీనివాసులరెడ్డి, వంగలపూడి అఅనిత, కాల్వ శ్రీనివాసులు,పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్, జ్యోతుల నవీన్, గన్నీ వీరాంజనేయులు, కొనకళ్ల సత్యనారాయణ, నెట్టెం రఘురామ్, తెనాలి శ్రావణ్‌కుమార్, ఏలూరి సాంబశివరావు, పల్లా శ్రీనివాసరావు, మల్లెల రాజశేఖర్‌గౌడ్, బికె పార్ధసారధి, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, వెలగపూడి రామకృష్ణబాబు, పిజివిఆర్ నాయుడు (గణబాబు), నిమ్మకాయల చినరాజప్ప,వేగుళ్ల జోగేశ్వరరావు, గోరంట్ల బుచ్చియ్యచౌదరి,నిమ్మలరామానాయుడు, మంతెన రామరాజు, గద్దె రామ్మోహనరావు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటిరవికుమార్, డోలా బాల వీరాంజనేయస్వాఇ, పయ్యావుల కేశవ్, మాజీ మంత్రులు దేవినేని ఉమా, ప్రత్తిపాటి పుల్లారావు, కిడారి శ్రావణ్‌కుమార్, కిమిడి కళావెంకట్రావు, గొల్లపల్లి సూర్యారావు, పితాని సత్యనారాయణ, కొల్లు రవీంద్ర, కన్నా లక్ష్మీనారాయణ, భూమా అఖిలప్రియ, పరిటాల సునీత, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిలు, రాష్ట్ర, మండల నాయకులు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.


**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:09/10/23

| DAY - SINGAM SERIES Dr No:208 | DAY - KUIL SERIES Dr No:208 |
|---|---|
| 1st Prize Rs.100000/- 348714 | 1st Prize Rs.100000/- 485206 |
| 2nd Prize Rs.7000/- 69878 | 2nd Prize Rs.7000/- 87500 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07226 07561 10950 13966 23007 | 18249 29333 34056 36349 44214 |
| 26559 30261 47030 49780 68887 | 51184 52999 79429 88766 97904 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0825 1585 2433 2710 4022 5466 6088 | 0286 0402 1145 1312 2005 4720 5057 |
| 6970 7981 9037 | 5856 7181 7735 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0247 0629 2271 2573 4322 4572 6544 | 0641 3026 3442 3454 3460 3760 7514 |
| 7268 8329 9449 | 7762 8817 9757 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0008 1235 2306 4105 6006 7504 8934 | 0108 1754 3356 4652 6500 7487 8857 |
| 0018 1362 2521 4181 6190 7632 9026 | 0309 1891 3375 4813 6584 7572 8988 |
| 0034 1402 2529 4243 6604 7725 9416 | 0353 2212 3401 4843 6635 7740 9027 |
| 0108 1476 2769 4415 6665 7882 9470 | 0557 2246 3446 4871 6704 7819 9479 |
| 0270 1500 2771 4511 6700 8101 9544 | 0805 2278 3500 4888 6937 7865 9560 |
| 0352 1525 2787 4519 6753 8133 9670 | 1051 2344 3531 4930 6970 7876 9573 |
| 0359 1698 2795 4601 6779 8157 9716 | 1092 2744 3688 5008 7080 8198 9603 |
| 0523 1791 2986 4716 6876 8163 9787 | 1094 2805 3748 5045 7127 8243 9858 |
| 0623 1866 3167 4990 7112 8375 9796 | 1126 2889 3799 5185 7229 8326 9881 |
| 0738 1961 3175 5041 7128 8540 9880 | 1134 3082 3837 5405 7308 8392 9895 |
| 0785 2004 3246 5043 7237 8602 | 1187 3133 3874 5658 7394 8406 |
| 0812 2032 3570 5086 7321 8715 | 1457 3180 3959 5853 7409 8471 |
| 0826 2042 3652 5187 7359 8717 | 1503 3200 3966 6242 7412 8476 |
| 1080 2045 3851 5421 7375 8721 | 1557 3267 4110 6260 7450 8601 |
| 1191 2289 3862 5847 7398 8874 | 1598 3319 4169 6493 7485 8706 |

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:09/10/23

| DAY - ROSA SERIES Dr No:208 | DAY - DEAR SERIES Dr No:208 |
|---|---|
| 1st Prize Rs.100000/- 132150 | 1st Prize Rs.100000/- 966372 |
| 2nd Prize Rs.7000/- 79758 | 2nd Prize Rs.7000/- 77053 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03310 09734 19885 20048 21747 | 06145 16848 24974 29255 31814 |
| 33086 41763 74406 87449 95209 | 38191 72282 75540 76309 97082 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2996 3569 4141 5976 6640 8250 8654 | 0913 1007 1872 3729 5285 5368 6104 |
| 8963 9880 9994 | 7865 8450 9512 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0376 0460 4205 4611 4800 6139 6223 | 0403 1432 1823 3800 7376 8381 8781 |
| 6321 8339 9630 | 9621 9689 9979 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0012 1272 2761 4427 6271 7866 9268 | 0035 1939 3286 4480 6166 7670 9095 |
| 0018 1287 2773 4442 6365 7923 9365 | 0110 1986 3464 4668 6263 7682 9163 |
| 0020 1299 3154 4617 6418 7936 9443 | 0182 1998 3524 4710 6295 7778 9327 |
| 0082 1311 3396 4645 6505 8177 9457 | 0246 2105 3701 4759 6493 7784 9335 |
| 0247 1421 3537 4648 6584 8321 9508 | 0549 2144 3703 4795 6548 8031 9411 |
| 0336 1641 3656 4676 6637 8334 9641 | 0661 2145 3799 5043 6626 8036 9417 |
| 0431 1776 3716 4945 6964 8521 9705 | 0766 2313 3867 5248 6672 8284 9509 |
| 0458 1889 3865 5456 6996 8669 9813 | 0840 2393 3968 5533 6968 8517 9568 |
| 0485 1897 4015 5486 7026 8718 9926 | 0898 2407 4019 5739 7001 8528 9725 |
| 0487 2003 4029 5508 7239 8799 9954 | 1403 2540 4166 5761 7049 8678 9974 |
| 0664 2077 4128 5580 7450 8860 | 1444 2603 4214 5787 7129 8693 |
| 0680 2100 4156 5585 7513 8895 | 1574 2642 4264 5805 7403 8793 |
| 1074 2301 4193 6030 7559 8927 | 1628 2703 4333 5882 7405 8915 |
| 1092 2658 4218 6179 7603 9049 | 1630 3009 4374 5975 7544 8941 |
| 1257 2662 4332 6209 7682 9194 | 1668 3128 4451 5979 7623 9046 |

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:09/10/23

| DAY - THANGAM SERIES Dr No:208 | DAY - VAIRAM SERIES Dr No:67 |
|---|---|
| 1st Prize Rs.100000/- 759438 | 1st Prize Rs.50000/- 479797 |
| 2nd Prize Rs.7000/- 08527 | 2nd Prize Rs.7000/- 76991 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10917 12929 13906 21709 32627 | 06620 08769 22980 40237 40397 |
| 60930 62760 70087 76446 86605 | 55704 60587 61165 74565 75764 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0164 0266 0497 1230 2993 4039 6294 | 2802 3447 3531 4109 5099 6286 6462 |
| 6563 7518 9777 | 6494 6579 7625 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0036 0426 1932 4008 4354 4394 7073 | 0014 0110 0677 2076 2216 2689 6311 |
| 7377 7701 7722 | 7843 8209 8695 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 1767 3346 4722 6263 7058 8932 | 0045 1365 2862 4810 6191 7598 8902 |
| 0375 1811 3392 4840 6310 7539 9051 | 0173 1398 3198 4838 6386 7635 8922 |
| 0399 1901 3403 4845 6354 7564 9199 | 0318 1454 3262 4920 6449 7716 9025 |
| 0408 2078 3642 4923 6407 7712 9229 | 0356 1510 3305 4971 6468 7718 9182 |
| 0457 2379 3678 4996 6415 7763 9259 | 0400 1565 3348 5182 6563 7732 9583 |
| 0652 2505 3832 5055 6553 7890 9620 | 0463 1667 3529 5258 6676 7752 9590 |
| 0721 2583 3873 5187 6565 7984 9815 | 0606 1932 3664 5326 6804 7857 9718 |
| 0767 2594 3932 5236 6580 8015 9817 | 0692 2093 4058 5511 7063 7862 9854 |
| 0819 2642 3961 5301 6682 8272 9835 | 0837 2372 4340 5559 7118 7993 9884 |
| 0908 2667 4207 5311 6694 8519 9982 | 0854 2438 4454 5631 7159 8042 9984 |
| 1096 2753 4363 5328 6834 8536 | 0905 2468 4599 5659 7162 8190 |
| 1380 2905 4367 5547 6904 8548 | 1013 2611 4635 5830 7197 8251 |
| 1514 2952 4399 5826 6922 8561 | 1055 2658 4655 5838 7329 8313 |
| 1537 2978 4411 5995 6971 8597 | 1104 2745 4657 5943 7399 8757 |
| 1712 2989 4611 6110 7029 8912 | 1305 2842 4700 6001 7487 8814 |

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:09/10/23

| DAY - NALLANERAM SERIES Dr No:208 | DAY - MANI SERIES Dr No:67 |
|---|---|
| 1st Prize Rs.50000/- 963204 | 1st Prize Rs.50000/- 187736 |
| 2nd Prize Rs.7000/- 52599 | 2nd Prize Rs.7000/- 67989 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 23870 29633 37199 38428 53848 | 02752 03386 21524 31679 36773 |
| 53896 89613 91313 96104 99303 | 39191 56986 72353 75311 82936 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0133 0844 1798 2866 3837 5912 5919 | 0686 1337 2175 2944 4880 6219 8416 |
| 9346 9550 9685 | 8811 9312 9586 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1512 1772 2099 3764 4652 4894 5733 | 1864 3537 4892 4987 6085 6319 6403 |
| 7088 9345 9839 | 6665 6839 7669 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 1675 2807 4297 5915 7493 8570 | 0153 1564 3175 4355 5925 7376 8714 |
| 0130 1734 2896 4342 5927 7507 8617 | 0320 1721 3242 4391 5967 7384 8837 |
| 0279 2003 2905 4354 6050 7593 8729 | 0381 1729 3293 4463 6448 7415 8892 |
| 0294 2024 3202 4370 6273 7699 8793 | 0485 1851 3321 4588 6547 7464 9160 |
| 0383 2049 3291 4637 6277 7856 8870 | 0488 1856 3352 4600 6674 7493 9201 |
| 0578 2094 3427 4742 6429 7919 9319 | 0602 1888 3544 4941 6747 7533 9421 |
| 0911 2257 3432 4829 6609 8023 9433 | 0930 1905 3615 5135 6857 7778 9536 |
| 1008 2318 3461 5011 6616 8035 9646 | 0959 2216 3654 5323 6927 7837 9656 |
| 1088 2362 3823 5177 6633 8172 9736 | 0971 2516 3684 5354 6959 7864 9918 |
| 1206 2521 3835 5279 6729 8175 9845 | 0988 2585 3731 5542 7005 7930 9955 |
| 1230 2610 3839 5589 6841 8328 | 1110 2702 3751 5561 7040 7936 |
| 1305 2659 3841 5666 6955 8386 | 1215 2834 3794 5700 7124 8173 |
| 1370 2686 4105 5710 7136 8390 | 1266 2949 3795 5764 7276 8259 |
| 1552 2722 4194 5746 7156 8406 | 1277 3145 3803 5814 7280 8309 |
| 1611 2776 4229 5749 7301 8521 | 1366 3163 3863 5842 7355 8706 |

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:09/10/23

| DAY - KUMARAN SERIES Dr No:208 | DAY - VISHNU SERIES Dr No:208 |
|---|---|
| 1st Prize Rs.50000/- 638544 | 1st Prize Rs.50000/- 347105 |
| 2nd Prize Rs.7000/- 35300 | 2nd Prize Rs.7000/- 75901 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01237 04563 12483 19126 22977 | 16839 31278 34648 35778 37213 |
| 67593 74021 82588 90991 93670 | 37583 58406 62903 79942 97910 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0443 1575 1783 3263 4358 7202 7970 | 0584 1145 1206 1583 1902 3296 4884 |
| 8956 9457 9521 | 5756 8921 9821 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2471 2857 4444 5134 5154 5590 5981 | 0825 2219 2652 4781 5819 6565 7048 |
| 6877 7101 8833 | 7336 9096 9749 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0053 2360 3139 4476 6212 7495 8959 | 0029 1623 3670 5731 7277 8498 9285 |
| 0144 2382 3210 4557 6230 7510 8973 | 0078 1678 3744 5736 7346 8573 9302 |
| 0167 2562 3226 4819 6243 7560 9159 | 0120 1965 3897 5755 7547 8627 9357 |
| 0188 2631 3517 4834 6265 7568 9264 | 0177 2233 4147 5783 7588 8670 9360 |
| 0402 2642 3555 5114 6330 7586 9281 | 0192 2530 4155 5925 7889 8696 9486 |
| 0587 2644 3724 5395 6611 7598 9398 | 0199 2606 4182 6002 7891 8736 9642 |
| 0772 2727 3734 5442 6663 7671 9435 | 0342 2675 4356 6191 7896 8763 9713 |
| 0907 2767 3884 5521 6688 7872 9584 | 0357 2812 4517 6416 8031 8810 9720 |
| 0959 2841 3937 5603 6715 7974 9836 | 0528 2908 5331 6633 8189 8837 9777 |
| 1560 2842 3948 5682 6716 8280 9924 | 0632 2963 5369 6958 8259 8874 9826 |
| 1860 2921 4027 5721 6931 8287 | 0648 3249 5373 7038 8268 9055 |
| 2036 2988 4066 5835 6935 8372 | 0743 3550 5380 7043 8390 9064 |
| 2273 3009 4248 5859 7216 8678 | 1238 3630 5514 7079 8410 9111 |
| 2301 3047 4376 5880 7300 8820 | 1317 3633 5519 7161 8447 9187 |
| 2345 3091 4449 6069 7355 8936 | 1529 3668 5665 7250 8470 9227 |

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:09/10/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:208 | DAY - LION SERIES Dr No:67 |
|---|---|
| 1st Prize Rs.50000/- 436792 | 1st Prize Rs.50000/- 135985 |
| 2nd Prize Rs.7000/- 25517 | 2nd Prize Rs.7000/- 92525 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14587 36248 47266 47409 58387 | 13269 13477 24641 35532 46254 |
| 58578 58744 82882 93334 93560 | 46773 57585 68389 79253 81475 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0169 1020 2029 3391 5355 5424 5924 | 1200 2274 2602 4781 5322 6698 6729 |
| 6390 7569 9342 | 7581 9629 9703 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0154 0711 0725 1988 2143 6366 8339 | 3940 4904 5347 5374 7133 7948 8457 |
| 9258 9514 9823 | 8672 8762 9638 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0211 0966 3201 4444 5312 7020 8614 | 0033 1516 3178 5072 6456 8234 9071 |
| 0249 1502 3208 4458 5506 7074 8665 | 0109 1623 3179 5129 6538 8280 9136 |
| 0287 1503 3260 4463 5616 7075 8832 | 0183 1651 3180 5147 6581 8306 9227 |
| 0488 1586 3351 4502 5737 7308 8963 | 0465 1707 3209 5176 6747 8358 9287 |
| 0646 1703 3400 4562 5996 7406 8974 | 0501 1709 3257 5301 6784 8414 9383 |
| 0662 1755 3504 4623 6020 7542 8999 | 0595 1723 3313 5448 6859 8426 9407 |
| 0718 1813 3551 4625 6085 7580 9408 | 0645 1756 3415 5752 6897 8428 9510 |
| 0741 2137 3599 4656 6207 7638 9635 | 0780 2122 3666 5822 6983 8557 9590 |
| 0806 2209 3640 4731 6377 7747 9653 | 0830 2403 4058 5864 7481 8635 9761 |
| 0843 2323 3878 4749 6403 7750 9939 | 0881 2417 4113 5957 7564 8708 9886 |
| 0908 2374 4002 4757 6494 7890 | 0946 2436 4530 5986 7711 8756 |
| 0917 2408 4045 4834 6531 8211 | 1225 2445 4669 6051 7797 8819 |
| 0940 2499 4123 5143 6590 8243 | 1277 2826 4751 6065 7807 8841 |
| 0953 2759 4391 5202 6690 8320 | 1404 2880 4955 6098 8046 8860 |
| 0965 2979 4396 5310 6874 8356 | 1499 3156 5043 6442 8137 8921 |




సోమవారం న్యూఢిల్లీలో 'అగ్రి-ఫుడ్ సిస్టమ్'పై సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై 'సుప్రీం' విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో సీఐడీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని ఏపీ శాసనసభలో విపక్షనేత నారా చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సోమవారం జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం విచారించింది. కేసు తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.నేటి విచారణలో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు హరీష్ సాల్వే,అభిషేక్ మను సింఘ్వీ, సిద్దార్ధ లూథ్రా సుదీర్ఘవాదనలు వినిపించారు.17-ఏ ప్రకారం చంద్రబాబును గవర్నర్ అనుమతిలేకుండా అరెస్ట్ చేయకూడదని వాదించారు ఈ కేసులో మంగళవారం ఉదయం వాదనలు వినిపించేందుకు అనుమతిని ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గీ కోరారు..దీంతో రోహత్గీ అభ్యర్ధనకు సుప్రీం కోర్టు అనుమతినిచ్చింది..ఇందుకు చంద్రబాబు న్యాయవాదులు అభ్యంతరం చెప్పగా కేసులో ఒక వైపు వాదనలతో ఏలా ఏకీభవిస్తామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. విచారణ నేడు కొనసాగాలని ధర్మాసనాన్ని అభ్యర్ధించారు,దాంతో ధర్మాసనం రెండో వైపు వాదనలు వినాలిగా,ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సమయాన్ని పరిగణనలోకి తీసుకుంటే 17-ఏ వర్తించదనే వాదనను పరిశీలించాలిగా?,మీరు ఎందుకు 17-ఏ వివరించారు,ఇందులో ముఖ్య ఉద్దేశం చూడాలి కదా అని అభిప్రాయపడింది.చట్టం అనేది అవినీతి నిరోధానికి ఉండాలే తప్ప,అవినీతిని కాపాడేందుకు కాదు కదా? అవినీతి నిరోధించడంలో నష్టం జరుగకూడదనే బాధ్యతను మనం గుర్తించాలి కదా అని వ్యాఖ్యానించింది.ఈ రోజు ధర్మాసనం ఎదుట దాదాపు మూడుగంటల పాటు వాదప్రతివాదనలను నిందితుని పక్ష న్యాయవాదులు, సిఐడి పక్ష న్యాయవాదులు విన్పించారు. నేటికి కోర్టు వ్యవధి ముగుస్తుండటంతోను, సిఐడీ తరపు న్యాయవాదుల అభ్యర్ధన మేరకు విచారణను రేపటికి వాయిదా వేసింది.

## 3 కేసుల్లో పిటిషన్లు కొట్టివేత

≫ వెల్లడిస్తామని స్పష్టం చేసారు..స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నేరాభియోగాలను ఎదుర్కొంటున్న ఎపి అసెంబ్లీ విపక్షనేత చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు.ఇప్పటికి ఏసీబీ కోర్టు ఆయన రిమాండ్ వ్యవధిని మూడు పర్యాయాలు పెంచింది.ఈ క్రమంలో చంద్రబాబుకు ఈ కేసులో ఎటువంటి నేరం చేయలేదని,ఆయనకు బెయిల్ ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాదులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసి వాదనలువ విన్పిస్తూ వచా ్చరు. ఆయనను ఏసీబీ కోర్టు ఇప్పటికే రెండు రోజులపాటు సిఐడి కస్టడీకి ఇచ్చింది.ఈ కస్టడీ సమయంలో చం ద్రబాబు సహకరించలేదని,ఆయనను మరో అయిదురోజులు కస్టడీకి అనుమతించాలని సిఐడి ఎసిబి కోర్టులో పిటిషన్ వేసింది.వీటితో పాటు చం ద్రబాబుపై మరో రెండు కేసుల్లో సిఐడిఎసిబి కోర్టులో పీటీ వారెంటు దాఖలు చేసింది.ఈ క్రమంలో శుక్రవారం ఎసిబి కోర్టు చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే, సిఐడి తరపున ఎఎజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు.వారు తమపరిధిలో వివిధంశాలను ఉటంకిస్తూ కోర్టులో వాడి,వేడి వాదనలు విన్పించారు..ఈ క్రమంలో ఇరువురి వాదనలను ఏసీబీ కోర్టు న్యాయమూర్తి విని,నమోదు చేసుకున్నారు.నేడు తీర్పును వెల్లడిస్తూ .బెయిల్, సిఐడి కస్టడీ పిటిషనులను డిస్మిస్ చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 10-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
ఏకాదశి మ.3.08, ఆశ్లేష ఉ.9.02,
వ.రా.7.14-9.02
దు.ఉ.8.21-9.09
2) రా.10.41-11.30
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం - మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంస్థను విస్తృత పరచడానికి మీరు తీసుకునే చర్యలు లాభిస్తాయి. ఇంటర్వ్యూలలో విజయాన్ని సాధిస్తారు.

**వృషభం :** వివాదాలలోకి మిమ్మల్ని లాగబడే యత్నాలు సాగుతాయి. ఆశించిన ఋణాలు మంజూరవుతాయి.

**మిథునం :** వృత్తి వ్యాపారాలలో నిష్కర్షగా వ్యవహరిస్తారు. టెండర్స్, ఎగుమతి ఆర్డర్లు అనుకూలిస్తాయి.

**కర్కాటకం :** ఆంతరంగిక చర్చలు జరిగేచోట కొత్త వారికి ప్రవేశం కల్పించకండి.

**సింహం :** వ్యాపారస్తులు మెలకువతో వ్యవహరించడం మంచిది. ఆర్థిక విషయాలలో జాగ్రత్తలు అవసరం.

**కన్య :** ఆశ్చర్యకరమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి.వ్యాపారస్తులకు లాభాలు కలిసి వస్తాయి.

**తుల :** సంతాన విషయం పట్ల అధిక శ్రద్ధను కనబరుస్తారు. దైవ సందర్శనం చేసుకుంటారు.

**వృశ్చికం :** జాయింట్ ఖాతాలను ప్రారంభిస్తారు. జీవితభాగస్వామి సహకారాలను అందుకుంటారు.

**ధనుస్సు :** మీ అంచనాలు చాలా వరకు నిజమవుతాయి. మీ మంచితనమే మీకు శ్రీరామ రక్ష.

**మకరం :** పెట్టుబడులు వాయిదా వేయడం మంచిది. మంచిరోజులు వచ్చినట్లుగా తోస్తుంది.

**కుంభం :** మీరు చెప్పిన పనికి ఎదుటి వారి నుండి ప్రతిస్పందన బాగుంటుంది.

**మీనం :** పొదుపు పాటిస్తారు. సాంకేతిక విద్యను ఆధారంగా చేసే ఉద్యోగయత్నాలు అనుకూలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అలిపిరిలో అనునిత్యం శ్రీనివాస హోమం


సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం దృశ్యం

## శ్రీనివాసా సొసైటీ కింద మెరుగైన సేవలు

### టిటిడి ధర్మకర్తల మండలి సమావేశంలో ముఖ్య నిర్ణయాలు

**తిరుమల, అక్టోబరు9, ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశంలో నిర్వ హించారు. తిరుపతిలోని అలిపిరి వద్ద గల సప్త గోప్రదక్షిణ మందిరంలో అనునిత్యం శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. టిటిడి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల కింద విధులు నిర్వహిస్తున్న దాదాపు 5 వేల మంది ఆరోగ్యశాఖలోని కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులు, ఎఫ్ఎంఎస్ పారిశుద్ధ్య కార్మికుల వేతనాన్ని రూ. 12 వేల నుండి రూ. 17 వేలకు పైగా పెంచేందుకు ఆమోదం, మున్సిపాలిటీల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో సమానంగా ఈ వేతనం పెంపు ఉటుందన్నారు. లక్ష్మీ శ్రీనివాసా మ్యాన్ పవర్ కార్పొరేషన్ ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ఇంత వరకు వారి వేతనాలలో ప్రతి సంవత్సరం ఎటువంటి పెరుగుదల ఇవ్వటం జరగలేదు. దాని పర్యవసానంగా ఈ ఉద్యోగస్తుల వేతనాలు గత కొన్ని సంవత్సరాలుగా ఒకే రకంగా ఉన్నాయి.

ఉద్యోగస్తులను ప్రోత్సహించడంలో భాగంగా వారి వేతనాలలో ఇక నుంచి ప్రతి సంవత్సరం 3 శాతం వేతనం పెంచేందుకు ఆమోదం. తద్వారా దాదాపు 6600 మంది ఉద్యోగస్తులకు లబ్ధి చేకూరుతుంది. దూర ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు తమ బస్సులు, ఇతర వాహనాలను అలిపిరిలో పార్క్ చేసి తిరుమలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. అలిపిరిలో పార్క్ చేసి తిరుమలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. అలిపిరిలో ప్రస్తుతం 130 వాహనాలను పార్క్ చేసేందుకు 2.47 ఎకరాలు మాత్రమే అందుబాటులో ఉంది. రోజురోజుకు పెరుగుతున్న యాత్రికల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అదనంగా మరో 156 బస్సులు, 683 కార్లు, జీపులు, 1325 ద్విచక్రవాహనాలు పార్కింగ్ చేసుకునే విధంగా 7 అదనపు టాయ్‌లెట్లు, యాత్రికులు వంట చేసుకునేందుకు అనువుగా మూడు షెడ్లు నిర్మాణానికి మరో 11.34 ఎకరాలు అభివృద్ధి చేసి, ఇక్కడ బిటి రోడ్లు, భూదేవి కాంప్లెక్సు వద్ద దర్శన టికెట్లు పొందే భక్తులకు క్యూలెన్లు, లైటింగ్ తదితర వసతులు కల్పించేందుకు రూ. 21.60 కోట్లతో పరిపాలన అనుమతికి ఆమోదం.

ఈ సమావేశంలో టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి, దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలవన్, కమిషనర్ సత్యనారాయణ, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు పల్గొన్నారు.


నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

## న్యాయ వ్యవస్థల మీద అనుమానాలు కలిగేలా తీర్పులు : మాజీ మంత్రి కొల్లు

**అనంతపురం, అక్టోబరు 9 ప్రభాతవార్త బ్యూరో:** న్యాయ వ్యవస్థల మీద అనుమానాలు కలిగేలా నేడు తీర్పులు వస్తున్నాయని, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అభిప్రాయపడ్డారు. సోమవారం రాం నగర్‌లో కొనసాగుతున్న రిలే నిరాహ్వార దీక్ష శిభిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయస్థానంలో కొన్ని తీర్పులు అనుమానాలు కలిగించే విధంగా ఉన్నాయని, 43వేల కోట్లు దోచుకుని, 38 కేసులలో ముద్దాయిగా, 10 సంవతసరాలు బెయిల్ మీద ఉన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై ఎటువంటి చర్యలు తీసుకోలేక పోతున్నారని, ఎటువంటి తప్పు చేయని కేవలం ఆరోపణలతో చంద్రబాబును ఇప్పటికీ నెల రోజులుపాటు జైల్లో ఉంచారన్నారు. ముఖ్యమంత్రి అన్ని వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అందరిపై చర్యలుంటాయని, ఏఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. చంద్రబాబు అక్రమ కష్టడీని తెలుగు వారంతా అవమానంగా భావిస్తున్నారని, 44 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయచరిత్ర 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 30లక్షలకోట్ల బడ్జెట్‌ప్రవేశ పెట్టిన ఘనత చంద్రబాబుదన్నారు. పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు మెరుగైన స్కిల్ పెంపొందించాలనే లక్ష్యంతో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఏర్పాటుచేశారని, లక్షలాదిమంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారని వేలాది మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధజంచారన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అనేది లేకపోతే బెంగుళూరు, హైదరాబాద్‌లోనూ శిక్షణ తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఏర్పాటు చేసిన సెంటర్లలో రోబోటిక్, కార్ల డిజైన్, ఆర్టిఫజషియల్ ఇంటెలిజెన్స్ వంటి అధునాతన సౌకర్యాలు ఉన్నాయని, అప్పట్లో నేను మంత్రిగా వాటిని పరిశీలించానన్నారు. మన బిడ్డల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు తేవడం తప్పా అన్నారు.



## టిటిడి ట్రస్టులకు రూ. 31 లక్షలు విరాళం

**తిరుమల, అక్టోబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి :** టిటిడి ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రాజమండ్రికి చెందిన డాక్టర్ నారాయణ రాజ్ రూ. 11 లక్షల 11 వేల 116 పశ్చిమగోదావరికి చెందిన వెన్న హరిబాబు ఎస్వి అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. 10 లక్షలు సోమవారం విరాళంగా అందించారు. అదే విధంగా ముంబైకి చెందిన ప్రముఖ గాయని లతా మంగేష్కర్ వీలునామ మేరకు, వారి సోదరి ఉషా మంగేష్కర్ రూ. 10 లక్షలు టిటిడి ట్రస్టులకు అందించారు.

ఇందుకు సంబంధించిన డిడిని తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డికి దాతలు అందజేసారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శేషుబాబు, మిలింద్ నవ్రేకర్ తదితరులు పాల్గొన్నారు.

## రామనామస్మరణతో సాగిన అయోధ్యకాండ అఖండ పారాయణం

**తిరుమల, అక్టోబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీ వారి అనుగ్రహంతో సృష్టిలోని సకల జీవరాశులు సుభిక్షంగా ఉండాలని, సకల కార్యాలు సిద్ధించాలని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై సోమవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు 4వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం భక్తజనరంజకంగా జరిగింది. శ్రీ హనుమత్ సమేత సీతారామలక్ష్మణుల ఉత్సవమూర్తుల సమక్షంలో కార్యక్రమం అద్యంతం రామనామస్మరణతో సాగింది. ఇందులో 12,13వ సర్గలలోని 142 శ్లోకాలను పారాయణం చేశారు. యోగవాసిష్ఠం - ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు పారాయణం చేశారు. వేద పండితులు అఖండ పారాయణం చేయగా పలువురు భక్తులు భక్తిభావంతో వారిని అనుసరించి శ్లోక పారాయణం చేశారు. ధర్మగిరి వేద పాఠశాల పండితులు ఆచార్య రామానుజాచార్యులు, అనంత గోపాల కృష్ణ పివిఎస్ఎస్ మారుతి శ్లోక పారాయణం చేశారు. అఖండ పారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేద అధ్యయన సంస్థకు చెందిన వేదపారాయణదారులు, రాష్ట్రీయ సంస్కృతి విశ్వవిద్యాలయానికి చెందిన పండితులు పాల్గొన్నారు. పారాయణం ప్రారంభానికి ముందు టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు లావణ్య బృందం ఓ రామ నీ నామమేమి రుచిరా చివర్లో రామ రామరత్న జతిత సింహాసన భజన కీర్తనలను వీనుల విందుగా ఆలపించారు.

## 17 నుంచి రైల్వే సహకార సొసైటీ పాలక మండలి ఎన్నికలు

### తెలంగాణ హై కోర్టు స్టే వెకేట్

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 9 ప్రభాతవార్త :** దక్షిణమధ్య రైల్వే ఉద్యోగుల సహకార పరపతి సొసైటీ పాలక మండలి ఎన్నికలపై తెలంగాణ రాష్ట్ర హై కోర్టు విధించిన స్టే ఎత్తి వేయడంతో, ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం అయింది. రానున్న కాల వ్యయధిలో సొసైటీ పాలకమండలిని ఎన్నుకొనేందుదకు ఈ నెల 17, 19 తేదీల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సోమవారం సాయంత్రం రీ షెడ్యూల్ ఎ న్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ముందుగా నిర్ణయించిన నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల 10, 12 తేదీల్లో సొసైటీకి ఎన్నికలు జరగాల్సిన ఉంది. సొసైటీ సభ్యుడు తెలంగణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించడంతో, ఈ నేల 06న జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి ఏకసభ్యబెంచ్ స్టే విధించడంతోపాటు, తదుపరి విచారణను సోమవారానికి (ఈనెల 09న )వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. దీతంఓ సోమవారం జరిగిన వాదోపవాదాల అనంతరం స్టేను వెకెట్ చేయడంతో, ఎన్నికల నిర్వహణ అనివార్యం అయింది. ఈ నేపథ్యంలో ఈ నెల 11 నుంచి 18 వరకు సికింద్రాబాద్‌లోని 14 నియోజకవర్గాలతోపాటు, విజయవాడ, నాందేడ్ డివిజన్‌లలోని రెండేసి చొప్పున, గుంతకల్లు డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఒక పోస్టల్ బ్యాలేట్ కేంద్రాలలో ఎన్నికల ప్రక్రియను చేపట్టనున్నారు. అనంతరం ఈ నెల 17న జోనల్ ప్రధాన కేంద్రంలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, ఈ నెల 19న, డివిజన్ల పరిధిలోని ఓపెన్ లైన్ పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. ఈ నెల 25 నుంచి 29 వరకు ఉదయం 9 గంటల నుంచి సికింద్రాబాద్‌లోని సౌత్ లాలాగూడ రైల్వే ఇన్స్‌టట్యూట్ కేంద్రంలో ఎన్నికల కౌంటింగ్, ఫలితాలను వెల్లడిస్తామని ఎన్నికల అధికారి తమ రీ షెడ్యూల్ ఎన్నికల నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.


## పూర్తిస్థాయిలో డ్రైనేజి మరమ్మతులు

**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** రైల్వేకోడూరు పట్టణంలోని ప్రధాన రహదారికి డ్రైనేజి వ్యవస్థ పూర్తిస్థాయిలో వర్షపునీటితో నిండపోవడం, అటు తర్వాత డ్రైనేజి నీరు పూర్తిస్థాయిలో నిండిపోయి రోడ్లపైకి వెళుతున్న సందర్భంలో ఉపసర్పంచ్ తోట శివసాయి, ఇఒ వరప్రసాద్‌లు ప్రత్యేకదృష్టి సారించి పూర్తిగా డ్రైనేజిని పూర్తిస్థాయిలో మురికిని తీసివేయడంతో డ్రైనేజిలోని మురికినీరు నిల్వకుండా వెళుతుం డడంతో ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా పూర్తిస్థాయిలో డ్రైనేజి నిలిచిపోవడంతో మురికినీరు, దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో జ్వరాలు వచ్చే ప్రమాదం ఉన్న సందర్భంలో పూర్తిగా డ్రైనేజిని ఇఒ వరప్రసాద్ పరిశీలించి వాహనదారులకు ఇబ్బంది లేకుండా బయటకు తీసిన మురికిని ట్రాక్టర్లతో ద్వారా బయటకు తరలించడంతో పట్టణవాసులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ నౌషద్‌అలీ, మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## నేటి నుండి హంద్రీనీవాకు ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీరు!

### హంద్రీనీవా కాలువ వెంబడి పర్యటించిన సిఇ శ్రీనివాసులురెడ్డి

### 21న మళ్లీ డిస్ట్రిబ్యూటరీలు, తూములకు విడుదల కానున్న నీరు


ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామ సమీపంలో హంద్రీనీవా కాలువవద్ద అధికారులతో మాట్లాడుతున్న హంద్రీనీవా సిఇ శ్రీనివాసులురెడ్డి

**ఉరవకొండ, అక్టోబరు 9 ప్రభాతవార్త:** నేటి నుండి హంద్రీనీవా కాలువకు ఆన్ అండ్ ఆఫ్ పద్దతిలో నీరు విడుదల కానుంది. ఈక్రమంలోనే సోమవారం హంద్రీనీవా ఛీఫ్ ఇంజనీర్ శ్రీనివాసులురెడ్డి సిబ్బందితో కలిసి 32, 33, 34 ప్యాకేజీల పరిధిలోని అనంతపురం జిల్లా ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లో హంద్రీనీవా ప్రధాన కాలువ నుండి డిస్ట్రిబ్యూటరీలు, చెరువుల నీరు వెళ్లే తూములను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శ్రీశైలం జలాశయం నుండి నీటి లభ్యత అంత ఆశాజనకంగా లేకపోవడంతో అన్నమయ్య జిల్లాతోపాటు చెర్లోపల్లి, పుంగనూరు రిజర్వాయర్లు, కుప్పం, వివిధ ప్రధాన ప్రాజెక్టులకు నీటిని తీసుకుపోయి వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చూడటంలో భాగంగా ఆన్ అండ్ ఆఫ్ పద్దతిని ప్రారంభిస్తున్నామన్నారు.

ప్రధాన కాలువలో నీరు యధాతధంగా పారుతుందని అయితే డిస్ట్రిబూటరీలు, తూములకు మాత్రమే నీటి విడుదలను నిలిపివేసి పదిరోజుల తరువాత ఈనెల 21న మళ్లీ నీటిని అందిస్తామన్నారు. కాలువ పొడవునా పంటలు సాగు చేసుకొంటున్న రైతులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఆన్ అండ్ ఆఫ్ పద్దతి ద్వారా నీటి పొదుపు జరుగడంతోపాటు ప్రభుత్వం ఆదేశాల మేరకు నీటిని దిగువ ప్రాంతాలకు తీసుకుపోవడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. కాలువ పొడవునా పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ దేశానాయక్, ఇఇ రామక్రిష్ణయాదవ్, డిఇఇలు క్రిష్ణదాస్‌గుప్త, గురునాథ్‌రెడ్డి, తిరుమలేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు నాయక్, ఏఈలు సిబ్బంది ఉన్నారు.

## చంద్రబాబుకు శత్రు పీడన విముక్తి కలగాలి

### సర్వమత ప్రార్థన నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే వనమాడి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ, అక్టోబరు 9, ప్రభాతవార్త:** చంద్రబాబుపై వైఎస్సార్సీ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులు నుండి విముక్తి కలగాలని కోరుతూ కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు 27వ రోజు చేపడుతున్న రీలే నిరాహార దీక్ష శిబిరం వద్ద సోమవారం సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ యువత భవిష్యత్తు కోసం స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేసి అనేకమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన నారా చంద్రబాబు నాయుడుపై రాజకీయ ప్రతీకార చర్యతో జగన్మోహనరెడ్డి అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం జరిగిందని, చంద్రబాబుకు శత్రు పీడన విముక్తి కలిగి అక్రమ కేసులు నుండి త్వరగా బయటికి వచ్చి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుతూ నేడు సర్వమత ప్రార్థనలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దువ్వూరి భవానిశంకర్, పి.అబ్రహాం యాంగిచో పాల్, మౌజన్, ఇమామ్, మల్లిపూడి వీరు, తాజుద్దీన్, ఎండి అన్సర్, ఎస్కె రహీం, హోతా రవి, ఖాన్, కాసారపు సింహాద్రి, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, పసుపులేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక స్కామ్‌లో జగన్ జీవితాంతం జైల్లోనే

### మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** గొప్ప విజన్ ఉన్న నాయకుడు అవినీతి మరకలు లేని చంద్రబాబు నాయుడు మీద అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని, జగన్ పార్టీ వాళ్లు మాత్రం అన్ని రకాలుగా అవినీతి చేసి ప్రజలను దోచుకుంటున్నారని ముఖ్యంగా కొత్తపేట నియోజకవర్గంలో ఇసుకాసురుల అవతారం ఎత్తి ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆరోపించారు. ఇసుక దోపిడీతో పాటు ప్రభుత్వ సొమ్మును అన్ని రకాలుగా దోచుకుంటున్నారని, దీనికి తగిన మూల్యం జగన్ చెల్లించుకోవడానికి జీవితాంతం జైల్లోనే ఉండబోతున్నారని సత్యానందరం జోస్యం చెప్పారు. ఈ సైకో జగన్ 16 నెలలు జైల్లో ఉండి వచ్చి ముఖ్యమంత్రి అయ్యి పాలన చేతకాక, స్వబుద్ధి అయిన దోపిడీ మాత్రమే నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రథమ ఎజండాగా సాగించారని సత్యానందరావు దుయ్యబట్టారు. జగన్ పార్టీకి చెందిన వారందరూ, ముఖ్యంగా తన అనుచరులు తాము చేసిన అవినీతికి త్వరలోనే జైలుకి వెళ్లటానికి సిద్ధంగా ఉండాలని సత్యానందరావు హెచ్చరించారు.

## తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పలు రైళ్ల గమ్యస్థానాల పొడిగింపు

### జైపూర్-కాచిగూడ వీక్లీ ఎక్స్‌ప్రెస్ కర్నూలు వరకు

### నాందేడ్-తాండూరు ఎక్స్‌ప్రెస్ రాయచూరు-పర్భనిల వరకు

### కరీంనగర్-నిజామాబాద్ ఎక్స్‌ప్రెస్ బోధన్‌ల వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 9 ప్రభాతవార్త:** .తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం రైల్వేశాఖ వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగిస్తున్న పలు రైల్ల మగ్యస్థానాలకుపొడిగించింది. ఇప్పటికే పూణె హడాప్సర్-హైదరాబాద్-పూణె హడాప్సర్ ఎక్స్‌ప్రెస్‌ను ఖాజీ పేట వరకు పొడిగంచిన రైల్వే శాఖ, తాజాగా ఈనెల 9 సోమవారం నుంచి జైపూర్-హైదరాబాద్ డెక్కన్ కాచిగూడ-జైపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 19713/14 జైపూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, నాందేడ్-తాండూర్-నాందేడ్‌ల మధ్య తిరిగే నెంబర్ 17664/17663 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను, కరీంనగర్-నిజామాబాద్-కరీంనగర్‌ల మధ్య తిరిగే నెంబర్ 07893/94 రోజు వారీ డెమో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రజల సౌకర్యార్థం పొడిగించారు.

**జైపూర్-కర్నూల్-జైపూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ :**

ప్రతి శనివారం జైపూర్ నుంచి కర్నూలుకు బయల్దేరే నెంబర్ 19713 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జైపూర్‌నుంచి ప్రతి శనివారం రాత్రి 10:35 గంటలకు బయల్దేరి, కాచిగూడ సోమవారం ఉదయం 6:15/30, షాద్‌నగర్ 07-19/20, మహబూబ్ నగర్ 7-58/08:00, గద్వాల 09-09/10, కర్నూలు సిటీకు 11:20 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ప్రతిసోమవారం మధ్యాహ్నం కర్నూలు సిటీ నుంచి జైపూర్‌కు బయల్దేరే నెంబర్ 19714 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు కర్నూలు సిటీ నుంచి సాయంత్రం 4:15 గంటలకు కర్నూలు సిటీ నుంచి బయల్దేరి, గద్వాల 04:59/5:00, మహబూబ్ నగర్ 6:18/20, షాద్‌నగర్ 07:25-25, కాచిగూడ రాత్రి 9:00/20 గంటలకు బయల్దేరి జైపూర్‌కు బుధవారం ఉదయం 6:45 గంటలకు చేరుకుంటుంది. జైపూర్-కాచిగూడ-జైపూర్‌ల మధ్య రైళ్ల రాకపోకలలో ఎలాంటి మార్పులు, చేర్పులు లేవని రైల్వే వర్గాలు తెలిపాయి.

**నాందేడ్-రాయచూరు డైలీ ఎక్స్‌ప్రెస్ :**

ప్రస్తుతం నాందేడ్-తాండూరుల మధ్య నడుపుతున్న ఎక్స్‌ప్రెస్‌ను అటు పర్భని, ఇటు రాయచూరుల వకు పొడిగించారు. నాందేడ్ నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 17664 డైలీ ఎక్స్‌ప్రెస్, నాందేడ్ నుంచి ప్రతి రోజు రాత్రి 10:40 గంటలకు బయల్దేరి, తాండూరు ఉదయం 07:20/23, సేరం 8:09/10, చిత్తాపూర్ 08:29/30, యాద్గీర్ 08:49/50, సైదాపూర్ 10:09/10, రాయచూరుకు మధ్యాహ్నం 12:15 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రాయచూరు నుంచి పర్భని వెళ్లే నెంబర్ 17663 ఎక్స్‌ప్రెస్ ప్రతి రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు రాయచూరు నుంచి బయల్దేరి, సైదాపూర్ సాయంత్రం 04:15/20, యాద్గీర్ 04:39/40, చిత్తాపూర్ 6:8/10, సేరం 6:39/40, తాండూరు 07:38/40, నాందేడ్ తెల్లవారుజామున 04:55/5:00, పర్భనికు ఉదయం 6:35గంటలకు చేరు కుంటుంది.

**బోధన్-కరీంనగర్‌లో-బోధన్ డైలీ డెమో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ :**

కరీంనగర్-నిజామాబాద్-కరీం నగర్‌ల మధ్య తిరుగుతున్న నెంబ.07893/94 డెమో డైలీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను బోధన్ వరకు పొడిగించారు. బోధన్ నుంచికరీం నగర్ వెళ్లే నెంబర్ 07893 డెమో డైలీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ బోధన్ నుంచి త్రపి రోజూ తెల్లవారుజామున 4:15 గంటలకు బయల్దేరి, గాంధీ పార్కు మార్పు 4:19/20, జనకంపేట జంక్షన్ 4:39/40, నిజామాబాద్ 04:50/05:00, కరీం నగర్‌కు ఉదయం 7:35 గంటలకు చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో కరీం నగర్ నుంచి బోధన్‌కు వెళ్లే నెంబర్ 07894 డెమో డైలీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు కరీంనగర్ నుంచి మధ్యాహ్నం 03:35 గంటలకు బయల్దేరి, నిజామాబాద్ 7:30/40, జనకంపేట జంక్షన్ 7:49/50, గాంధీ పార్కు హాల్టు 08:09/10, బోధన్‌కు రాత్రి 8:50 గంటలకు చేరుకుంటుంది.

## నేడు ఎన్జీఓ హోంలో రౌండ్ టేబుల్ సమావేశం

**అనంతపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త బ్యూరో:** దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ పోలీసుల సంస్థలు, ప్రశ్నించే మేధావులపై కేసులు పెట్టడం చూస్తూ ఉన్నాము. కేసులు ఎదుర్కొంటున్న వారిలో జర్నలిస్టులు, రచయితలు, కళాకారులు, వృత్తి నిపుణులు ఉన్నారని రాజ్యాంగ పరిరక్షణ వేదిక, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వాలను ప్రశ్నించడమే వారుచేసిన నేరం. ప్రజా స్వామ్యానికి ప్రశ్నే ప్రాణం, కానీ ప్రశ్నిస్తున్న వారికి ఈ రోజు ముప్పు ఏర్పడు తోంది. రాజ్యాంగంఇచ్చిన భాష ప్రకటన స్వేచ్ఛ, పౌర హక్కులకు భంగం కలుగుతున్నది. ప్రభుత్వ చర్యలు నిరసిస్తూ, వీరికి సంఘీభావం తెలియజేస్తూ నేడు ఎన్జీఓ హోంలోజరిగే రౌండ్‌టేబుల్ సమా వేశానికి అందరినీ ఆహ్వానిస్తున్నాము. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, పౌర సంఘాల కార్యకర్తలు, హాజరై సంఘీభావం తెలపాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ
నిట్ నం.11/TO/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 06.10.2023
"కాకినాడ జిల్లాలో రూ.5.50 లక్షల ధరతో కాకినాడ-రాజానగరం రోడ్ ROB పోర్షన్ 24/800 కిమీ నుండి 25/200కు అత్యవసర మరమ్మతులు" పనికి టెండర్లు కోరబడుతున్నవి. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేదీ మరియు స్వీకరణ 13.10.2023 మ.03.00 గం. నుండి 20.10.2023 సా.4.00 గం.కు. తదుపరి వివరాలకు www.eprocurement.gov.in దర్శించండి. ఫోన్ నం: 0884-2367626.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, R&B డివిజన్, కాకినాడ
DIPR.No.11174/CL/Advt/1/1/2022-23, తేది: 09.10.2023

వార్త

మనలోని సహజశక్తులే మన అనారోగ్యానికి నిజమైన ఔషధాలు.

-హిప్పోక్రేట్స్

# ఆకస్మిక ఆందోళనలతో ఇక్కట్లు!

ఎందరో నాయకులు మహానుభావులు ఆత్మబలిదానంతో త్యాగాలతో నిర్విరామకృషితో సాధించి పెట్టిన సమ్మె, రాస్తారోకో, ధర్నా లాంటి నిరసన కార్యక్రమాలు జరిపే హక్కు సామాన్యుల జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నది. ఒక నియమనిబంధనంటూ లేకుండా ఎవరికివారు,ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో సాధారణ ప్రజలు అల్లాడిపోతున్నారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల పరిష్కారం కోసం ముందుగా ప్రకటించి సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడంలో ఎంతో అర్థం ఉంది. చర్చల ద్వారా తమ సమస్యలు పరిష్కారం కానప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పులేకపోవచ్చు. కానీ చెప్పాపెట్టకుండా ఇలాంటి కార్యక్రమాలు ఆకస్మికంగా చేపడితే సాధారణ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోవడం లేదు. ఈ సంస్కృతి గతంలో నగరాల్లోనే ఉండేది. ఇప్పుడు గ్రామాలకు కూడా పాకిపోయింది. చివరకు తమ గ్రామాల్లో వీధిలైట్లు వెలగడం లేదని,మురికి కాల్వలు పరిశుభ్రం చేయడం లేదనో రోడ్లపైకి వచ్చేస్తున్నారు. గంటలతరబడి రహదారులపై ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇందువల్ల ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు పట్టించుకోవడం లేదు. అత్యవసరంగా ఆస్పత్రులకు వెళ్లేవారు సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు టిక్కెట్లు ఎంతో ముందుగా బుక్ చేసుకొని సకాలంలో రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలని తపన పడుతున్నవారు, విమానప్రయాణికులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు, ఇలా ఒక్కరేమిటి దేశవ్యాప్తంగా చూస్తే రాస్తారోకోలో ఇరుక్కుంటున్న లక్షలాది మంది ప్రయాణికులు పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. గతంలో కేరళ హైకోర్టు కూడా ఈ ఆకస్మిక ఆందోళన పట్ల అభ్యంతరం వ్యక్తం చేసింది. పాలకవర్గాలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది గూర్చి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లితే చర్యలు తీసుకుంటారన్న నమ్మకం ఉంటే బాధితులు అలా వ్యవహరించరు. ప్రభుత్వంపై ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి ఒత్తిడి తీసుకువస్తే తప్ప తమ సమస్యలకు పరిష్కారం దొరకదనే భయాందోళనలే వారిని ఈ ఆందోళన కార్యక్రమంలోకి దించుతున్నాయి. అసలు ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘచరిత్ర ఉంది. రాజులు, సంస్థానాలు, పెత్తందారులు, దోపిడీలకు గురవుతూ కట్టుబానిసలుగా జీవనం సాగిస్తున్న రోజుల్లో 1853లో ఆంగ్లేయులు భారత్‌లో రైలుమార్గాన్ని వేయడంతో పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఆరంభమై వాటితోపాటు కార్మికవర్గం పుట్టింది. 1857లో విద్యుత్‌తోపాటు పారిశ్రామికీకరణ కార్మికవర్గం కూడా ఊపిరి అందుకుంది. అప్పట్లో కార్మికుల ప్రయోజనాలను ఉద్దేశించిన చట్టాలు ఏమీ లేవు. యజమాని చెప్పిందే వేదం. పదహారు నుంచి పద్దెనిమిది గంటల వరకు పని చేయాల్సిందే. 1858లో వర్క్‌మెన్ బ్రీచ్ ఆఫ్‌యాక్ట్, 1881లో ఫ్యాక్టరీ చట్టాలు అమలులోకి వచ్చాయి. ఇది భారతదేశానికి సంబంధించినంతవరకు తొలి కార్మికచట్టం. దీంతో కార్మికులకు కొంత స్వేచ్ఛ లభించినా ఆశించిన మేరకు పరిస్థితులు మెరుగుపడలేదు. చట్టపరంగా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశాలు లేకపోయినా లోకమాన్య బాలగంగాధర్ తిలక్‌కు బ్రిటిష్ పాలకులు ప్రవాస శిక్ష విధించడంతో ముంబయిలో కార్మికలోకం సంఘటితమై నిరసన తెలిపింది. సంఘటిత నిరసన సమ్మె అలా భారత్‌లో ప్రారంభమైంది.ఆ తర్వాత ధరలు విపరీతంగా పెరిగినా, జీతాలు పెంచకపోవడంతో 1919 లో మొదటిసారి వేతనాల కోసం సమ్మె ప్రారంభమైంది. 1926లో కొత్త కార్మిక చట్టానికి రూపకల్పన చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదే చట్టం పారిశ్రామిక వివాదాల చట్టంగా రూపాంతరం చెందింది.ఇలా ఎందరో మహానుభావులు త్యాగాల ఫలితంగా సమ్మె, ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కులు లభించాయి. కానీ ఆనాటి సమ్మెలకు కానీ, నిరసనలకు కానీ ధర్నా లాంటి కార్యక్రమాలకు ప్రజామద్దతు ఎంతో ఉండేది. కానీ రాను రాను పరిస్థితులు మారుతున్నాయి.ఈ హక్కును కొందరు నిర్వీర్యపరుస్తున్నారేమోననిపిస్తున్నది. నలుగురు కూడి సొంత సమస్యల కోసం రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తున్నారు. గత యేడాది జనవరిలో ఊహించని విధంగా ఏకంగా దేశప్రధాని నరేంద్రమోడీ ఈ ఆకస్మిక రాస్తారోకోలో ఇరుక్కుపోయారు. బహుశా భారతదేశ చరిత్రలోనే ఏ ప్రధానికి అలాంటి అనుభవం ఎదురుకాలేదనే చెప్పొచ్చు. పంజాబ్ రాష్ట్రంలో ఫిరోజ్‌పూర్ ప్రాంతంలోని హుస్సేనీవాలాకి ప్రధాని వెళ్లి అక్కడ ర్యాలీలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించాల్సి ఉంది. వాతావరణం అనుకూలించకపోవడంతో రోడ్డు మార్గంలో బయలుదేరిన ప్రధాని వాహన శ్రేణికి ఆకస్మాతుగా ఒక వంతెన వద్ద కొందరు రైతులు దిగ్బంధం చేశారు. ఇరవై నిమిషాలు రోడ్డుపైనే వేచి ఉన్న ప్రధాని చివరకు కార్యక్రమాన్ని రద్దుచేసుకొని తిరిగి ఢిల్లీ వెళ్లిపోవాల్సివచ్చింది. ప్రధానమంత్రికిఇలాంటి సంఘటన జరిగిందంటే మామూలు జనం పరిస్థితి ఏమిటి? సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయ డంలో ఎలాంటి తప్పులేదు.కానీ అందుకో పద్ధతి ఉండాలి.దానిని ఆచరించాలి. అంతేకానీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తాననడం సమంజసం కాదు. ప్రజలనుఇబ్బంది పెట్టడం ఏ రకంగా చూసినా న్యాయం కాదు. పేద, మధ్యతరగతి ప్రజల్లోనే కాదు అందరిలోనూ ఈ ఆకస్మిక రాస్తారోకోల పట్ల అసహనం పెరుగుతున్నది. రాజకీయ పార్టీలు, నేతలతోసహా అందరూ ఆలోచించాల్సిన సమయమిది.

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతి శాస్త్రం.



ఐజక్ గోల్డ్‌బర్గ్

విజయ సాధనతో మృతి చెందిన రాజకీయ నాయకుడే రాజనీతిజ్ఞుడు.



థామస్ బి.రీడ్

# మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం

**సమస్యల పరిష్కారం కోసం ప్రతి వ్యక్తి పాజిటివ్ దృక్పథం అలవరుచుకోవాలి. సమస్యను భూతద్దంలో చూసే ధోరణి విడనాడాలి. సమస్యను అన్ని కోణాల నుంచి విశ్లేషిస్తే పరిష్కారం దొరుకుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుంది. సకాలంలో ఆహారపు అలవాట్లు మంచి ఆహారం,మంచి స్నేహితులు, మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగించే కార్యక్రమాల్లో పాల్గొనాలి. జీవితంలో వేగాన్ని తగ్గించుకోవాలి. వేగమే జీవితం కాకూడదు. బంధాలు అనుబంధాలను బలోపేతం చేసుకోవాలి. వ్యసనాలకు స్వస్తి పలకాలి. సంతృప్తి సంతోషం, నమ్మకం జీవన శైలిలో అంతర్భాగం కావాలి. సమాజసేవ, ధార్మిక సేవ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి.**

**నేదునూరి కనకయ్య**

ఆరోగ్యమే మహాభాగ్యం అనేది నాటి నినాదం. కానీ నేడు మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం అంటున్నారు మానసికవైద్య నిపుణులు. ఆరోగ్యం బాగుంటేనే మనిషి జీవితంలో ఆనందం వెల్లివిరుస్తుంది. నేడు పరిస్థితులు మనిషిని టెన్షన్‌ల్లోకి నెట్టివేస్తున్నాయి. హైటెక్ యుగంలో మానవ జీవితం పరుగుల మయమై పోటీ నెలకొన్నది. ఉదయం మేల్కొనప్పటి నుండి రాత్రి పడుకునే వరకు మానవులు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ సభ్యులతో గడుపని దయనీయ స్థితిలో ఉన్నారు. మారుతున్న కాలానుగుణంగా అన్ని విషయాలలో మానవుడు వేగాన్ని పెంచారు. అన్నిరంగాల్లో సంపూర్ణ పోలికత్వం 'పోటీతత్వం పెరిగిపోయింది. భౌతిక సంపదపై మోజు పెరిగింది. అందరికంటె ఎక్కువ ఆర్థిక సంపద కలిగి ఉండాలన్న వాణిజ్య వాదం రాజ్యమేలుతుంది. భౌతికసంపదపట్ల కాంక్ష పెరిగి నైతికత, విలువలు క్షీణించి మానసిక ఆందోళనతో ఒత్తిడి మనిషి పాలిట శాపంగా పరిణమించింది. ఇందుకోసం అందరికీ మానసిక ఆరోగ్యం, స్వస్థత ప్రపంచ ప్రాధాన్యత అనే లక్ష్యంతో అక్టోబరు 10వ తేదీ నాడు ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహించబడుతుంది. 150 దేశాలకు చెందిన సభ్యులున్న ప్రపంచ మానసిక ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో మొదటిసారి 1992లో జరిగింది. మానసిక ఆరోగ్యం ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాలపై చూపే ప్రభావం వల్ల అన్నిదేశాల ఆరోగ్య మంత్రిత్వ శాఖలు పౌర సమాజం స్వచ్ఛంద సంస్థలు మానసిక ఆరోగ్యంపై అవగాహన చైతన్య సదస్సులు, ఆరోగ్యసూత్రాల పట్ల అవగాహన శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు. 70శాతం ఆరోగ్య సమస్యలు కేవలం ఒత్తిడి వల్ల వస్తున్నాయని పలు ఆరోగ్యసర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రతి ఒక్కరు కాలంతోపాటు పరుగులు పెడుతున్నారు. నేటికాలంలో ఒత్తిడి అన్ని వయసుల వారికి సర్వసాధారణమైపోయింది. ఇలాగే ఒత్తిడితో కాలం గడిపే వారికి భవిష్యత్తులో పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒత్తిడి వల్ల ఎమోషన్స్ పెరిగి యాంగ్జయిటీ డిప్రెషన్‌కు దారితీస్తుంది. ఒత్తిడిని ప్రారంభంలో అదుపు చేయకపోతే ఒత్తిడి ముదిరి డిప్రెషన్‌కు దారితీస్తుంది. దీనివల్ల తలనొప్పి ఆందోళన, అలసట, చిరాకు, చికాకు, బిపి, మధుమేహం వంటి అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. జీవితంలో లక్ష్యాన్ని చేరుకోవాలంటే కాలంతోపాటు పరిగెత్తాల్సిందే. పోటీ ప్రపంచంలో జీవన పోరాటంలో విజయం సాధించాలంటే పోటీ పడాల్సివస్తోంది. ప్రతిభ సామర్థ్యాలను పెంచుకోవడానికి తప్పక పోటీ పడాల్సిందే. ఈ క్రమంలో ఎదురయ్యే ఒత్తిడిని అదుపులో ఉంచుకోకపోతే అనారోగ్యం చుట్టుముట్టే ప్రమాదం ఉంది.ఒత్తిడిని తట్టుకోవడానికి ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. మానసిక ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయరాదు. శారీరక మానసిక ఆరోగ్యాలు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటుంది. దీర్ఘకాలిక సమస్యలు కొన్నిసార్లు మెదడుపై ప్రభావం చూపుతాయి. అలాగే మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీస్తుంది. కాబట్టి అటు శారీరకంగా



ఇటు మానసికంగా దృఢంగా ఉండాలి. మనం మానసికంగా ప్రశాంతంగా ఉండాలి. ప్రతి సమస్యకు పరిష్కారం ఉందనే విషయాన్ని బలంగా నమ్మాలి.అందని వాటికి అర్రులు చాచి ఆందోళన చెందకుండా మనసును అదుపులో ఉంచుకోవాలి. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలంటే నిద్ర మనిషి జీవితంలో తప్పక ఉండాలి. ప్రస్తుత జీవన శైలిలో నిద్రపోవడం క్రమంగా తగ్గుతూ ఉంది. కనీసం మనిషికి రోజుకు ఏడు లేదా ఎనిమిది గంటలు నిద్రపోవాలి. నియమబద్ధమైన నిద్ర మంచి ఆహారం అలవాట్లు ఉండాలి. చింత ఆందోళనల మీద అదుపు కలిగి ఉండాలి. చిరునవ్వు ప్రతి వ్యక్తి భూషణం అవుతే దూషణలు దూరమై ఆనందం దరి చేరుతుంది. ఆహ్లాదకరమైన ఉల్లాస భరితమైన వాతావరణంలో ఆరోగ్యంగా ఉండగలరు. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఒత్తిడి తగ్గాలంటే వ్యాయామం తప్పక చేయాలి. కనీసం రోజుకు 30 నిమిషాలపాటు ఉదయం నడకవ్యాయామం చేయాలి. యోగ ప్రాణాయామం శ్వాసమీద ధ్యాస, ధ్యానం చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉండటానికి సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు విటమిన్ బి2, బి12 విటమిన్లు మినరల్స్ విటమిన్స్ ఉండే ఆహారం పోషకాహారం తీసుకోవాల్సి ఉంటుంది. పాలలో ఉండే పదార్థం ప్రశాంతతనిస్తుంది. ఇందులో ఉండే బయోయాక్టివ్ వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది.ఏదైనా ఒక పనిచేసే ముందు ఎలా చేయాలి? అన్నది ప్లాన్ చేసుకోవాలి. ఎప్పుడు చేయాలి?ఎంత సమయం కేటాయించాలి? ఇలా చేస్తే ఎలాంటి సమస్యలు ఎదురవుతాయి. మొన్నగు విషయాల మీద ప్రణాళిక వేసుకోవాలి. పనిచేసే చోట ఇబ్బంది పడకుండా చూసుకోవడం కోసం ప్రయత్నించాలి. ప్రణాళిక ప్రకారం వెళ్లితే సమస్యల పరిష్కారాలకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. తీసుకునే ఆహారం కూడా ఒత్తిడి తగ్గించడానికి ఉపయోగపడుతుంది. మంచి ఆహారం తీసుకుంటే ఆరోగ్య సమస్యలు ఉండవు. కూరగాయలు, పప్పు దినుసులు చేపలు,మాంసం తీసుకోవాలి. కార్బోహైడ్రేట్స్ ప్రోటీన్స్ ఉన్న ఆహారం తిన్న వారికి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. ఒత్తిడి తగ్గాలంటే ప్రతి వ్యక్తి పాజిటివ్ దృక్పథం, ఉత్తమ ఆలోచనా విధానం సమాజ సేవ భావన, సమర్పణ భావం, సహనం సమన్వయం, సహకార దృక్పథం కలిగి ఉండాలి. సమస్యల పరిష్కారం కోసం ప్రతి వ్యక్తి పాజిటివ్ దృక్పథం అలవరుచుకోవాలి. సమస్యను భూతద్దంలో చూసే ధోరణి విడనాడాలి. సమస్యను అన్ని కోణాల నుంచి విశ్లేషిస్తే పరిష్కారం దొరుకుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుంది. సకాలంలో ఆహారపు అలవాట్లు మంచి ఆహారం,మంచి స్నేహితులు, మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగించే కార్యక్రమాల్లో పాల్గొనాలి. జీవితంలో వేగాన్ని తగ్గించుకోవాలి. వేగమే జీవితం కాకూడదు. బంధాలు అనుబంధాలను బలోపేతం చేసుకోవాలి. వ్యసనాలకు స్వస్తి పలకాలి. సంతృప్తి సంతోషం, నమ్మకం జీవన శైలిలో అంతర్భాగం కావాలి. సమాజసేవ, ధార్మిక సేవ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి. సజ్జన సాంగత్యం ఆధ్యాత్మిక ధార్మిక గ్రంథపఠనం, సాంస్కృతిక సాహితీ, సృజనాత్మక కార్యక్రమాలలో మనస్సును లగ్నం చేయాలి. ఉత్తమ ఆలోచనలతో ఉత్తమ సమాజ స్థాపనకు పూనుకోవాలి. ఆత్మీయత అభిమానం ఆదరణ, మమత, ప్రేమ, వేదికగా భారతీయ కుటుంబ వ్యవస్థ పునరుద్ధరించబడాలి. మనోప్రశాంతతో ఆందోళనలకు స్వస్తి పలకాలి. మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం అన్నది మన జీవనశైలి కావాలి. మానవ మను గడకు ఆరోగ్యకర జీవన వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం పౌర సమాజం ఉపక్రమించాలి. ●

# సంకెళ్లకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం

**ఎన్. సీతారామయ్య**

ప్రజాస్వామ్యం, మానవ హక్కులు పరిపూర్ణంగా అనుభవంలోకి వచ్చేవరకు పోరాటం కొనసాగవలసిందే. దీనికి విరామం ఉండరాదు. తరతమ బేధాల్లో స్వార్థపరశక్తులు ఏదో ఒక ముసుగులో ప్రపంచమంతటా చెలరేగుతూ వీటిని చెరబడుతున్నారు. ఆధునిక వ్యవస్థ ప్రపంచంలో ఎక్కడయినా సరే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కోరుకుంటుంది.అది పెట్టుబడిదారీ వ్యవస్థా విధానంలోనూ వ్యాపార స్వేచ్ఛతోపాటు మనుషులకు స్వేచ్ఛ ఉండాలనే ఉంటుంది.స్వేచ్ఛా సమానత్వాలు నేటి ప్రపంచపు నినాదాలు, సమస్యలు కూడా. ఇప్పటికీ ప్రపంచంలో మానవ హక్కులకు, స్వేచ్ఛా సమానత్వాలకు బోలెడన్ని ఆటంకాలు, అవరోధాలు కలుగుతూనే ఉన్నాయి. మరీ ముఖ్యంగా స్త్రీల హక్కులను, సమానత్వాన్ని నిరాకరిస్తూనే ఉన్నారు. మతం ఆధారంగా వారిని అణచివేయడం, హద్దులు గీయడం, ఆంక్షలు విధించడం కొనసాగుతూనే ఉంది. ఇరాన్‌లో మహిళల కోసం, వారి హక్కుల కోసం, ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిష్కరణ కోసం, ఉరిశిక్ష రద్దు కోసం అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తూ ఇప్పటికీ జైలు శిక్ష అనుభవిస్తున్న 51 ఏళ్లు ఇప్పుడా ప్రతిఘటనా పతాకకు ప్రపంచ శాంతి పురస్కారం అందింది. నర్గిస్ మొహమ్మదికి నోబెల్ శాంతి బహుమతి లభించడం అమిత హర్షామోదాలను కలిగిస్తున్న పరిణామం. సంకెళ్లను వ్యతిరేకించి స్వేచ్ఛను కోరే ప్రతి ఒక్కరూ ఆనందించవలసిన సందర్భమిది. ఆధునిక స్త్రీ చరిత్రను పునర్లిఖిస్తుంది అన్న గురజాడ భావాన్ని నిజం చేస్తూనే ఉన్నారు నేటి మహిళలు. హిజాబ్ (తలగుడ్డ) సరిగా ధరించనందుకు ఇరాన్ నైతిక పోలీసులు అరెస్టు చేసిన 22 ఏళ్ల మాసా అమిని వారి కస్టడీలో మరణించిన తర్వాత పెల్లుబికిన మహిళల పోరాటానికి జైల్లో నుంచే నర్గిస్ మద్దతు సమీకరించారు. ఇంజినీరింగ్ చదువుకొన్న ఆమె కాలేజీ రోజుల నుంచి అణచివేతకు వ్యతిరేకంగా పోరాడారు. ఐదుసార్లు శిక్షలు పడ్డాయి.13సార్లు జైలుకు వెళ్లారు. మొత్తం 35ఏళ్ల శిక్షపడింది. ఇప్పుడు టెహ్రాన్‌లోని ఎవిన్ జైల్లో ఉన్నారు. ఇరాన్ మహిళల హిజాబ్ వ్యతిరేక పోరాటం యేడాదికి మించి నిరవధికంగా కొనసాగుతున్నది. పురుషులు కూడా మద్దతు ఇస్తున్న ఈ పోరాటంలో 530మంది మరణించారు. 22వేల మంది అరెస్టయ్యారు. 22ఏళ్ల క్రితం మొదటిసారి



మొహమ్మది నర్గిస్

నిర్బంధానికి గురైన నర్గిస్ మొహమ్మది 154 కొరడా దెబ్బలు తిన్నారు. నేటికీ జైల్లోనే ఉన్న నర్గిస్ మొహమ్మదిమానవ హక్కులకోసం,మహిళా హక్కుల కోసం నినదిస్తూనే ఉంది. ఆమె విదేశీ ప్రయాణాలపై ఉన్న ఆంక్షలు ఎత్తివేసినా తనసొంత దేశం ఇరాన్ భూభాగాన్ని వదిలిపోనని ప్రకటించిన దేశభక్తి ఆమెది.ప్రపంచంలోని మతాలలో పితృస్వామిక రాజ్య నిర్బంధానికి గురవుతున్న మహిళలందరికీ ఆమె పోరాటం గొప్ప స్ఫూర్తి. చైతన్యపూరిత ప్రేరణ. ఆమెకు నోబెల్‌శాంతి బహుమతి రావడం మహిళా ఉద్యమాలకు కొండంత బలం. ప్రభుత్వం నన్ను ఎంత అణగదొక్కాలనిచూస్తే, ఎంతగా శిక్షిస్తే నాలో పోరాట స్ఫూర్తి అంతకంతకూ పెరుగుతుంది. దేశంలో మహిళలు స్వేచ్ఛావాయువులు పీల్చుకునే వరకు ఈ పోరాటం ఆగదు అని చెప్పే ఇరాన్ దేశ మహిళా ఉద్యమకారిణి నర్గిస్ అత్యంత సాహసవంతురాలు. 'ఉమెన్ లైఫ్ ఫ్రీడమ్' అనే ఆమె ఆలోచనని, 1979 నుండి అధికారంలో ఉన్న ఇరాన్ మతప్రభుత్వం నియంత్రించలేకపోయింది. 2022లో కుర్దిష్ అమ్మాయి మసాజినా అమిని, ఇరాన్ మోరల్ పోలి సింగ్‌కు బలైపోయినప్పుడు, ఇరాన్ మహిళలు రోడ్డు మీదకువచ్చి జుట్టుకత్తిరించుకుని చేసిన ఆందోళనకు నర్గిస్ పోరాటం ప్రేరణ.ఆ పోరాటంలో 500మంది మహిళలుచనిపోగా ఇరవై వేలమంది జైలుపాలయ్యారు. అయినా పోరాడు తూనే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏ మతంలో అయినా ఆ మత నియమాల పేరుతో మహిళలపై చేసే అణచివేతను ఎదిరించి పోరాడే మహిళలందరికీ దక్కిన గౌరవంగానే ఈ బహుమతిని భావించాలి. నర్గిస్ మొహమ్మది ఇంజినీరింగు చదివినా జర్నలిస్టుగా పనిచేస్తూ, మానవ హక్కుల కోసం పోరాడుతున్నారు. జైల్లో నుంచే పత్రికలకు వ్యాసాలు రాశారు. ఇప్పుడు ఆమెను జైల్లోనే పెట్టి ఉంచింది అక్కడి మితవాద ప్రభుత్వం. ప్రపంచంలోని ఏమతమైనా స్త్రీలకు సమానత్వాన్ని, స్వేచ్ఛను నిరాకరిస్తూనే ఉన్నది. ఈ కపట వ్యూహాలను పసికట్టవలసిన అవసరం ఉంది.ఇప్పుడు ఇరాన్‌లోనూ ఇతర కొన్నిదేశాల్లో ఈరకమైన నిర్బంధమే కొనసాగుతున్నది. ఇలాంటి సంకెళ్లకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడాల్సిందేనని నర్గిస్‌మొహమ్మది చెప్పిన సందేశం ఎంతో స్ఫూర్తిదాయకమైనది. ఆమె పోరాటానికి జేజేలు. నర్గిస్‌కు నోబెల్ బహుమతి ప్రకటన ఇరాన్ మహిళల ధైర్యసాహసాలను, వారి పట్టుదలను చాటుతున్నదని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం ప్రకటించింది. ఇరాన్‌లోను, ఇతర మరికొన్ని చోట్ల హక్కుల కోసం పోరాడుతున్న మహిళలందరికీ ఇది పురస్కారమేనని అభిప్రాయపడింది. ●

# యువత భవితకు ఏదీ దిశానిర్దేశం?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

దేశ భవిష్యత్తు యువ శక్తిపై ఆధారపడి ఉంటుందనేది తెలిసిందే. జనాభాలో పనిచేసే వయసులో ఉన్న వారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది, దేశాన్ని మునుముందు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశ నిస్పృహలతో పనిపాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు.అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టంవాటిల్లడం యువతలో అశాంతి పెచ్చరిల్లడం వల్లే కదా! జనాభా పెరుగుదలను అరికట్టడం వలన పిల్లల శాతం తగ్గి జనాభాలో యువకుల శాతం పెరుగుతున్నది. యువకుల్లో 15ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు ఉద్యోగం కోరుకుంటారు. ఎందుకంటే పేదల ఆస్తి, వారి శ్రమే అయితే శ్రమ ఒక్కటే సరిపోదు వృత్తిపరమైన నైపుణ్యం కావాలి. అంతకు ముందు అక్షరాస్యత తప్పనిసరి. ఇవి మన యువతకు ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. యువత నైపుణ్యం కొరవడి ఉద్యోగాలు పొందలేకపోతున్నారని బహుళజాతి కంపెనీలు, అనేక సర్వేలు చెబుతున్న మాటలు వాస్తవ దూరం కాదు. దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతీయువకులు నిరాశా నిస్పృహలతో నీరసించిపోతున్నారు. దీనివల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురి కాబడుతున్నది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణశుద్ధిగా యువతీయువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం, జాబ్‌మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతో దేశం మెరిసిపోతుంది. ఎందుకనగా ఇంజినీరింగ్ పట్టభద్రులు కూడా సగానికిపైగా నిరుద్యోగులు ఉన్నారు. ప్రపంచంలో అత్యంత అల్పస్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది.మొత్తం శ్రామికులలో కేవలం 4.69శాతం మాత్రమే శ్రామికులకు ఎంతో కొంత నైపుణ్యం కలిగి ఉన్నారు. మొత్తం శ్రామికులలో చైనాలు 24 శాతం, అమెరికాలో 52 శాతం,



యునైటెడ్ కింగ్డమ్ 68 శాతం, జర్మనీలో 75శాతం, జపాన్‌లో 80 శాతం, సౌత్‌కొరియాలో 96శాతం, శ్రామికులకు పూర్తి నైపుణ్యాలతో ఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. మనదేశంలో మాత్రమే అత్యంత తక్కువ స్థాయిలో నైపుణ్యం కలిగిన శ్రామికులు ఉన్నారు. కావున మనదేశంలో శ్రామికుల నైపుణ్యశాతం పెంచాలి. ముఖ్యంగా యువత సాంకేతిక నైపుణ్యాన్ని పెంచగలిగితే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రపంచ దేశాలలో ఎక్కువగా యువత ఉన్న దేశం మనది.360 మిలియన్ల యువశక్తి దేశంలో ఉన్నదని అంచనా. మేక్ ఇన్ ఇండియా అచీవ్మెంట్ రిపోర్ట్ ప్రకారం రాబోయే 20సంవత్సరాలలో పారిశ్రామిక ప్రపంచంలో కార్మికశక్తి నాలుగు శాతం తగ్గుతుండగా మనదేశంలో మాత్రం 32 శాతం పెరుగుతుందని అంచనా. మన జనాభాఆర్థిక వ్యవస్థకు నిధిగా ఉన్న సమయం ఇదే. 68 శాతం జనాభా దేశంలో 15 సంవత్సరాల నుండి 64 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారి మూలాన శ్రామిక శక్తి ఎక్కువగా ఉన్న దేశం మనది. నేడు మనదేశ జనాభా 142.8 కోట్ల మందితో ప్రపంచంలో మొదటిస్థానంలో ఉన్నాం. నేడు మొత్తం జనాభాలో 54 శాతం కంటే ఎక్కువ మంది 25 సంవత్సరాల లోపల వారే. 25 శాతం జనాభా 14 సంవత్సరాల నుండి 26 సంవత్సరాల మధ్య వారే. కేవలం ఏడుశాతం జనాభా వారు మాత్రమే 65 సంవత్సరాలు పైబడిన వారు. ఈ విధంగా మన జనాభా ఎక్కువ శ్రామిక శక్తిని కలిగి ఉన్నందున దేశాభివృద్ధికి జనాభా నిధిగా ఉండటం మూలాన ఉపాధి అవకాశాలు కల్పించలేనందువలన ఉపాధి రంగంలో వీరి శాతం కేవలం జనాభాలో రెండు శాతం మాత్రమే. వీరికి మాత్రమే నైపుణ్యాలు అభివృద్ధి శిక్షణ పొంది ఉన్నారు. కావున యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం తక్షణ అవశ్యకత ఉన్నదని గమనించాలి. అప్పుడే మనదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధిచెందగలదు. యునెస్కో లెక్కల ప్రకారం మన దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యాథమెటిక్స్ కోర్సులు చేస్తున్న వారు ప్రపంచంలోనే ఎక్కువ. సేవల రంగాలకు సంబంధించిన విద్యాసాంకేతిక పరిజ్ఞానం నేర్చుకుంటున్న వారు మనదేశంలో 26 మిలియన్లు దాటారు. తద్వారా దేశంలో ఎలక్ట్రానిక్స్ తదితర ఉత్పత్తులను చేయవచ్చును. అలా చేయకుండా మన ప్రభుత్వం ఈ వస్తువులను ఎక్కువగా విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. చైనా ఈ విషయంలో యువతకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి ఇలాంటి వస్తు ఉత్పత్తిని విరివిగా తయారు చేసి ప్రపంచ మార్కెట్లో తనదైన స్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. మన మేకిన్ ఇండియా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మారింది. ప్రభుత్వరంగ సంస్థలు లాభాలు ఆర్జించేవాటిగా చూడడం వలన వాటి నిర్వీర్యం చేస్తున్నారు. వాటి ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు పెట్టుబడులు పెడితే మానవ వనరులను ఉపయోగించుకుంటే నిరుద్యోగ సమస్య నిర్మూలించి వివిధ వస్తువులను ఉత్పత్తి చేయవచ్చును. అప్పుడే యువతకు భవిత ఉంటుంది. వారికి ఆదాయాలు ఉంటాయి. తద్వారా ఆదాయ అసమానతలు తగ్గిపోతాయి. అంతేగాని మనదేశంలో బిలియనీర్ల సంఖ్య ఎక్కువ అయితే అది ఆర్థికాభివృద్ధి కాదు. ప్రజలకు ఆదాయం లభించడం వల్లనే ఆ ఆర్థికాభివృద్ధి జరుగుతుందని గమనించాలి. ●

# ప్రజావాక్కు



### దొడ్డిదారిలో రిజిస్ట్రేషన్ల పరంపర

**ఈ మధ్యకాలంలో** ఏదైనా ఉమ్మడి స్థిరాస్తి విషయంలోనో లేదా సొంత స్థలాల విషయంలోనే దొడ్డిదారిన ఒకరికి తెలియకుండా మరొకరి ఆస్తిని రిజిస్టర్ చేయించుకోవడం అనేది ఒక సర్వసాధారణ విషయంగా మారిపోవడం అత్యంత బాధాకరమైన విషయం. రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఒకరి మించి మరొకరు అన్నట్లుగా లాభాలకు రుచి మరిగిన కొంతమంది కాసులకు కక్కుతిపడి చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తూ నలుగురికి చెందాల్సిన ఉమ్మడి ఆస్తులను ఏదోఒకరి పేరిటమాత్రమే రిజిస్ట్రేషన్ చేస్తూ మిగతా అందరి జీవితాలతో ఆటలాడుకోవడంఅనేది ఈ మధ్య కాలంలో అక్కడక్కడ ఆడపడదప కొన్నికేసులలో మనకళ్ల ముందు బయటపడుతూనే ఉన్నాయనే మాట సత్యదూరం కాదు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసు యంత్రాంగం రిజిస్ట్రేషన్ ఆఫీసులలో ఎల్లవేళలా ప్రత్యేక నిఘా ఉంచి సొంత ఉమ్మడి ఆస్తుల రిజిస్ట్రేషన్ విషయంలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా ఒరిజినల్‌గా ఆస్తులు ఉన్న ప్రజలు ఎలాంటి మోసాల, దగాల బారినపడకుండా చూడాల్సిన గురుతర బాధ్యత ఎంతైనా ఉంది.

-బుగ్గన మధుసూధన రెడ్డి, నంద్యాలజిల్లా

### చట్టాల్లో మార్పు తేవాలి

**అవినీతి** ఆరోపణలతో జైలుకెళ్లిన నేరస్తులకి బెయిల్ ఇవ్వకూడదు. ఇస్తే వారు సాక్షులను బెదిరించడం, డబ్బులను బాగా ఖర్చుపెట్టి తీర్పుని తమకుఅనుకూలంగా వచ్చేలా చేసుకోవడం, ప్రభుత్వాధినేతలఅండదండలతో కేసులనుంచి పూర్తిగా విముక్తి పొందడం వంటి పనులు చేయవచ్చు. అందుకని ఇలాంటి వారికి బెయిల్ ఇవ్వడం కాకుండా వారు ఏ నేరం చేయలేదని రుజువయ్యాక ఒకేసారి జైలు నుంచి విడుదల చేయాలి. కానీ మన చట్టాల్లో ఇలా చేయడానికి వీలు లేదు. నేరం చేసిన వారు బెయిల్ పొంది బయట స్వేచ్ఛగా తిరగొచ్చు. పార్టీ పెట్టుకోవచ్చు. చట్టసభలకు ఎన్నిక కావచ్చు.

-మిథునం, హైదరాబాద్

### మానవ అక్రమ రవాణాను అరికట్టండి

**మానవ** అక్రమ రవాణా ముఠాలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పేట్రేగిపోతున్నాయి. సాధారణంగా వెట్టిచాకిరి, అక్రమ దత్తత, సరోగసి, అవయవ విక్రయాలు తదితర అవసరాల కోసం మనుషుల అక్రమ రవాణా జరుగుతుంది. ఈ మధ్యకాలంలో ఎక్కువగా వ్యభిచారం,యాచక వృత్తిలోకి నెట్టేయడమే లక్ష్యంగా జరుగుతుంది. సంబంధిత అధికారులు అక్రమ రవాణా దారులను అరెస్టు చేసి తగిన శిక్షపడేలా చేయాలి.

-తలూగు రమణారావు, విజయనగరం జిల్లా

### సెలవుల్లో శిక్షణ కార్యక్రమాలు తగదు

**ఇటీవల** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం దసరా సెలవుల్లో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఉత్తర్వులు వెలువడ్డాయి.ఎస్సీ,ఎస్టీ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతులు తొమ్మిదవ తేది నుండి మూడు విడతల్లో అక్టోబరు నెలచివరి వరకు నిర్వహించేలా రాష్ట్ర విద్యాశాఖ, జిల్లా విద్యాశాఖాధికారులు మండలాల వారీగా షెడ్యూల్ ఇచ్చారు. కానీ మధ్యలో దసరా సెలవులు ఉన్నాయి. ఎప్పటి నుండోవస్తున్న దసరా సెలువులకు ఉపాధ్యాయులందరూ వారి కుటుంబ సభ్యులందరితో కలిసి దసరా నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనడం జరుగుతున్నది. కానీ విద్యాశాఖ చేపట్టిన శిక్షణా కార్యక్రమం వలన ఉపాధ్యాయులు దసరా ఉత్సవాలు, కుటుంబాలకు ఆ సమయంలో దూరమయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం దసరా సెలవుల్లో ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలను వాయిదా వేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### నిరాటంకంగా కొనసాగించాలి

**తెలంగాణ** రాష్ట్రప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతివరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని నిన్న మంత్రులు, ఎమ్మెల్యేలు,వివిధ ప్రజాప్రతినిధులు అందరూకలిసి 29 నియోజకవర్గాల్లో ఒక్కోటి చొప్పున 29 పాఠశాలల్లో లాంచనంగా ప్రారంభించారు తెలంగాణ రాష్ట్రంలో 28,807 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇందులో 22,05,801 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పథకం వల్ల సర్కారుబడుల్లో చదువుతున్న వారందరికిలబ్ధిచేకూరనుంది. గ్రామాల్లోఉంటున్న తల్లిదండ్రులు వ్యవసాయ పనుల నిమిత్తం పొద్దున్నే పనులకు వెళ్తుంటారు. కావునా వీరికి తమ పిల్లలకు ఉదయాన్నే వంటచేసిపెట్టే తీరిక ఉండదు. కావునా ప్రభుత్వం ఈ పథకాన్ని అన్ని పాఠశాలల్లో నిరాటంకంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి.

-కూరపాటి శ్రవణ్, హైదరాబాద్

### ఇది కక్ష సాధింపేనా!

**వైయస్ఆర్‌సిపి** వారు తప్పవేరేవారు చంద్రబాబుఅరెస్టునుసమర్థించడం లేదు. సిఐడి, పోలీసులు చేసిన పనికిరెక్ట అనటం లేదు.కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కుమ్మక్కై చంద్రబాబునాయుడిని అరెస్టు చేయించామని అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇప్పట్లో ఆయనబయటకి రాకుండా ప్రయత్నాలు చేస్తున్నామనుకుంటున్నారు. ఇలా చేయడంప్రభుత్వాలకు అప్రతిష్ఠ మాత్రమే.

-మహబూబ్ అలీఖాన్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# హమాస్‌తో ఆఖరి యుద్ధానికి ఇజ్రాయెల్ రెడీ

రంగంలోకి దిగిన లక్ష మంది సైనికులు.. గాజా కథ ముగిసినట్టేనా?

దాడుల్లో 1100 మందిపైగా మృతి

130మంది ఇజ్రాయెలీలను బంధించిన హమాస్




**టెల్‌అవీవ్, అక్టోబరు 9:** హమాస్ (పాలస్తీనా మిలిటెంట్ గ్రూపు) తాను తీసిన గోతిలో తానే పడబోతోందా? అనవసరంగా ఇజ్రాయెల్‌తో కయ్యానికి కాలు దువ్విందా? తన అధీనంలో ఉన్న గాజాను చేజేతులా ఇజ్రాయెల్‌కు అప్పనంగా అప్పగించబోతోందా? ప్రస్తుత పరిస్థితులను గమనిస్తుంటే.. ఆ ప్రశ్నలన్నింటికీ అవుననే జవాబులు వినిపిస్తున్నాయి. తొలుత హమాస్ మెరుపుదాడి చేసి ఇజ్రాయెల్‌కు పెద్ద కుదుపే ఇచ్చింది కానీ, ఇప్పుడు ఇజ్రాయెల్ వేగంగా పుంజుకుంటోంది. అమెరికా సహకారంతో ఇది గాజాపై విజృంభిస్తోంది. యుద్ధం మొదలైన మూడు రోజుల స్వల్ప వ్యవధిలోనే ఇది హమాస్ ఆక్రమించిన భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకుంది. ఇప్పుడు మొత్తం గాజానే ఆక్రమించేందుకు సన్నద్ధమవుతోంది. ఇందుకోసం ఏకంగా లక్ష మంది సైనికుల్ని రంగంలోకి దింపింది.

అంతేకాదుగాజాపై పూర్తి దిగ్బంధనం విధించబోతున్నట్లు ఇజ్రాయెల్ సోమవారం ప్రకటించింది. ఇంతకుముందే గాజాకు విద్యుత్ సరఫరాను నిలిపివేసిన ఇజ్రాయెల్.. ఇప్పుడు ఆహార, ఇంధన సరఫరాలపై కూడా నిషేధం విధించింది. ఈ విషయంపై ఇజ్రాయెల్ రక్షణమంత్రి యోవ్ గాలంట్ మాట్లాడుతూ గాజా స్ట్రిప్‌ను పూర్తిగా స్వాధీనం చేయాలని నేను ఆదేశాలు జారీ చేశాను. ఇప్పుడు గాజాకు కరెంటు, భోజనం, ఇంధనం సరఫరాలు ఉండవు. అన్ని మూసేయడం జరిగింది. జంతువుల రూపంలో ఉన్న మనషులతో మేము పోరాడుతున్నాం. కాబట్టి.. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది అని చెప్పుకొచ్చారు. ఇజ్రాయెల్ తీసుకున్న ఈ నిర్ణయంతో గాజా ఊహించని సంక్షోభంలో పడిపోతుంది. ఓవైపు యుద్ధం, మరోవైపు సంక్షోభం మధ్య గాజా విలవిల్లాడడం ఖాయం. దీనికి తోడు లక్ష మంది సైనికులను బరిలోకి దించి హమాస్‌తో ఇజ్రాయెల్ ఆఖరి పోరాటానికి సిద్ధం అవుతోంది.

అంటే హమాస్ అధీనంలో ఉన్న గాజాను సైతం పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని ఇజ్రాయెల్ భావిస్తోంది. ఇప్పటికే తాము హమాస్ రహస్య స్థావరాలను పూర్తిగా ధ్వంసం చేసామంటూ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించిన విషయం విదితమే. ఈ క్రమంలోనే హమాస్ గ్రూపు లేకుండా పూర్తిగా సర్వనాశనం చేసి, గాజాను కూడా ఆక్రమించాలని ఇజ్రాయెల్ పన్నాగం పన్నింది. మరి ఈ కుట్రను హమాస్ ఎదుర్కొంటుందా? లేకపోతే ఇజ్రాయెల్ ముందు లొంగిపోతుందా?అనే తెలియాలంటే మాత్రం వేచి చూడాల్సిందే.ప్రస్తుతం జరుగుతున్న యుద్ధంలో భాగంగా రెండు వైపులా భారీగానే ప్రాణనష్టంతోపాటు ఆస్తినష్టం చవి చూడాల్సి వస్తోంది. ఇదిలా ఉంటే ఇజ్రాయెల్ దేశం ఏర్పడినప్పటి నుంచి పాలస్తీనా, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం జరుగుతూ వస్తోంది. చాలా అంశాల్లో ఈ రెండు దేశాల మధ్య సఖ్యత కుదరని పక్షంలో యుద్ధాలకు తలపడుతున్నాయి. అయితే యుద్ధం జరిగిన ప్రతీసారి ఇజ్రాయెల్ పైచేయి సాధిస్తూ వస్తోంది. క్రమంగా భూభాగాలను ఆక్రమిస్తూ తిరుగులేని దేశంగా అవతరిస్తూ వస్తోంది. తాజాగా హమాస్ మెరుపుదాడికి దిగడంతో ఆ ఉగ్రవాద గ్రూపు ఉనికే లేకుండా చేయాలని నిర్ణ యించింది. అదే జరిగితే గాజా కథ కూడా దాదాపు ముగిసి నట్టే అవుతుంది. అంటేఅది కూడా ఇజ్రాయెల్‌లో కలిసిపోయే అవకాశం ఉందని నిపుణుల అభిప్రాయపడుతున్నారు.

**వెలుగులోకి హమాస్ 'సూపర్‌నోవా' నరమేధం:** హమాస్ ముష్కరులు జరిపిన అత్యంత పాశవిక నరమేధం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఓ మ్యూజిక్ ఫెస్టివల్‌పై దాడిచేసి 260 మందికిపైగా ప్రజలను చంపేశారు. చివరికి ఎమర్జెన్సీ ద్వారాల వద్ద కూడా ఉగ్రవాదులు నక్కి ప్రాణాలు రక్షించుకునేందుకు అక్కడికి వచ్చిన వారిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. అప్పటివరకు ఉల్లాసంగా సాగుతున్న ఓ మ్యూజిక్ ఫెస్టివల్‌లో ఆకాశం నుంచి రాకెట్లు దూసుకురావడం మొదలైంది. సంగీతాన్ని ఆస్వాదిస్తున్న అమాయక ప్రజలు ఆ ముప్పును గ్రహించలేకపోయారు. మరోవైపు డజన్లకొద్దీ సాయుధ ముష్కరులు దూసుకొచ్చి కాల్పులు మొదలుపెట్టారు. దీంతో ప్రజలు ప్రాణాలు కాపాడుకోవడానికి పరుగులు తీసారు. కానీ, ఎగ్జిట్ ద్వారం చిన్నది కావడంతో ముష్కరులకు చిక్కి చాలామంది ప్రాణాలు కోల్పోయారు. అత్యవసర ద్వారం వద్ద కూడా ముందుగానే ఉగ్రవాదులు నక్కి మరీ ప్రజలను చంపారు. ఇజ్రాయెల్‌పై హమాస్ ముష్కరులు జరిపిన దాడుల్లో మొత్తం 700 మంది ఇజ్రాయెలీలు చనిపోగా.. ఈ ఒక్క మ్యూజిక్ ఫెస్టివల్ ప్రాంగణంలోనే ఇప్పటి వరకు 260 మృతదేహాలను గుర్తించారు.

**వ్యాన్లలో 50 మంది ఉగ్రవాదులు..!:** ఇజ్రాయెల్‌లో వ్యవసాయం పండుగ, యూదులు ఈజిప్టు నుంచి వలస రావడాన్ని స్మరించుకునే సందర్భాలు కలిసిరావడంతో వరుసగా సెలవులు వచ్చాయి. ఇవి ఏడు రోజులపాటు ఉంటాయి. ఈ సందర్భంగా ఇజ్రాయెల్-గాజా సరిహద్దు సమీపంలో నెగెవ్ ఎడారిలో కిబ్బుట్జ్ రీమ్ సమీపంలోని ఓ విశాల ప్రాంగణంలో 'ట్రైబ్ ఆఫ్ నోవా' కంపెనీ 'ది సూపర్ నోవా' పేరిట మ్యూజిక్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేసింది. ఈ పార్టీకి సుమారు 3,000 మంది హాజరైనట్లు కాన్ న్యూస్ వెల్లడించింది. శనివారం ఉదయం పార్టీ జోరుగా సాగుతున్న సమయంలో రాకెట్ల దాడి మొదలైంది. కానీ, మ్యూజిక్ హోరులో వినిపించలేదు. అంతలోనే ఒక్కసారిగా ఎయిర్ డిఫెన్స్ సైరన్లు మోగడం మొదలైంది. ఆ తర్వాత విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కొన్ని నిమిషాల్లో పలు వ్యాన్లలో 50 మంది సాయుధ ముష్కరులు అక్కడికి వచ్చినట్లు ఓ బాధితురాలు ఛానల్ 12కు వెల్లడించారు. ఈ సమయంలో వీక్షకులపై తూటాల వర్షమే కురిసింది. ప్రజలు పారిపోవడానికి వీల్లేకపోవడంతో ఒకచోటకు వచ్చి ఆగిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. వాహనాల్లో ఎక్కి తప్పించుకొనేందుకు యత్నించినా.. అవి ముందుకు కదిలే పరిస్థితి లేదు. దీంతో వాటిని వదలి పారిపోయారు.

**హమాస్ స్థావరాలపై దాడులు తీవ్రం:** దక్షిణ ప్రాంతంలో హమాస్ మిలిటెంట్లపై ప్రతిదాడులను తీవ్రం చేసినట్లు ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి రిచర్డ్ హెచ్ట్ తెలిపారు. సుమారు ఏడు నుంచి ఎనిమిది చోట్ల మిలిటెంట్లతో ఇజ్రాయెల్ దళాలు పోరాడుతున్నట్లు చెప్పారు. గాజా సరిహద్దు వెంబడి ఊహించిన దాని కంటే ఎక్కువ చోట్ల చొరబాట్లు జరిగాయని, వాటిని తిప్పికొట్టేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉందని తెలిపారు. మరోవైపు హమాస్ మిలిటెంట్లకు వారి మద్దతుదారుల నుంచి ఆయుధాలు లభించకుండా అడ్డుకుంటామని చెప్పారు. భవిష్యత్తులో ఇజ్రాయెల్‌పై దాడులు చేయడానికి హమాస్ వద్ద ఎలాంటి ఆయుధాలు లేకుండా పూర్తిగా నిర్వీర్యం చేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలోనే గాజాలోని వెయ్యికిపైగా హమాస్ స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దళం దాడులు చేసిందని తెలిపారు. మరోవైపు బీరీ కిబుట్జ్ ప్రాంతంలో 70మందికిపైగా హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించారని, ఐడిఎఫ్ దళాలు వారితో తీవ్రంగా పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇజ్రాయెల్-హమాస్ మిలిటెంట్ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గాజా సరిహద్దులోని ఐదు పట్టణాలను ఇజ్రాయెల్ దళాలు ముందస్తుగా ఖాళీచేయించాయి. ఈ పరిస్థితుల్లో ఇరువైపులా సుమారు లక్ష మందికిపైగా నిరాశ్ర యిలైనట్లు ఐక్యరాజ్యస మితి ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటి వరకు ఇరువైపులా జరిగిన దాడుల్లో 1,100మంది మృతి చెందారు. వీరిలో 700 మంది ఇజ్రాయెల్‌కు చెందిన వారు కాగా, పాలస్తీనాకు చెందిన వారు 400మంది ఉన్నారు. సుమారు 130 మంది ఇజ్రాయెల్ వాసులను బందీలుగాచేసుకున్నట్లు హమాస్‌మిలి టెంట్లుప్రకటించారు. వీరిలోఇజ్రాయెల్ సైనికులు కూడా ఉన్నారు.

**వెలుగులోకి హమాస్ దురాగతాలు:** ఇజ్రాయెల్‌పై మెరుపు దాడికి దిగిన హమాస్ ఉగ్రవాదులు అక్కడి పౌరులపై జరిపిన దురాగతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ముష్కరులు ఇళ్లల్లోకి చొరబడి పాయింట్ బ్లాంక్‌లో కాల్పులు జరిపి అమాయక పౌరులను పొట్టనబెట్టుకుంటున్నారని ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయెల్ శాశ్వత ప్రతినిధి గిలాడ్ ఎర్డాన్ ఆవేదన చెందారు.' క్రూరమైన ఈ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ పౌరులను వీధుల్లో పిట్టల్ని కాల్చినట్లు కాల్చి చంపుతున్నారు. పురుగుల్ని నలిపినట్లుగా ఇళ్లల్లోకి చొరబడి ప్రజలను పాయింట్ బ్లాంక్‌లో కాల్చేస్తున్నారు. తల్లిదండ్రుల నుంచి పిల్లలను బలవంతంగా లాక్కొని వారిని బంధిస్తున్నారు. గత రెండు రోజులుగా మా దేశం హమాస్ దాడిలో వందలాది మంది పౌరులను పోగొట్టుకుంది. ఇవన్నీ యుద్ధ నేరాలే' అని గిలాడ్ ఎర్డాన్ ఆందోళన వ్యక్తం చేశారు. ష్లోమి, షాచర్ అనే దంపతుల ఇంట్లోకి హమాస్ ఉగ్రవాదులు చొరబడి వారిని అతి కిరాతకంగా చంపేశారు. వీరి ఫోటోలను ఇజ్రాయెల్ ప్రభుత్వం సామాజిక మాధ్యమాల్లో 'షేర్ చేసింది.' ఈ జంటను హమాస్ ఉగ్రవాదులు బలి తీసుకున్నారు. వీరి పిల్లలు ఇప్పుడు అనాథలయ్యారు. ఇలాంటి చిత్రాలను షేర్ చేయడం చాలా బాధాకరం. కానీ మాకు మరో అవకాశం లేదు. బాధితులు, వారి కుటుంబాల కోసం తప్పట్లేదు' అని రాసుకొచ్చింది. ఇదిలా ఉండగా, హమాస్ మిలిటెంట్లపై ఇజ్రాయెల్ ప్రతిదాడులను తీవ్రతరం చేసింది. గాజాలోని హమాస్ స్థావరాలపై బాంబుల వర్షం కురిపిస్తోంది. అటుఇజ్రాయెల్ లోనూ హమాస్ దాడులు కొనసాగుతున్నాయి. దీంతో ఇరువైపులా ప్రాణ నష్టం అంతకంతకూ పెరుగుతోంది.






## బుద్ధి మార్చుకోని ట్రూడో..యుఎఇతో 'భారత్' గురించి చర్చ!

**టొరంటో, అక్టోబరు 9:** ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ ఢిల్లీతో కయ్యానికి కాలుదువ్విన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. 'చట్టాలను సమర్థించడం, గౌరవించడంపై ఆయన సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్ట్ ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచేలా ఉంది. అంతేకాకుండా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్‌తో 'భారత్-కెనడా దౌత్య వివాదం' గురించి చర్చించారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించడం విశేషం. 'యుఎఇ అధ్యక్షుడు మొహమ్మద్ బిన్ జాయెద్‌తో ఫోన్లో మాట్లాడాను. ఇజ్రాయెల్‌లో ప్రస్తుత పరిస్థితి గురించి మేం పరస్పరం ఆందోళన వ్యక్తం చేశాం. పౌరుల ప్రాణాలను రక్షించాల్సిన ఇజ్రాయెల్‌లో ప్రస్తుత పరిస్థితి గురించి మేం పరస్పరం ఆందోళన వ్యక్తం చేశాం. పౌరుల ప్రాణాలను రక్షించాల్సిన ఆవశ్యకత గురించి చర్చించాం. ఇక భారత్ అంశం, చట్టాలను సమర్థించడం, పరస్పరం గౌరవించుకోవడం వంటి అంశాల ప్రాముఖ్యతను గురించి కూడా మేం చర్చించుకున్నాం' అని ట్రూడో రాసుకొచ్చారు. నిజ్జర్ హత్యపై ట్రూడో చేసిన వ్యాఖ్యలతో భారత్-కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, ఈ ట్వీట్ ఇరు దేశాల మధ్య వివాదాన్ని మరింత పెంచేలా ఉంది.



నిజ్జర్‌ను తమ దేశ పౌరుడని పేర్కొన్న ట్రూడో, కెనడా భూభాగంలో జరిగిన ఈ హత్యలో విదేశీ ప్రభుత్వాల ప్రమేయం తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని వ్యాఖ్యానించారు. ఇప్పుడు చట్టాల గురించి భారత్‌నుద్దేశించి పరోక్ష వ్యాఖ్యలతో మరోసారి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడు తున్నారు. కాగా ఇటీవల యుకె ప్రధాని రిషి సునాక్ తోనూ ట్రూడో ఈ వివాదం గురించి చర్చించారు. 'భారత్‌లోని కెనడాదౌత్యవేత్తల తాజా పరిస్థితులను రిషి సునాక్‌కు జస్టిస్ ట్రూడో వివరించారు. ఈ క్రమంలోనే దౌత్య సంబంధాల విషయంలో వియన్నా కన్వెన్షన్ సూత్రాలు సహా సార్వభౌమాధికారం, చట్టపాలనను అన్ని దేశాలు గౌరవించాలనే వైఖరికి బ్రిటన్ కట్టుబడి ఉన్నట్లు సునాక్ పునరుద్ఘాటించారు. ఇరుదేశాల మధ్య పరిస్థితులు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు' అని డౌనింగ్ స్ట్రీట్ గత వారం తెలిపిన విషయం విదితమే.

## మయూర్ గ్రూప్‌పై ఐటి శాఖ దాడులు

**భువనేశ్వర్, అక్టోబరు 9:** యుపిలోని కాన్పూర్‌లో మయూర్ గ్రూప్‌పై ఆదాయపు పన్ను శాఖ ఆకస్మిక దాడులు జరిపింది. వరుసగా నాలుగో రోజు కూడా తనిఖీలు చేపట్టారు. ఈ దాడిలో దాదాపు 26 కిలోల బంగారం, రూ.4 కోట్లకుపైగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రూ.41 కోట్ల పన్ను ఎగవేతకు ప్రయత్నించి మయూర్ గ్రూప్ యజమాని అడ్డంగా బుక్కయ్యాడు. మయూర్ గ్రూపులో జరిగిన సోదాల్లో ఆదాయపన్ను శాఖ అధికారులు కూడా ఉలిక్కిపడ్డారు. పన్ను ఎగవేతలో అంత పెద్ద మొత్తంలో నగదు, బంగారం దొరుకుతుందని వారు కూడా ఊహించలేదు. ఇప్పటికే 35 చోట్ల 150 మందికిపైగా అధికారులు దాడులు చేస్తున్నారు. 2019లో కూడా సొప్టాను ఉల్లంఘించిన కేసుల్లో కంపెనీ డైరెక్టర్లను అరెస్టు చేశారు. ఇప్పుడు మరోసారి రూ.41 కోట్ల పన్ను ఎగవేత కేసేఉ బయటపడింది. ఈ నగదు9ను అతడు ఓ సీక్రెట్ రూమ్‌లో దాచినట్లు ఆదాయపు పన్ను శాఖ అధికారులు గుర్తించారు. అధికారులు గది కీని వెదికేందుకు నానాతంటాలు పడ్డారు. తాళం కీ కూడా మరో సీక్రెట్ ప్లేస్‌లో దాచినట్లు గుర్తించారు. అతను తాళం చెవిని ఓ కుండలో దాచాడు. ఐటి బృందం గది గోడలోని అద్దం డిజైన్‌లోని తాళాన్ని చొప్పించగా రహస్య గది తెరచుకుంది. కళ్లు చెదిరే సంపద చూసి ఐటి అధికారులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. దాదాపు 26 కిలోల బంగారం, 4.5 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు రూ.41 కోట్ల ఎస్ఎఎఫ్‌టిఎ( సౌత్ ఏసియన్ ఫ్రీ ట్రేడ్ ఏరియా) ఫీజు ఎగవేతకూడా ఈ కేసులో వెలుగు చూసింది. ఈ మొత్తం ఆపరేషన్‌లో అనేక అక్రమాలు, పన్ను ఎగవేతలు బయటపడ్డాయి. 50 మంది అధికారులు 35కిపైగా వేరువేరు చోట్ల ఏకకాలంలో ఈ దాడులు చేశారు. ఇందులో రూ.8 కోట్ల విలువైన 26.307 కిలోల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. రూ.4.53 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. సదరు కంపెనీ అక్రమ సంపాదనను దాచడానికి చాలా హైటెక్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించిందని తెలుసుకున్న అధికారులు



ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్‌లను కూడా సీజ్ చేశారు. రూ.41కోట్ల పన్ను ఎగవేసినట్లు గుర్తించిన ఐటి అధికారులు గంటల తరబడి గ్రూప్ యజమానిని విచారించారు. ఈ క్రమంలో ఎంఎస్ కెపిఇఎల్ ద్వారా రూ.18 కోట్ల నకిలీ కొనుగోళ్లు వెలుగులోకి వచ్చాయి. పన్ను ఎగవేసేందుకు బోగస్ కొనుగోళ్లు జరిపారని, కోట్ల విలువైన కొనుగోళ్లు చూపిన సదరు కంపెనీ అందుకు సంబంధించిన పత్రాలను సమర్పించడంలో విఫలం అయింది. ప్రస్తుతం ఈ కంపెనీ వ్యవహారంపై ఐటి దాడులు కొనసాగుతున్నాయి.

## 4 నెలలు గడుస్తోన్నా.. ఇంకా మార్చురీలోనే 28 గుర్తుతెలియని మృతదేహాలు!



**భువనేశ్వర్, అక్టోబరు 9:** ఒడిశా మూడు రైళ్ల దుర్ఘటన ఇంకా కళ్లముందే కదలాడుతూనే ఉంది. దేశ రైల్వే చరిత్రలో అత్యంత ఘోర ప్రమాదంగా ఇండియన్ రైల్వే ఒడిశాలోని బహనాగ మూడు రైళ్ల యాక్సిడెంట్‌ను పేర్కొంది. ఈ యేడాది జూన్ 2వ తేదీన ఒడిశాలోకి బాలాసోర్ జిల్లాలోని బహనాగ బజార్ రైల్వేస్టేషన్ సమీపంలో మూడు రైళ్లు ఢీకొన్న విషయం విదితమే. ఈ ఘటనలో 297 మంది మరణించగా, 1100 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన జరిగి 4 నెలలు గడుస్తున్నా, ఇంకి 28 మృతదేహాలను గుర్తించలేదు. ప్రమాదం తర్వాత మృతదేహాలను భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌కు తరలించారు. వాటిల్లో 28 మృతదేహాలు ఇప్పటికీ మార్చురీలోనే ఉన్నాయి. ఈ మృతదేహాలను తొలగించే బాధ్యతలను రైల్వే విభాగం భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగించింది. వీరిని శాస్త్రీయంగా ఖననం చేసేందుకు పౌర సంస్థ ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని జారీచేసింది. ఆ మృతదేహాలకు సంబంధించిన వారు ఎవ్వరూ రాకపోవడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో అధికారులే ఆ 28 డెడ్‌బాడీస్‌కు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఎస్ఒపి జారీచేశారు. సిబిఐ అధికారుల సమక్షంలో మృతదేహాలను కార్పొరేషన్‌కు అప్పగిస్తామని, మంగళవారం అంత్యక్రియలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని బీఎమ్సీ మేయర్ సులోచన దాస్ మీడియాకు తెలిపారు. రైలు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్న సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ మృతదేహాలకు శాస్త్రీయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించాలని కోరుతూ ఖుర్దా జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసింది. దీంతో బీఎమ్సీ ఈ మేరకు మృతదేహాల ఖననం ప్రక్రియను ప్రారంభించిందని అధికార వర్గాలు తెలిపాయి.

## బిజెపి తొలి జాబితాలో ఏడుగురు ఎంపిలకు చోటు

**న్యూఢిల్లీ, అక్టోబరు9:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ పార్టీలు ప్రచార వ్యూహాలకు పదునుపెట్టడం, అభ్యర్థుల ఎంపిక కసరత్తును వేగవంతం చేస్తున్నాయి. ఇక రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి సోమవారం అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. 41మంది అభ్యర్థులతో కూడిన ఈ జాబితాలో ఏడుగురు ఎంపిలకు చోటు కల్పించారు. అయితే ఈ జాబితాలో మాజీ సిఎం వసుంధర రాజే అనుయాయుల పేర్లు కనిపించలేదు. ఇక జాబితాలో ఎంపిలు రాజవర్ధన్ రాథోడ్, దియాకుమార్, బాబా బాలకాంత్, నరేంద్రకుమార్, భగీరథ చౌధరి, కిరోడిలాల్ మీనా, దేవిజ్ పటేల్‌ల పేర్లున్నాయి. విజయరాజె సింధియా అనుయాయులుగా పేరొందిన ఎమ్మెల్యే నర్పత్‌సింగ్ రాజ్వీ, రాజ్‌పాల్‌సింగ్ షెకావత్‌లకు తొలి జాబితాలో స్థానం లభించలేదు. రాజస్థాన్‌లోనవంబర్ 23న పోలింగ్ జరగనుండగా డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

## టోల్‌ట్యాక్స్ వసూళ్లు నిలిపివేయకపోతే టోల్ బూత్‌లు తగలబెడతాం : రాజ్‌ఠాక్రే

**ముంబయి, అక్టోబర్ 9:** మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్‌ఠాక్రే మహారాష్ట్ర ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో టోల్‌ట్యాక్స్ వసూళ్లను నిలిపివేయాలని సోమవారం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పార్టీ కార్యకర్తలు టోల్ బూత్‌లను తగలబెడతారని హెచ్చరించారు. అలాగే చిన్న వాహనదారుల నుంచి టోల్ కలెక్షన్లు అడ్డుకుంటారని చెప్పారు. కాగా, మీడియాతో మాట్లాడిన రాజ్‌ఠాక్రే, టోల్‌ట్యాక్స్ వసూళ్లు పెద్ద స్కామ్ అని ఆరోపించారు. ప్రతియేటా అవే కంపెనీలకు టోల్ వసూళ్ల కాంట్రాక్ట్‌లు ఎలా దక్కుతున్నాయని ప్రశ్నించారు. ఇప్పటికే రోడ్ ట్యాక్స్ చెల్లిస్తుండగా టోల్‌ట్యాక్స్ ఎందుకు చెల్లించాలి అని నిలదీశారు. ఈ డబ్బంతా ఎక్కడకు వెళుతోందని ప్రశ్నించారు. అయినప్పటికీ రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని విమర్శించారు. చిన్న వాహనాలకు టోల్ ట్యాక్స్ ఎత్తివేస్తామంటూ అధికారంలో ఉన్న నాయకులు గతంలో ఇచ్చిన హామీల వీడియో క్లిప్‌లను ప్లే చేయాలంటూ తనదైన శైలిలో అనుచరులతో అన్నారు. మరోవైపు సిఎం ఏక్‌నాథ్ షిండేతో దీని గురించి తాను మాట్లాడతానని రాజ్‌ఠాక్రే తెలిపారు. ఆయన స్పందన చూసిన తర్వాత తమ పార్టీ కార్యకర్తలు రంగంలోకి దిగుతారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని టోల్ బూత్‌ల వద్దకు వారు వెళ్తారని, చిన్న వాహనదారుల నుంచి టోల్ ట్యాక్స్ వసూలు చేయడాన్ని అడ్డుకుంటారని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం తమ కార్యకర్తలపై చర్యలు తీసుకుంటే అప్పుడు టోల్‌బూత్‌లను తగలబెడతామని ఆయన హెచ్చరించారు.



## దేశంలో కులగణనకు సిడబ్ల్యుసి ఏకగ్రీవ మద్దతు

### కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** మరికొన్ని రోజుల్లో జరగనున్న 5 రాష్ట్రాల ఎన్నికలతోపాటు వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు ఉన్న వేళ కులగణన అంశం ప్రస్తుతం కీలకంగా మారింది. ఇటీవల బీహార్‌లో అధికారంలో ఉన్న నితీశ్‌కుమార్ ప్రభుత్వం ఆ రాష్ట్రంలో కులగణన చేపట్టి నివేదికను విడుదల చేసింది. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పలు రాష్ట్రాలు కులగణన చేపట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఒడిశాలో అధికారంలో ఉన్న నవీన్ పట్నాయక్ ప్రభుత్వం ఇప్పటికే ఒబిసి గణన చేపట్టగా, త్వరలోనే విడుదల చేస్తామని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ కూడా కులగణన అంశాన్ని ప్రధాన అస్త్రంగా చేసుకుని బిజెపిని ఇరుకున పడేయాలని చూస్తోంది. అయితే కులగణన నిర్వహించేందుకు బిజెపి వ్యతిరేకం కావడంతో అదే తమ ఎన్నికల్లో ప్రధాన ఆయుధంగా మార్చుకోవాలని హస్తం పార్టీ యోచిస్తోంది. దేశంలో కులగణనకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. సిడబ్ల్యుసి తీసుకున్న ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అధికారికంగా ప్రకటించారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడమనేది ప్రగతిశీలక, శక్తివంతమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. ఇది కీలకమైన ముందడుగుగా చత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్ ముఖ్యమంత్రులు అధ్యక్షతన ఎఐసిసి కార్యాలయంలో సోమవారం జరిగిన సిడబ్ల్యుసి సమావేశానంతరం రాహుల్‌గాంధీ మీడియాతో మాట్లాడుతూ, నాలుగు రాష్ట్రాల్లోని తమ ముఖ్యమంత్రులు కులగణనను కీలకంగా తీసుకుని దీనిపై తగు చర్యలు తీసుకుంటారని చెప్పారు. దేశవ్యాప్తంగా కులాల వారీ సర్వేను మోడీ నిర్వహించకపోవడాన్ని రాహుల్ తప్పుపట్టారు. తప్పుదారి పట్టించే వ్యూహాలతో కులాల సర్వే నిర్వహణకు మోడీ గండికొడుతున్నారని అన్నారు. కులగణనకు ఆయన సిద్ధంగా లేరు. మాకున్న నలుగురు ముఖ్యమంత్రులలో ముగ్గురు ఒబిసిలు ఉన్నారు. 10 మంది బిజెపి ఎంపిల్లో ఒక్కరే ఒబిసి క్యాట గిరికీ చెందినవారున్నారు. ఒబిసిల నుంచి బిజెపి సిఎంలు ఎందురు ఉన్నారు. ఒబిసిలకు మోడీ చేసిందేమీ లేదు. ప్రధానమైన సమస్యల నుంచి వారి దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు అని రాహుల్ అన్నారు. సిడబ్ల్యుసి సమావేశంలో ఖర్గేతోపాటు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ వాద్రా, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సిఎంలు, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఫేర్‌వెల్‌కు మోగిన నగారా: మల్లిఖార్జున ఖర్గే

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** భారతీయ జనతాపార్టీ, ఆ పార్టీ భాగస్వాములకు ఉద్వాసన పలికేందుకు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నగారా మోగిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఎన్నికల కమిషన్ సోమవారం ప్రకటించగానే ఖర్గే సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించారు. అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రకటనతో బిజెపి, దాని భాగస్వామ్య పార్టీల ఫేర్‌వెల్‌కు నగారా మోగింది. చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, మిజోరాం ఓటర్ల ముందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి శక్తిసామర్థ్యాలతో వెళుతుంది. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి అనేవి కాంగ్రెస్ పార్టీ ఇచ్చే గ్యారంటీలు అని ఆ ట్వీట్‌లో ఖర్గే తెలిపారు. 2024 ఎన్నికల్లో దేశంలో భారీ మార్పునకు ప్రజలు స్వీకారం చుట్టబోతున్నారని, అయిదు రాష్ట్రాల్లోనూ బిజెపిని అధికారం నుంచి తొలగించనున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత సూర్జేవాలా మీడియాతో మాట్లాడుతూ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని 8.5 కోట్ల మంది ప్రజలు బిజెపిని ఇంటికి సాగనం పేందుకు సిద్ధంగా ఉన్నారని, శివరాజ్‌సింగ్ చౌహాన్ అలిసిపోయారని, రిటైర్డ్ కానున్నారని జోస్యం చెప్పారు. మధ్యప్రదేశ్‌లో 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 114 సీట్లు గెలుచుకుని కమల్‌నాథ్ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చింది. అయితే జ్యోతిరాదిత్యసింధియా, ఆయన విధేయులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఆ పార్టీ ప్రభుత్వం మైనారిటీలో పడింది. సింధియా, ఆయన విధేయులు బిజెపిలో చేరడంతో 2020లో అసెంబ్లీలో బలపరీక్షకు ముందే కమల్‌నాథ్ రాజీనామా చేశారు. దీంతో శివరాజ్‌సింగ్ చౌహాన్ సారథ్యంలో బిజెపి తిరిగి అధికారంలోకి వచ్చింది. 230 స్థానాల మధ్యప్రదేశ్ అసెంబ్లీకి నవంబర్ 17న ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. చత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ తిరిగి 2018 తరహాలో విజయం సాధించాలనే పట్టుదలతోఉంది. కాగా ఈశాన్య రాష్ట్రమైన మిజోరంలో నవంబర్ 7న, తెలంగాణలో నవంబర్ 30న ఎన్నికలు జరగనున్నాయి.





## తూర్పు గోదావరి, కాకినాడ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




# విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించుకోవాలి

## -జిల్లా కలక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**

విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించి, మన దేశ స్వాతంత్ర్య సమర యోధుల గొప్పదనాన్ని, వారి త్యాగాలను తెలుసు కోవ డానికి మేరీ మిట్టీ- మేరా దేశ్ కార్యక్రమం దోహదం చేస్తుందని జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా అన్నారు.ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మేరీ మిట్టీ- మేరా దేశ్ కార్యక్రమాన్ని సెప్టెంబరు 25వ తేదీ నుండి 29 వ తేదీ వరకు కాకినాడ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నిర్వహించి, 21 మండలాల నుండి మట్టిని సేకరించడం జరిగిందన్నారు .సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో 21 మండలాల నుండి సేకరించిన ఈ మట్టిని పవిత్ర కలశంలో నింపి జిల్లా విద్యాధికారి సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త, జోన్%--%2 రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.నాగమణి, ఎన్.సీ.సీ విద్యార్థుల చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికాశుక్లా మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాల నుంచి సేకరించిన పవిత్రమైన మట్టిని రాష్ట్ర స్థాయికి పంపిస్తామని, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సేకరించిన మట్టిని కలశంలో నింపి రాష్ట్ర మంత్రి ఢిల్లీకి తీసుకెళతారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అకడమిక్ మోనటరింగ్ అధికారి ఎమ్.వి.రామారెడ్డి, ఎన్.సీ.సీ విద్యార్థులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం పర్యటన విజయవంతం చేయండి

## -కమిషనర్ నాగనరసింహారావు

**కాకినాడ అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**

నిర్మాణం పూర్తి చేసుకున్న జగనన్న కాలనీలను ప్రారంభించేందుకు ఈ నెల 12న సామర్లకోట విచ్చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు ఆయా విభాగాల అధికారులు దృష్టి పెట్టాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు కోరారు. స్మార్ట్‌సిటీ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక అధికారులు, నోడల్ ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది, ఆర్పీలతో పర్యటనపై కమిషనర్ నాగ నరసింహారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 33లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చే ప్రక్రియ సుమారు నాలుగేళ్ళ క్రితం కాకినాడ జిల్లా నుంచే సీఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. కేటాయించిన స్థలాల్లో సకల సదుపాయాలు, మౌళిక వసతులతో వేగంగా ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఈ



క్రమంలో సామర్లకోట వద్ద నిర్మించిన జగనన్న కాలనీలను ఈ జిల్లా నుంచే ప్రారంభించేందుకు సీఎం ఇక్కడికి వస్తున్నారన్నారు.సామర్లకోటలో ఈ నెల 12 వ తేదీన సీఎం పాల్గొనే సభకు కాకినాడ ప్రాంత గృహ నిర్మాణ లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు కూడా పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని సూచించారు. ఆ మేరకు ఆయా విభాగాలు సీఎం సభను విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కమిషనర్ కోరారు. సమావేశంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్,, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, ఆర్పీలు, ఆయా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# నారా భువనేశ్వరికి పలువురు సంఘీభావం

## -సంఘీభావం తెలిపిన ముస్లింలు, మహిళలు

**రాజమండ్రి బ్యూరో అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**

నారా భువనేశ్వరిని పలువురు కలసి సోమవారం సంఘీభావం తెలిపారు. రాజమహేంద్రవరంలో విద్యానగర్ లో ఉంటున్న భువనేశ్వరిని రాజంపేట, కొవ్వూరు, రామచంద్రాపురంనకు చెందిన మహిళలు, రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గానికి చెందిన ముస్లింలు, స్కిల్ డెవలెప్మెంట్ కేంద్రాల్లో శిక్షణ తీసుకున్న పలువురు భువనేశ్వరిని కలిశారు. ముస్లింల ఆర్థికాభివృద్ధికి చంద్రబాబు ఎంతో కృషి చేశారని, రంజాన్ తోఫా, దుల్హాన్, దుకాన్ మకాన్ పథకాలతో పాటు హజ్ యాత్రలకు వెళ్లేందుకు చంద్రబాబు రాయితీలు కల్పించారని ముస్లింలు గుర్తు చేశారు. చంద్రబాబు త్వరలోనే బయటకు రావాలని వారు ఆకాంక్షించారు.



# ఆరోగ్య రక్షణ కోసం జగనన్న సురక్ష...

**అమలాపురం రూరల్, అక్టోబర్ 9, (ప్రభాతవార్త)**

: ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ఉపయోగపడుతుందని అమలాపురం మండల ఈఓపీఆర్డీ జి మల్లిఖార్జునరావు పేర్కొన్నారు. అమలాపురం రూరల్ మండలం రోళ్ళపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈఓపీఆర్డీ మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో ఐసీడీఎస్ అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్స్ చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



పోషక విలువలతో కూడిన ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు, వివిధ రకాల పప్పు ధాన్యాలు వంటివి ఆకర్షణగా నిలిచాయి. అంతేకాకుండా అంగన్వాడీ ద్వారా అందించే బాలామృతం పిండితో తయారు చేసిన రకరకాల పిండి వంటలు నోరూరించేలా కనిపించాయి. అదేవిధంగా ఈ శిబిరంలో అన్ని వైద్య శిబిరాల కన్నా కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్టా వైదేహి రామారావు, పంచాయితీ కార్యదర్శి రెడ్డి శిరీష, ఐసీడీఎస్ సూపర్వైజర్ అన్నపూర్ణ, డాక్టర్లు శాంతిలక్ష్మి, చరిష్మా, పేరూరు పీహెచ్సీ, సూపర్వైజర్ కామేశ్వరరావు, పంచాయితీ సిబ్బంది శ్రీను, రాజు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే సమస్యలపై.. రైల్వే అధికారులతో ఎం.పి.వంగా గీత

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**

జిల్లా లోని పలు రైల్వే స్టేషన్ లలో రైళ్ళు కు స్టాప్ ఇవ్వాలని పలు రైళ్లు పునరుద్ధరణ చేయాలని కాకినాడ పార్లమెంటు సభ్యులు వంగా గీతా విశ్వనాథ్ రైల్వే అధికారులను కోరారు.సింహాద్రి ఎక్స్ ప్రెస్, మెము ట్రెయిన్ ను వెంటనే పునరుద్ధరించాలని, గౌతమి ఎక్స్ ప్రెస్ కు మహిళల కోసం ప్రత్యేక జనరల్ భోగిని వెయ్యాలని,కాశీ కి కాకినాడ నుండీ ఎక్స్ ప్రెస్ ను ఇవ్వాలని కాకినాడ స్టేషన్లు పర్యవేక్షణ కోసం వచ్చిన దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ శ్రీ నాగ్య ను కలసి స్టేషన్లు అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యంగా రైల్వే ట్రాక్ పనులు వలన చాలా రైళ్ళు నిలుపుదల చేశారని వివరించారు. సుమారు రెండు నెలలు గా ప్రయాణికులు ముఖ్యంగా పేదవారు ఛాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.డిఆర్.ఎమ్ పాటిల్ కు పరిస్థితి వివరించగా కాకినాడ - విశాఖపట్నం పాస్ట్ పాసింజర్ ను గత నెల నుండి నడుపుతున్నారని. ఇందుకు రైల్వే అధికారులు కు ప్రయాణికులు తరుపున ధన్యవాదాలు తెలిపారు .రత్నాచల్ ఎక్స్ ప్రెస్, జన్మభూమి ఎక్స్ ప్రెస్ స్ లు పిఠాపురంలో స్టాపు ఇవ్వాలని, తుని లో రైల్వే స్టేషన్ లో.ఎల్.టి.టి, స్వర్ణ జయంతి ఎక్స్ ప్రెస్ రైళ్ళు ఆగే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ముఖ్యంగా ట్రెయిన్ నెంబర్.18311 సంబల్ పూర్ నుండి వారణాసి ఎక్స్ ప్రెస్ ట్రెయిన్ త్వరలో విశాఖ పట్నం నుంచి నడిపేందుకు రైల్వేశాఖ నిర్ణయించింది,ఈ రైలు ను కాకినాడ నుంచి వారణాసి కి వెళ్ళే విధంగా నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఎంపి గీత కోరారు.



# స్పందన అర్జీలకు సంతృప్తికర పరిష్కారాలు అందించాలి

## -అధికారులకు కలెక్టర్ ఆదేశం

**కాకినాడ అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**

జగనన్నకు చెబుదాం-స్పందన కార్య క్రమంలో అందిన అర్జీలకు సంతృప్తి కరమైన పరిష్కారాలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లా అధికారులను ఆదే శించారు.సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్లా.. డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డిబీ సివిల్ సప్లయ్ డీఎం డీ.పుష్పమణి, కెఎస్ఈజెడ్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె. మనోరమలతో కలిసి హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను సావధానంగా విని అర్జీలను సత్వరం పరిష్కారించవలసిందిగా ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ కృతికా శుక్లా సూచిస్తూ ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-504 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని సత్వరమే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇవ్వాలన్నారు. ఒకే అంశంపై మళ్ళీ మళ్ళీ అర్జీలు నమోదు కాకుండా అధికారులు దృష్టి పెట్టాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.తొలుత గౌరవ రాష్ట్ర



ముఖ్యమంత్రి సామర్లకోట పర్యటన ఈ నెల 12న ఖరారైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా.. డీఆర్వో కె శ్రీధర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. సామర్లకోట ఈటీసీ జగనన్న కాలనీలో గృహ నిర్మాణ పనులు, హెలిప్యాడ్, ఫైలాన్, పార్క్, బసు, ఆటోలు పార్కింగ్, రోడ్ షో, స్టాల్స్, ఫోటో ప్రదర్శన స్పందన వాలంటరీల ద్వారా అర్జీల స్వీకరణ, లబ్ధిదారుల తరలింపు వంటి అంశాలకు సంబంధించి ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఈ మేరకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.

# తైక్వాండో పోటీలలో పథకాలు సాధించిన అంబాజీపేట క్రీడాకారులు..

**అంబాజీపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త..**

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్థాయిలో జరిగిన తైక్వాండో పోటీలలో అంబాజీపేటక్రీడాకారులు ప్రతిభ కనబర్చి 12 గోల్డ్, 7 సిల్వర్లు, 6 బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు అంబాజీపేట తైక్వాండో సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు తెలి పారు. స్థానిక జెడ్పీ హైస్కూల్లో పథకాలు సాధించిన తైక్వాండో క్రీడాకారులను సోమ వారం పలువురు అభినందించారు. ఈ నెల 8న కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో 29వ ఇంటర్ క్లబ్ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయన్నారు. సబ్ జూనియర్ కేటిగిరిలో డి.జెస్సీలేఖణ, కె. ఆస్య, కె. లాస్యాఆద్విక, జి.లాహితితేజ, ఎం. మౌనికలు గోల్డ్, డి.గిరిజ, ఎన్.కావ్య, సీహెచ్ఎన్. చిన్న సిల్వర్, వి.దినేష్, ఇ.బంగారయ్య, బి.హేమహితిక్ బ్రాంజ్ మెడల్స్ సాధిచారన్నారు. కెడిట్ విభాగంలోకె.వి.హర్షిణి, గీతాంజలి, ఆర్.హెచ్. మూర్తిలు గోల్డ్, పి.ఎల్.శరణ్య, పి.చరణ్య శ్రీసిల్వర్, ఆర్.దివ్య, జి.హృదయ తేజలు బ్రాంజ్ మెడల్స్, జూనియర్ విభాగం లోడి.వి.రాఘవేంద్ర గోల్డ్, మణికంఠ సిల్వర్, సీనియర్ వి భాగంలో పితాని భార్గవి శ్రీకళ,కె.వైష్ణవిలు గోల్డ్ మెడల్స్ సాధించారన్నారు. గోల్డ్ మెడల్స్ సాధించిన క్రీడాకారులువచ్చే నెల కడపలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మెడల్స్సాధించిన క్రీడాకారులను హెచ్ఎం కడలి సాయిరామ్, పీడీ కె.ఆదిలక్ష్మి, తైక్వాండో కోచ్ లు, ఉపాధ్యాయులు అభినందించారు.



# ఈతకోటలో మెగా డైరెక్టర్ వివి వినాయక్ జన్మదిన వేడుకలు

**- సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు**

**రావులపాలెం, అక్టోబర్ 9, (ప్రభాతవార్త) :**

మెగా డైరెక్టర్ వి.వి.వినాయక్ జన్మదిన వేడుకలను సోమవారం రావులపాలెం మండలం ఈతకోటలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. వి.వివినాయక్ సేవా యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ వీధిలోని రామాలయం వద్ద సంస్థ సభ్యులు గంధ్రోతు వీరగోవిందరావు, గంధ్రోతు దుర్గాసురేష్ ,గంధ్రోతు దుర్గాదేవిలు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక శివాలయం, రామాలయాలతో పాటు పలు ఆలయాల్లో దర్శకుడు వినాయక్ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బలక్ష్మి. చిన్నారులు వినాయక్ కి బర్తడ్ విషెస్ తెలియజేసారు. అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు యర్రంశెట్టి నాగేశ్వరరావు(బుజ్జి) చేతులు మీదుగా కేక్ కట్ చేసి పారిశుద్ధ్య కార్మికులకు, పేదలకు దుప్పట్లు, బ్రెడ్ ప్యాకెట్లు, చిన్నారులకు స్వీట్లు, చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ హీరోగా ఆది చిత్రంతో దర్శకుడిగా తన సినీ జీవితాన్ని ప్రారంభించిన మెగా డైరెక్టర్ వి.వి.వినాయక్ తదుపరి బాలకృష్ణతో చెన్నకేశవరెడ్డి, యువ నటుడు నితిన్ తో దిల్, మెగాస్టార్ చిరంజీవితో ఠాగూర్, ఖైదీ నెంబర్150, ఎన్టీఆర్ తో సాంబ, అదుర్స్, అల్లు అర్జున్ తో బన్నీ, బద్రీనాథ్, విక్టరీ వెంకటేష్ తో లక్ష్మీ, రవితేజతో కృష్ణ, ప్రభాస్ తో యోగి, రామ్ చరణ్ తో నాయక్, నిర్మాత బెల్లంకొండ సురేష్ తనయుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా అల్లుడు శ్రీను, సాయి ధరమ్ తేజ్ హీరోగా ఇంటిలిజెంట్ వంటి సినిమాలతో పాటు హిందీ ఛత్రపతి సినిమాకు దర్శకత్వం వహించి అద్భుతమైన విజయాల్ని సొంతం చేసుకుని ఘనత సాధించారన్నారు. ఆయన అభిమానులు క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో వినాయక్ మరెన్నో మంచి చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించాలని, సినీ రంగంలోనే కాకుండా ఆయన ఏ రంగంలోకి అడుగు పెట్టిన విజయవంతంగా ప్రయాణించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో బిక్కిన శ్రీనివాస్, గంధ్రోతు వీరన్నకాపు, మోటూరి మహేంద్ర, గంధ్రోతు శ్రీనివాస్, రాచకొండ రాముడు, చెల్లుబోయిన జయప్రకాష్, ఎంపీపీ స్కూల్ మాజీ చైర్మన్ గంధ్రోతు సూర్య భాస్కర్ రావు, ఏరుబండి ప్రసాద్, గంధ్రోతు దుర్గాప్రసాద్, గ్రామపెద్దలు యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# జక్కంపూడి వర్దంతికి ఘన నివాళులు

**అమలాపురం టౌన్, అక్టోబరు 09 ప్రభాతవార్త.**



దివంగత మంత్రివర్యులు జక్కంపూడి రామ్మోహన్ రావు వర్దంతి సందర్భం గా సోమవారం స్టానిక నల్లవంతెన వద్ద ఎన్టిఆర్ మార్గ్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఏపి రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్, పట్టణ నాయకులు మద్దింశెట్టి ప్రసాద్, కల్వకోలను ఉమ, నవుంద్రు రమేష్, దాసం రాంబాబు, సుంకరస్వామి రాజబాబు, సలాది గుప్తేశ్వరావు, మామిడిపల్లి రాము, కోటిపల్లి బాపన్న, జక్కంపూడి సత్యనారాయణ, పెచ్చెటినాని, కంచుస్దంభం చిన్న, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# స్పందనలో అధికారులు...

**అమలాపురం రూరల్, అక్టోబర్ 9, (ప్రభాతవార్త):**

అమలాపురం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనకు అధికారులు హాజరయ్యారు. కానీ కూతవేట దూరంలో గల జిల్లా కలెక్టరేట్ లో జరిగే జిల్లాస్థాయి స్పందనకు అర్జీదారులు జారుకుంటున్నారు. దాంతో మండల స్థాయిలో జరిగే స్పందనకు హాజరైన అధికారులు ఒకవైపు వీసీ వీక్షిస్తూ మరోవైపు అర్జీదారుల రాక కోసం ఎదురుచూసారు. ఈ స్పందనలో తహశీల్దార్ పరమట శ్రీ పల్లవి, మండల విద్యాశాఖ అధికారి జి సూర్య ప్రకాశం, ఏవో కె ధర్మప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చినబాబు, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



# దైవీశక్తుల అనుగ్రహం వర్షించే మహాలయ పక్షం

**అమలాపురం,అక్టోబరు9,ప్రభాతవార్త.**



సూక్ష్మ లోకాలలోని దైవీశక్తుల అనుగ్రహం వర్షించే సమయం మహాలయం. మహాలయ పక్షంలో మనం చేసే శ్రాద్ధకర్మలు, దానధర్మాలు మరణించిన వారికే కాదు మనకు మనం మేలు చేసుకునే, భవిష్య జన్మలకు దారిచూపే మహిమాన్వి తమైన పుణ్యతిథులని పోతురాజు రామ కృష్ణ తెలిపారు. షోడశరాత్రి పితృ దేవతా పూజామహోత్సవాల లో భాగంగా కాకధ్వజాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా దివ్యశక్తుల సహకారం దివంగతులకే కాదు, మనకు కూడా అందే మహిమాన్విత సమయ మని, మహాలయపక్షాలు అశుభ కర్మలు కానేకాదన్నారు. అత్యంత పవిత్రమైన శుభకర్మలు, సత్కర్మలని,మరి దేనితోని పోల్చలేని మహా పర్వదినాలని, ఇదిపితృ దేవతల ఉత్సవమన్నారు. పితృదేవతలు కరుణించి, పితృలకు మోక్షమునొసగే మహోత్సవ మని ఆయన అన్నాడు. అశుభ కార్యమనే దురభిప్రాయం తొలగి, అత్యంత శుభప్రదమైన సత్కర్మనే సదభిప్రాయం కల్పించాలనే ఈ చిరు ప్రయత్నమని రామకృష్ణారావు వివరించారు. ఈ కార్యక్రమంలో అందరూ సామూహికంగా పాల్గొనవలసిన పూజామహోత్సవమని నిర్వాహకులు తెలిపారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష... ప్రజలకు రక్ష.

**మామిడికుదురు. అక్టోబర్09 ప్రభాతవార్త.**



జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్ష అని లూటుకుర్రు సర్పంచ్, మండల సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు పేర్కొన్నారు. లూటుకుర్రు ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని తాతకాపు ప్రారంభించారు. ఈ శిబిరంలో వందలాది మంది వైద్య పరీక్షలు, చేయించుకున్నారు. మందులను కూడా ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నామన వెంకటేశ్వరరావు,ఎంపిడిఓ కె.వెంకటేశ్వరరావు,కుసుమ శ్రీధర్, వైద్యురాలు స్పందన, పంచాయతీ కార్యదర్శి డి.సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# జక్కంపూడి సేవలు మరువలేనివి.

**మామిడికుదురు. అక్టోబర్09 ప్రభాతవార్త.**



మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన రావు సేవలు మరువలేనివని సర్పంచ్ గెద్దం మంగాలక్ష్మి,ఎంపీటీసీ బొంతు నీలిమ పేర్కొన్నారు. సోమవారం అప్పనపల్లి లో వైసీపీ నాయకుడు తులా గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన జక్కంపూడి రామ్మోహన రావు 12వ.వర్ధంతిని స్థానిక రామాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు జక్కంపూడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిచ్చుక చిన్న, కంకిపాటి వెంకటేశ్వరరావు, మేడేపల్లి చిన్న,తులా బ్రహ్మానందం,కంకిపాటి హిమవంతరావు,బొంతు చందు,తులా ఏసునాయుడు,నుదురుమాటి సత్య మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో లో షణ్ముఖ్ దేవీనాథ్ ప్రతిభ

**గండేపల్లి అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**

గండేపల్లి సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న తొగరు శ్రీనివాస్ కుమారుడు చి. షణ్ముఖ్ దేవీనాథ్ కాకినాడ శ్రీనగర్ లో గల ఆదిత్య పబ్లిక్ స్కూల్ నందు 5వ తరగతి చదువుతున్నాడు. కాకినాడ లో నిర్వహించిన 29వ ఇంటర్ క్లబ్ తై క్వాండో ఛాంపియన్ షిప్ 2023 లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించినట్లు తైక్వాండో జిల్లా సంఘ కార్యదర్శి బి. అర్జున్ రావు తెలియజేసారు. చి. షణ్ముఖ్ దేవీనాథ్ పతకం సాధించిన విషయం తెలుసుకున్న ఆదిత్య క్యాంపస్ డైరెక్టర్ డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి షణ్ముఖ్ ను అభినందించారు. పిల్లలకు చదువుతో పాటు వారికి గల ఆసక్తిని గమనించి ఆయా రంగాలలో ప్రోత్సహించడం ఎంతో అవసరం అని అన్నారు. శ్రీనివాస్ తమ కుమారుడు షణ్ముఖ్ ను ఈ విధంగా ప్రోత్సహించడం అభినందనీయం అని ప్రతి ఒక్కరూ తమ తమ పిల్లలతో సన్నిహితంగా మెలగుచూ వారిలో గల ప్రతిభను గుర్తించి ఆయా విభాగాలలో తగిన విధంగా ప్రోత్సహిస్తే తప్పక మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అని థైక్వాండో లాంటి క్రీడలు శారీరక దృఢత్వానికి కాకుండా ఆత్మరక్షణకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఉమ్మడి జిల్లా సబ్ జూనియర్ స్థాయి 50 కిలోల విభాగంలో తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరచిన షణ్ముఖ్ దేవీ నాథ్ ను తండ్రి శ్రీనివాస్ ను డీన్ లు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ లు, గ్రంథాలయ అధికారి కె.అశోక్ కుమార్, జాతీయ పర్యావరణ మిత్ర టి. గంగాధర్, ఆదిత్య సిబ్బంది అభినందించారు.



# సాధించాలనే తపన శిఖరాలను చేర్చుతుంది...

## ఫ్యాషన్ రంగంలో రాణిస్తున్న తల్లి కూతుర్లు

**గోకవరం, అక్టోబర్ 9 ప్రభాత వార్త**



గోకవరం.పట్టుదల కృషి ఉంటే సాధించలేనిది ఉండదు..సాధించాలనే తపన శిఖరాలను చేర్చుతుంది... సమస్యలు అడ్డు వస్తున్నాయని వెనకడుగు వేయకుండా ముందుకు వెళ్తే అద్భుతమైన విజయాలు దక్కుతాయి... ఇటువంటి వాటికి ప్రత్యేక ఉదాహరణ మామిడన్న కుటుంబం... ఈ కుటుంబానికి చెందిన తల్లీ కూతుర్లు ఫ్యాషన్ రంగంలో ప్రతిభ చూపిస్తున్నారు... గోకవరం గ్రామానికి చెందిన మామిడన్న గాయత్రీ శ్రీదర్ ఇటీవల ఢిల్లీలో జరిగిన మిస్టర్స్ ఇండియా అవార్డ్ గెలుచు కున్నారు. వివిధ రాష్ట్రాల నుండి ఎంతోమంది పోటీల్లో పాల్గొన్నారు. ఆంధ్రా నుండి గాయత్రి పాల్గొని విజేతగా నిలిచారు. దీనికి నెల రోజుల ముందు వీరి పిల్లలు ధర్మ సేన, దేవ సేన ఫ్యాషన్ రంగంలో అవార్డులు అందు కున్నారు. వీరిద్దరూ మిస్ టీన్ అవార్డులు కైవసం చేసుకున్నారు.. మళ్ళీ తల్లీ కూతుర్లు ఒకే ఫ్యాషన్ షోలో హాజరైనప్పుడు వీరిని చూసి అందరు ఆశ్చర్య పోయారు. వీరిని అక్కా చెల్లెళ్ళు అనుకున్నారని కుటుంబ పెద్ద ప్రొఫెసర్ శ్రీధర్ చెప్పారు. ఫ్యాషన్ షోలో వీరిని అందరికి పరిచయం చేసినప్పుడు అక్కడ వారు ఆశ్చర్యానికి లోనయ్యారని అన్నారు. ప్రస్తుతం వీరంతా రాష్ట్ర స్థాయిలో ఫ్యాషన్ రంగంలో ప్రతిభ చూపిస్తుండగ, నేషనల్ స్థాయిలో పోటీలకు సిద్దం అవుతున్నామని చెప్పారు.

# కటకటాల వెనక ఉక్కు సంకల్పం..

## ఉప్పెనలో కొట్టుకుపోనున్న వైసీపీ ప్రభుత్వం..

## రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నియోజకవర్గ టిడిపి శ్రేణులు..

**పి.గన్నవరం (అంబాజీపేట), అక్టోబర్ 9, ప్రభాతవార్త..**

కటకటాల వెనుక తీసుకున్న ఉక్కు సంకల్పం ఉప్పెనగా మారి జనసంద్రంలో వైసిపి ప్రభుత్వం కొట్టుకుపోనుందనిటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, నియోజకవర్గ కో-కన్వీనర్ నామన రాంబాబులు అన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పి. గన్నవరంలో సుదా సూర్య ప్రకాశరావు షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో గత 30 రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షా శిబిరంలో సోమవారం జరిగిన దీక్షలో పి.గన్నవరం నియోజకవర్గం టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సంపద సృష్టించడం చేతకాని వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, వైసీపీ ప్రభుత్వ పాలనా తప్పిదాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను అక్రమ కేసులతో భయపెట్టాలని చూస్తోందని ఆరోపించారు. దానిలో భాగంగానే టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా వైసిపి ప్రభుత్వం అరెస్టు చేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు, కుట్రలు పన్నినా తెలుగుదేశం పార్టీని, చంద్రబాబుని ఏమీ చేయలేదన్నారు. నీతి పై అవినీతి దాడి చేస్తుందని, అబద్దాలతో నిజాన్ని ఎల్లకాలం దాచిపెట్టలేరని, సముద్ర గర్భంలో పుట్టిన సునామీలా నిజం పైకి తన్నుకొస్తుందన్నారు. చంద్రబాబు బెయిల్ పై బయటకు వచ్చేవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని నాథ్ బాబు, రాంబాబులు తెలిపారు. అంతకుముందు నియోజకవర్గ టిడిపి శ్రేణులు దీక్షా శిబిరంలో జైలు వాతావరణాన్ని సృష్టించి, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కటకటాల వెనుక కూర్చుని నిరసన వ్యక్తం చేస్తూ వైసిపి ప్రభుత్వానికి, సీఎంకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం, అయినవిల్లి, మామిడికుదురు మండలాల టిడిపి అధ్యక్షులు తోలేటి సత్తిబాబు, చిట్టూరి శ్రీనివాస్, మొల్లేటి శ్రీనివాస్, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టపర్తి రామకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ,సర్పంచి బొండాడ నాగమణి, పడాల వెంకటేశ్వరరావు, సంసాని పెద్దిరాజు, సూదా బాబ్జి,మందపాటి కిరణ్ కుమార్, జాలెం సుబ్బారావు, సయ్యపురాజు సత్తిబాబురాజు, దువ్వూరి సురేష్,అయ్యగారి సూరిబాబు, సేరు శ్రీను, గోగి రమేష్, పబ్బినీడి రాంబాబు, గూడాల ఫణి, దొమ్మేటి శ్యామ్, యాంద్ర శ్రీను, సాధనాల శ్రీనివాసరావు, కుంపట్ల నాయుడు, మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అప్కాస్ డైరెక్టర్ శ్రీధర్ పుట్టినరోజు వేడుకలు.

**రావులపాలెం, అక్టోబరు 09 (ప్రభాతవార్త) :**

అంబేద్కర్ కోనసీమ జిల్లా వైస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, రాష్ట్ర కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్ డైరెక్టర్ కప్పల శ్రీధర్ జన్మదిన వేడుకలు రావులపాలెంలో ఆయన స్వగృహం వద్ద పార్టీ కార్యకర్తలు, అభిమానులు మధ్య ఘనంగా జరిగాయి. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, ఆముడా ఛైర్మెన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, ఆత్రేయపురం జడ్పీటిసి బోనం సాయిబాబు, ఆత్రేయపురం ఎంపీపీ కుండా అన్నపూర్ణ, పలువురు ఎంపీటీసీ లు, గ్రామ సర్పంచ్ లు, అధికారులు శ్రీధర్ కు శుభాకాంక్షలు తెలిపారు. రావులపాలెంలో ఆయన కార్యాలయం వద్ద జరిగిన వేడుకలో మాజీ జిల్లా జడ్పి ప్రతిపక్ష నేత సాకా ప్రసన్న కుమార్ హజరై కేక్ కట్ చేసి, దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ అంబెద్కర్ ఆశయ సాధన కొరకు, జాతి ప్రయోజనాల కోసం ఆపదసమయం లో పార్టీ లకు అతీతంగా ఆదుకునే వ్యక్తి శ్రీధర్ అని కొనియాడారు.



# ఆదిత్య పెట్రోలియం టెక్నాలజీ శిక్షణ

**గండేపల్లి అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**

ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో పెట్రోలియం టెక్నాలజీ విభాగం "ఏ డబ్ల్యు ఎస్ క్లౌడ్ కంప్యూటింగ్ " అనే అంశం పై శిక్షణ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. శ్రీని వాసరెడ్డి తెలిపారు. ఈ శిక్షణా తరగతులలో పెట్రోలియం రంగంలో వినియోగించే ఏ డబ్ల్యు ఎస్ అప్లికేషన్ వినియోగించే పద్ధతి వివరించి, వాటి అప్లికేషన్ డిజైన్ చేయించారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ కు చెందిన జుత్తుక లోవబాబు శిక్షణ అధిపతిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ డా. జి. సురేష్, డీన్ అసోసియేట్ ప్రొఫెసర్ వి. సత్య నారాయణ , పెట్రోలియం విభాగం అధిపతి డా. ఆర్. గిరి ప్రసాద్, డా. టి. అనిల్ కుమార్ కో-ఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వి. వి శ్రీమన్నారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సిహెచ్ చిన సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.



# ఎంపిపి నాగబాబు ను పరామర్శ

**జగ్గంపేట/గండేపల్లి అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**

జగ్గంపేట ఎంపీపీ నాగబాబు, సాయిబాబు శ్రీను బాబు లను సోమవారం పలువురు పరామర్శించారు. ఇటీవల నాగబాబు తండ్రి మృతి చెందడంతో జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర శ్రీదేవి, ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,కోర్పు లచ్చయ్య దొర, భూపాలపట్నం ప్రసాద్, రావుల గణేష్,మండల యుటిఎఫ్ ఉపాధ్యాయులు, పలువురు అధికారులు, వివిధ పార్టీల నాయకులు కలిసి పరామర్శించారు.



# వేమగిరి రిలే నిరాహార దీక్ష శిబిరంలో పాల్గొన్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి.

## -సంఘీభావం తెలిపిన కందుల దుర్గేష్.

**కడియం, అక్టోబర్ 9 ప్రభాతవార్త:-**

ప్రతి క్షణం ప్రజల సంక్షేమం కోసమే ఆలోచించిన వ్యక్తి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. కడియం మండలం వేమగిరిలో టిడిపి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో, చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం దీక్షా కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి హాజరైన గోరంట్ల మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఓటర్లు చంద్రబాబు వెనుక నిలబడ్డారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీకి గుణపాఠం చెబుతారన్నారు. ఈ దీక్షను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన దక్షత విజనరీ కలిగి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపించిన చంద్రబాబును కక్ష పూరితంగా అక్రమ అరెస్టు చేయడాన్ని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు, దేశంలోని పలు రాజకీయ పార్టీలు ఖండిస్తున్నాయన్నారు. వైసిపి ప్రభుత్వ కుట్రపూరిత చర్యలు ఎదుర్కోవడానికి టీడీపీ, జనసేన ఉమ్మడి పోరాటం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కడియం మండలం తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురామ్ (నాని), టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, సిహెచ్ శ్రీనివాస్, తెలుగు రైతు కార్యదర్శి అన్నందేవుల చంటి, మత్చేటి ప్రసాద్, కాశీ నవీన్, వేమగిరి జనసేన, టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి శెట్టి రాజేష్, గుత్తుల ముత్యం, ప్రత్తిపాటి రామారావు చౌదరి, పితాని శివరామకృష్ణ, వాసంశెట్టి నాగబాబు, గుత్తుల శేషగిరి, కాంధ్రేగుల సత్తిబాబు, అప్పారి అన్నవరం, అల్లంపల్లి సురేష్, జంగా వినోద్, వాసంశెట్టి బాలాజీ, యనమదుల రాజు,గోరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# పలువురును పరామర్శించిన బత్తుల వెంకటలక్ష్మి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**

కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో పలు కుటుంబాలను జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించారు. జనసేన పార్టీన సీనియర్ నాయకులు శీలంశెట్టి వీర్రాజు తండ్రి వెంకట్రావు మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. సూరిశెట్టి వెంకట్రావు కుమారుడు రమేష్ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తన్నీరు తాతాజీ, దొడ్డి అప్పలరాజు, మద్దాల గంగాధర్, త్రినాథ్,జనసైనికులు పాల్గొన్నారు.



# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అమ్మవారు ఆలయంలో మౌన దీక్ష

**శంకవరం అక్టోబర్ 9 ప్రభాత వార్త**

స్కిల్ డెవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మౌన దీక్ష చేపట్టారు. మండలంలోని కొత్త పెరుమళ్ళపురం గ్రామంలో కాకినాడ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు యనమల శివరామకృష్ణ ఆధ్వర్యంలో దుర్గా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు అనంతరం స్థానిక నాయకులతో కలిసి. మౌన దీక్ష నిర్వహించారు . ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ అన్ని వర్గాలవారు అధినేతకు మద్దతు తెలియజేస్తున్నారన్నారు. సాధారణంగా ఎవరినైనా అరెస్టు చేసి జైలుకు పంపితే వారి అవినీతి మరింత బయట పడుతుందన్నారు. కానీ చంద్రబాబు విషయంలో ఆయన విజన్, అభివృద్ధి బయటపడి రాష్ట్ర, దేశ విదేశాల నుండి మద్దతు పెరిగి నిరసనల వెల్లువెత్తుతున్నాయని, అదీ చంద్రబాబు గొప్పదనమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిటీ కార్య నిర్వాహక కార్యదర్శి పేకేటి హరికృష్ణ, మండల మాజీ వైస్ ఎంపీపీ కాలిబోయిన చంద్రరావు, పెరుమాళ్ళపురం గ్రామ టీడీపీ అధ్యక్షులు కొయ్యా మల్లేష్, బుచ్చియ్యపేట సింహాచలం, కాకినాడ జిల్లా తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చొక్కా మహంకాళి, యాదల సుబ్బారావు, తాటిపర్తి చంటిబాబు, తుని నియోజకవర్గ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ జక్కాన రాము నాయుడు,తోట బాబురావు,కొయ్య బాబురావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...




# శ్రీదేవి ఉత్సవాలకు కలక్టర్ కు ఆహ్వానం

**అమలాపురం టౌన్, అక్టోబరు 09 ప్రభాతవార్త**

శ్రీదేవి ఉత్సవ కమిటీ 44 వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను ఉత్సవ కమిటి సభ్యులు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కు కలెక్టరేట్ వద్ద అందచేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు గంగాబత్తుల బుజ్జి, మామిడిపల్లి రాంబాబు, వెలిగట్ల జగదీష్, గంగాబత్తుల వెంకన్న తదితరులు. ఈ సందర్భంగా కలెక్టర్ శుక్లా మాట్లాడుతూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సేవా రంగాలలో శ్రీదేవి ఉత్సవ కమిటీ సేవలు అభినందనీయమని అన్నారు.



# కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి

**గోకవరం అక్టోబర్ 9ప్రభాత వార్త**

గోకవరంలో సోమవారం కుక్క దాడి చేసిన ఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి గోకవరం చెందిన మహిపాల్ తాతీలు కరెంట్ ఆఫీస్ కి వెళ్లి బిల్లు కట్టి తిరిగి వస్తుండగా కుక్క దాడి చేయడం జరిగింది. మొఖంపై కళ్ళు వద్ద తీవ్రంగా గాయపరచడంతో ఉటా ఉటున ప్రభుత్వ ఆసుపత్రికి 108 లో తరలించారు గాయాలు తీవ్రంగా ఉండటంతో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వైద్య అధికారులు అన్నారు



# రాయుడుపాలెం లో పట్టపగలు ఇంట్లో చోరీ...

## :రూ. 11 లక్షల నగదు, 30 తులాల బంగారం దోపిడి

**కాకినాడ రూరల్ , అక్టోబర్ 9(ప్రభాత వార్త):**



రూరల్ మండలం రాయుడుపాలెంసచివాలయం 4 భవాని నగర్ వద్ద ఒక ఇంట్లో పట్ట పగలు ఇంట్లో దొంగలు చొరబడి సుమారు 11 లక్షల నగదు 30 తులాల బంగారం చోరీ జరిగిందని పోలీసు ఉన్నతాధికారులు ధ్రువీకరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లా కు చెందిన గంటలా రోజా, శ్యామలరావు గత 15 సంవత్సరాలుగా కాకినాడ వలస వచ్చి గత రెండు సంవత్సరాలుగా రాయుడు పాలెం భవాని నగర్ లో అద్దెకు నివసిస్తున్నారు. రొయ్య పిల్లల విక్రయ వ్యాపారం చేసే శ్యామలరావు దంపతులు సోమవారం ఉదయం 11 గంటలకు సామర్లకోట భేమేశ్వర స్వామీ ఆలయానికి వెళ్ళి తిరిగి మధ్యాహ్నం రెండు గంటలకు వచ్చే సరికి ఇంటి ప్రధాన గుమ్మం తాళం బద్దలు కొట్టి తలుపులు తెరచి ఉండటంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న డి.ఎస్.పి మురళి ధర రెడ్డి, క్రైం డి.ఎస్.పి రాంబాబు దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించారు. పోలీసు జాగిలాలతో , క్లూస్ టీమ్ తో వేలిముద్రలు సేకరణ, ఆధారాలు సేకరించామని తెలిపారు. చోరీ సంఘటన తెలిసిన వెంటనే హుటా హుటిన సంఘటన స్థలానికి సర్పవరం సి. ఐ ఆకుల మురళీకృష్ణ చేరుకున్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి చోరికి పాల్పడిన వారినీ గుర్తించి త్వరిత గతిన కేసు ను పరిష్కరిస్తామని డీఎస్పీ మురళీకృష్ణారెడ్డివెల్లడించారు.

# మార్కెట్ వేలంపాటి వద్దు చిరు వ్యాపారులు పొట్ట కొట్టదు

## సంత మార్కెట్ వ్యాపారస్తులు ఆవేదన

## ఇష్టానుసారంగా చేస్తున్న అధికారులు

## మా బ్రతుకుల మీద కొట్టకండి

**గోకవరం,అక్టోబర్ 9ప్రభాత వార్త**

గోకవరం కొన్ని సంవత్సరాలుగా తాతల ముత్తాతలు నాటి నుండి దుకాణాలను చేసుకుంటున్న కుటుంబాన్ని పోషించుకుంటూ ఉండేవాళ్ళం వర్షం పడిందంటే షెడ్యూలు వర్షపు నీటితో నిండిపోయాయి దేవుడికి దండం పెట్టుకుంటూ వ్యాపారం చేసేవాళ్లం దేవుడు మా బాధలు కనికరించి ప్రభుత్వ రూపంలో అధికారులు వచ్చి ఈ పాత షెడ్లు తీసి కొత్త షెడ్లు వేయించడానికి ప్రభుత్వం ఆమోదించిందని అధికారులు చెప్పగానే చిరు వ్యాపారస్తులు చాలా సంతోషపడ్డారు ఆ సంతోషం మళ్లీ మాకు భారం అయింది షెడ్లు నిర్మించి స్లాప్ వేయడానికి ఒక్కొక్క వ్యాపారస్తులకి రెండు లక్షల కట్టాలని అధికారులు తెలియజేశారు. దీనితో వ్యాపారస్తులు రెండు లక్షలు కట్టాలంటే లబోదిబోమంటున్నారు, ప్రతి సోమవారం గోకవరంలో జరిగే సొంత మార్కెట్ కు పలు చుట్టుపక్కల గ్రామాల నుంచి ఎంతోమంది వ్యాపారస్తులు గోకవరంలో నివసిస్తున్న స్థానికులు జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ బ్రతుకుతెరువును కొనసాగిస్తున్నారు. మూడు సంవత్సరాలు కరోనా సమయంలో కూడా సంత మార్కెట్లో ఆర్సీలు కట్టామని అన్నారు. ఇప్పుడు నూతనంగా షెడ్లు నిర్మించి స్లాబ్ లు వేయడానికి ఒక్కొక్క వ్యాపారస్తుడిని రెండు లక్షల రూపాయలు ఇమ్మని అధికారులు అడుగుతున్నారని వ్యాపారస్తులు అంటున్నారు. ఉల్లిపాయలు పాత బట్టలు చాపలు అమ్ముకుంటే మిగిలేవి 500 అని చెప్పారు. రెండు లక్షలు అంటే మేము ఎక్కడ నుంచి తీసుకువచ్చి కట్టాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ మీరు డబ్బులు ఇవ్వకపోతే వేలం పెట్టి వేరే ఒకళ్ళకు షాపులు ఇవ్వడం జరుగుతుందని అధికారులు కచ్చితంగా చెప్పారు. అంత డబ్బు కట్టలేమని

ఎన్నో సంవత్సరాలగా సంత మీద బతుకుతున్న మా బ్రతుకులు రోడ్డుపాలు చేయొద్దని సోమవారం ఆందోళన చేపట్టారు. మా వ్యాపారస్తులకు ఇక్కడ న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్తామని చిరు వ్యాపారస్తులు అన్నారు,




# జక్కంపూడికి ఘననివాళులు...

**కడియం అక్టోబర్ 10 ప్రభాతవార్త:-**

మాజీమంత్రి జక్కంపూడి రామ్మోహనరావు 12 వ వర్ధంతి సందర్భంగా కడియపులంక దోసాలమ్మ కాలనీ లో గల జక్కంపూడి విగ్రహానికి , మండల వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ యాలి గోపాలం ఆధ్యర్యంలో ఘనంగానివాళు లర్పించారు .విగ్రహానికి పూలమాలలు వేసి జక్కంపూడి ఈ ప్రాంతానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు .ఈ కార్యక్రమంలో యాలి బేబీ , రంపం వెంకటేశ్వరావు , పంతం నాగేశ్వరరావు , బుడ్డిగ పండు , రెడ్డి శ్రీను , కర్రి అర్జున్ , చింతల నూకవేణీ , కడలి సాయి , నారాయుడు , నాగరాజు తదితరులు పాల్గొన్నారు .



# ఎగ్జిభిషన్ ప్రారంభించిన కౌన్సిలర్ దుర్గాభాయ్

**అమలాపురం టౌన్, అక్టోబరు 09 ప్రభాతవార్త.**

అమలాపురం గాంధీనగర్ లో ఏర్పాటు చేసిన నూతన ఎగ్జిబిషన్ ను కౌన్సిలర్ దుర్గా భాయి సోమవారం రాత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం మాజీ చైర్మన్ కర్రి రాఘవ తదితరులు పాల్గొన్నారు. అమలాపురం వాసులను అలరించే విధంగా జెయింటి వీల్, ట్రయిన్ తదితర నూతన ఒరవడితో ఏర్పాటు చేశారు.



# జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామాల్లోనే ఆరోగ్య సేవలు

**యు.కొత్తపల్లి, అక్టోబర్ 9 (ప్రభాతవార్త) :**

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల సొంత గ్రామాల్లోనే ఆరోగ్య సేవలు అందించడం హర్షణీయమని సర్పంచి వడిశెట్టి గౌరీ రాజేశ్వరి అన్నారు. మండలంలోని నాగులపల్లి 2 సచివాలయం వద్ద సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్న గ్రామాలలోనే వైద్య సేవలు అందించడం పేద ప్రజలకు సమయం, రవాణా ఖర్చులు ఆదాయవుతాయన్నారు. ఈ పథకం అన్ని వర్గాల ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో న్యూట్రిషన్ స్టాల్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అనిశెట్టి వెంకట సుభాషిణి, ఎంపీడీవో పి వెంకట నారాయణ, ఇన్చార్జి ఈఓపిఆర్డి శ్రీనివాస్, హెచ్ సిడియస్ సెక్టార్ సూపర్ వైజర్ డి. సుజాత పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# స్మశానవాటికలో అంత్యక్రియలకు తీవ్ర ఇబ్బందులు

**యానం అక్టోబర్ 9, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం కుర్సంపేట స్మశాన వాటికలో సదుపాయాలు లేకపోవడంతో అంత్యక్రియలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కో వలసి వస్తుందని యానం ప్రాంత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భౌతికకాయాన్ని ఉంచి దహనం చేసే ఐరన్ బెడ్స్ చుట్టూ ఉండే రెయిలింగ్ శిథిలమై అంత్యక్రియలు చేయడానికి లేకుండా పోయిందని పక్కన పెట్టి దహన సంస్కారాలు చేయవలసి వస్తుందని, దహన సంస్కారాలు అయిన తర్వాత స్థానాలు చేయడానికి కుళాయిల ద్వారా నీరు రావడంలేదని రాత్రిపూట దహన సంస్కారాలు చేసినప్పుడు గోదావరిలోకి దిగి స్నానాలు చేయడానికి భయపడుతున్నారు. దీనిపై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా స్పందించడం లేదంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని యానం ప్రాంత ప్రజలు కోరుతున్నారు. దీనికి తోడు శ్మశానవాటికకు వాచ్మెన్ లేక పోవడంతో గంజాయి బ్యాచ్లు తమ అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారని చెబుతున్నారు.



# ఆరోగ్యానికి భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష:

## ఎంపీపీ గోము వెంకటలక్ష్మి.

**రాజవొమ్మంగి, అక్టోబర్ 9, ప్రభాతవార్త.**

ఆరోగ్యానికి భరోసా నిచ్చే కార్యక్రమమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని ఎంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. సోమవారం అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం, వంచంగి సచివాలయం వద్ద సర్పంచులు కూంట్రు కాంతం, తోంటా ఆదిరాజుల అధ్యక్షతన జరిగిన వైద్య శిబిరాన్ని ఎంపీపీ వెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ ఇంటింటా సర్వే చేసి వైద్య నిపుణులతో మెరుగైన ఉచిత వైద్య సేవలను అందించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. మారేడుబాక సర్పంచ్ ఆదిరాజు మాట్లాడుతూ గడపగడపలో ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆరోగ్య సమస్యల పరిష్కారానికి జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వేదికని తహసిల్దారు వైవి సుబ్రహ్మణ్యాచారి అన్నారు. అనంతరం వైద్య శిబిరాల్లో సేవలను ప్రజాప్రతినిధులు చూసారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగ జయలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్ చూసి, వర్కర్స్ తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. డా. సుజి, డా. రవీంద్ర, గైనకాలజిస్ట్ సిహెచ్ మౌనిక, జనరల్ సర్జన్ ధర్మ కిషోర్ లు 202 మందికి వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. కంటి వైద్య నిపుణులు నానాజీ 59 మందికి కంటి పరీక్షలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, తహసిల్దార్ వై వి సుబ్రమణ్యాచారి, వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు, సర్పంచులు కె.కాంతం, తోంటా ఆదిరాజు, ఎంపీటీసీ కోసూరి చిన్నాలమ్మ, పంచాయతీ వైసీపీ కన్వీనర్లు కుంట్ర అర్జున్, మంపా నరసింహ, చవల జయబాబు, గోము అక్కమ్మ, బిత్తరి జయబాబు, కోసూరి ధర్మరాజు, చవల చిన్నారావు, పాత గొలుసుల రమేష్ బాబు, జర్తా వెంకయ్యమ్మ, పంచాయతీ కార్యదర్శి డి కృష్ణమూర్తి, సచివాలయ ఉద్యోగులు సుమ్మర్ల రాంబాబు, లోతా నాగ సుబ్బలక్ష్మి, దూరిపూడి శ్రీనివాస్ రెడ్డి, తమదాల రవికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, ఎం పి హెచ్ ఈవో లక్ష్మణరావు, సరస్వతి, మురళీ, రమ్య, భవాని, కంచెం శ్యామ్యూల్, సింగిరెడ్డి పద్మరాజు, 104 డీఈఓ శ్రీనివాస్, శివ కనకరాజు, ఏఎన్ఎంలు నూకరత్నం, రాజులమ్మ, కుమారి, పీవీ విలక్ష్మి, ఆశవర్కర్లు, అంగన్వాడి వర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.



# జగనన్న సురక్షతో అందరికీ ఆరోగ్యం

## -వైయస్సార్ పార్టీ యువ నాయకులు పాపారావు

**గండేపల్లి అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**

జగనన్న సురక్ష పథకం ద్వారా అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ మలిరెడ్డి అన్నపూర్ణ తనయుడు వైఎస్ఆర్ పార్టీ యువ నాయకులు మలిరెడ్డి పాపారావు అన్నారు. సోమవారం గండేపల్లి మండలం పి.నాయకంపల్లి హైస్కూల్లో ఆవరణలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం పాపారావు ఆద్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు హాజరై వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి మూర్తి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# నిమిషంలో మెరిసిపోవడానికి..




అందంగా కనిపించాలని కోరుకోని అమ్మాయుండదు. ఉద్యోగం, వ్యాపారాలతో తీరిక లేని వారికి ముందు నుంచీ సన్నద్ధ మవడం సాధ్యం కాకపోవచ్చు. అయినా నిరుత్సాహపడొద్దు. అలాంటప్పుడు నిమిషాల్లో మెరిసిపోవడానికి ఈ ప్యాక్‌లు ప్రయత్నించేయండి.

- అరటిపండు గుజ్జుకు కాస్త తేనె, చెంచా నిమ్మరసం కలిపి ముఖానికి, మెడకి పట్టించండి. పావుగంటయ్యాక చేతిని కాస్త తడి చేసుకుంటూ రుద్ది, చల్లటి నీటితో కడిగేస్తే సరి. మృతకణాలు తొలగడమే కాదు. చర్మాన్ని మృదువుగా, మెరిసేలా చేస్తుంది.
- పావుకప్పు కలబంద గుజ్జుకు స్పూను బాదం నూనె కలిపి ముఖానికి, మెడకి రాయాలి. వీటిల్లోని విటమిన్-ఇ చర్మాన్ని ఆరోగ్యంగా కనిపించేలా చేస్తుంది. పావుగంట ఉంచుకొని కడిగేసుకుంటే చర్మానికి కావాల్సిన తేమా అందుతుంది.
- చిన్న బొప్పాయి ముక్క రెండు స్పూన్ల ఓట్స్, స్పూను పంచదార, కాస్త తేనె కలిపి మెత్తగా మిక్సీ పట్టాలి. ముఖా నికి, మెడకి పట్టించి అయిదు నిమిషాలు మర్దనా చేసి, కాసేపు వదిలేయాలి. తర్వాత వృత్తాకారంలో రుద్దుతూ కడిగేస్తే సరి.
- ముల్తానీ మట్టికి కొన్ని పుదీనా ఆకులు, కొంచెం పెరుగు కలిపి మెత్తగా చేయాలి. దీన్ని ముఖానికి రాసుకొని ఆరాక కడిగేయండి. దద్దుర్లు, యాక్నే వంటివి ఉంటే చిన్నగా అవుతాయి. ముఖమూ కాంతిమంతమవుతుంది. తరచూ రాస్తోంటే మొటిమల తాలూకు మచ్చ తగ్గుతాయి. ❑

### చెలి చిట్కా

యాపిల్స్ తరిగాక అవి త్వరగా రంగు మారిపోతాయి. అలా కాకుండా ఉండాలంటే.. వాటిపై కొద్దిగా నిమ్మరసం చల్లండి. లేదా కత్తికి కొద్దిగా నిమ్మరసం రాసి ఆ తర్వాత యాపిల్‌ను కోయండి. ❑.



# వ్యాపారాన్ని వదిలి సమాజ సేవకు కదిలి..



**ఆర్థికంగా ఉన్నత కుటుంబంలో పుట్టారామె.. అత్తమామలూ పేరు మోసిన వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా ఏం ఆలోచిస్తారు? కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనో లేదంటే కుటుంబ వ్యాపారాన్ని లాభాల బాట పట్టించాలనో అనుకుంటారు. షైఫాలికా పండా కూడా ఇలాగే ఆలోచించి ఉంటే. తన విజయవంతమైన వ్యాపారవేత్తగానే మిగిలిపోయేవారు. కానీ తను ప్రజల సంక్షేమం గురించి ఆలోచించారు. వెనకబడిన వర్గాలకు చెందిన మహిళల అభ్యున్నతిపై దృష్టి పెట్టారు. అందుకే ఓ సామాజిక వేత్తగా ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రజల నోళ్లలోనానుతున్నారు. ఔత్సాహిక వ్యాపారవేత్తలు, స్థూల-సూక్ష్మ వ్యాపారాలు ప్రారంభించిన మహిళల్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారు. జి 20 సదస్సు నేపథ్యంలో. ఈసదస్సుకు సంబంధించిన పలు లక్ష్యాల గురించి ఇటీవలే పంచుకున్నా రామె. ఈ నేపథ్యంలో షైఫాలిక గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం.**

షైఫాలికది ఢిల్లీ. ఇండియన్ మెటల్స్ అండ్ ఫెర్రో ఎలాయిస్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకులైన బన్సీధర్ పండా, ఇలా కోడలు ఆమె. చిన్నతనం నుంచీ వ్యాపారరంగంలోకి రావాలని కలలు కన్న ఆమె.. 2007లో ఓ సంస్థను ప్రారంభించారు. దాని అభివృద్ధికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌ని కూడా డిజైన్ చేసుకున్నారు. కానీ ఒకానొక సంఘటనతో తన మనసు మార్చుకున్నారు షైఫాలిక.

**అలా సేవ వైపు అడుగు .....** అనుభవమే ఆలోచనకు బీజం వేస్తుందంటారు. తన జీవితం కూడా ఇలాగే మలుపు తిరిగిందంటున్నారు షైఫాలిక. ఓ రోజు ఒడిశాలోని ఓ గ్రామంలో ఉన్న మా దగ్గరి బంధువొకరు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. స్థానికంగా ఆస్పత్రికి తీసుకెళ్దామంటే. అక్కడ వైద్య సదుపాయాలు లేవు. దాంతో హుటాహుటిన ఢిల్లీ తీసుకు రావాల్సి వచ్చింది. మరి, డబ్బున్న వాళ్ల పరిస్థితే ఇలా ఉంటే.. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజల పరిస్థితేంటి? అన్న ఆలోచన నా మదిలో మెదిలింది. అప్పటిదాకా నా మనసులో వ్యాపారం తప్ప మరో ఆలోచన లేదు. కానీ ఈ సంఘటన తర్వాత నేను ప్రపంచాన్ని చూసే దృష్టి కోణం మారింది. వ్యాపారం చేస్తే నేనొక్కదాన్నే ఎదగగలుగుతా. అదే గ్రామీణ ప్రాంతాల్లో సకల సదుపాయాలు కల్పించి. విద్య, వైద్యం వంటి అంశాల్లో అక్కడి వారిలో కనీసం అవగాహన కల్పిస్తే నాతో పాటు నా చుట్టూ ఉన్న వాళ్లూ ఎదగగులుగుతారనిపించింది. ఈ ఆలోచనే 2011లో బన్సీధర్ అండ్ ఇలా పండా ఫౌండేషన్ పేరుతో స్వచ్ఛంద సంస్థను ప్రారంభించేలా చేసింది.. అంటున్నారు షైఫాలిక. తన అత్తగారి స్ఫూర్తితో, అత్తమామల పేరు మీద ప్రారంభించిన ఈ ఎన్జీవో ద్వారా ఇప్పటివరకు ఇడిశాలోని ఐదు జిల్లాలను అభివృద్ధి చేశారు. అక్కడి మహిళల అభ్యున్నతికీ పాటు పడుతున్నారామె.

**250 గ్రామాల్లో మార్పు....** తన ఎన్జీవో ద్వారా ఒడిశాలోని మారుమూల గ్రామాల అభివృద్ధికి నడుం బిగించిన షైఫాలిక.. ఆరోగ్యం, విద్య, తాగు నీరు పరిశుభ్రత, జీవనోపాధి.. తదితర అంశాలపై దృష్టి సారించారు. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. దేశవ్యాప్తంగా ఉన్న పలు స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేస్తున్నారు. ఇల్లాలి చదువు ఇంటికే కాదు.. దేశానికే వెలుగు అన్న సూత్రాన్ని నమ్ముతారు షైఫాలిక అందుకే గ్రామ స్థాయిలోని మహిళలకు నాణ్యమైన విద్యను అందించడం కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే వారికి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూనే.. స్వయం శక్తితో ఎదిగేందుకు కావాల్సిన చేయూతను అందిస్తున్నారు. అంతేకాదు.. ఇంజినీరింగ్, మెడిసిన్, వివిధ రకాల కళల్లో ప్రావీణ్యం కనబరిచే పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు కూడా అందిస్తున్నారామె. ఆరోగ్యం, విద్య, నైపుణ్యాల్ని పెంపొందించుకోవడం, జీవనోపాధి.. ఇవన్నీ ప్రతి ఒక్కరి కనీస హక్కులు. అవగాహన నడుపాయాల్లేక చాలామంది గ్రామీణ ప్రజలు వీటికి దూరమవుతున్నారు. అందుకే నా ఎన్జీవో ద్వారా ఇవన్నీ వారికి దగ్గర చేస్తున్నా. గ్రామాల్లో ఉండే మహిళల్లో 90 శాతం మంది నిరక్షరాస్యులే . వారికి నాణ్యమైన విద్య అందిస్తే.. స్వయం ఉపాధి అవకాశాల్ని అందిస్తారు. తద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఇలాంటి మహిళలకూ ఆయా అంశాల్లో చేయూతను అందిస్తున్నాం.. అలాగే వారికి ఆన్‌లైన్ ఉపయోగంపై పట్టు పెంచేందుకూ కృషి చేస్తున్నాం.. ఈ డిజిటల్ లిటరసీ విధానాన్ని వాళ్లు అందిపుచ్చుకుంటే వాళ్ల జీవితాల్లో ఎన్నో సానుకూల మార్పులు చోటుచేసుకుంటాయి.



అంటున్నారు షైఫాలిక. ఇలా తన సంస్థ ద్వారా ఇప్పటివరకు ఒడిశాలోని ఐదు జిల్లాల్లో.. సుమారు 250 గ్రామాలను అని రకాలుగా అభివృద్ధి చేశారామె.

**జి 20లో ప్రధాన అంశమదే !....** ప్రస్తుతం ఓ వైపు స్వచ్ఛంద సంస్థ పనులతో బిజీగా ఉన్నప్పటికీ.. తన కుటుంబ వ్యాపారమైన ఐఎంఎఫ్ఎ సంస్థలోని కార్పొరేట్ సమాజిక బాధ్యత విభాగానికి చీఫ్ ఆఫీసర్‌గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు ఆమె. ఔత్సాహిక వ్యాపారవేత్తలు, స్థూల-సూక్ష్మ వ్యాపారాలు ప్రారంభించిన మహిళల్ని కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో పలు అవగాహన కార్యక్రాలు, వర్క్‌షాప్స్ నిర్వహిస్తున్నారు. నా దృష్టిలో మహిళలు రెండు రకాలు. ఒకటి-అవకాశాలు ఉన్నవారు, రెండోది- అవకాశాలు లేనివారు. అవకాశాలున్న వారు ఎలాగైనా ఎదగగలుగుతారు. కానీ అవకాశాలు లేని వారికి చేయూత, ప్రోత్సాహం, అన్ని విధాలుగా వారికి శిక్షణ అందించడం అవసరం. జి 20 సదస్సులో ఇదే ప్రధాన అంశం కానుంది. జి20 దేశాల్లో అవకాశాలు అందని, ప్రోత్సాహం లేని ఔత్సాహిక మహిళా వ్యాపరావేత్తల సమస్యల్ని గుర్తించి.. వారికి విద్య, జీవన నైపుణ్యాలు నేర్పించడం పైనే చర్చిస్తున్నారు. అలాగే వారికి ఆయా అంశాలపై మెంటర్‌షిప్ ప్రోగ్రామ్స్ కూడా నిర్వహిస్తున్నారు. ఇక ఆయా దేశాల నుంచి వచ్చిన మెంటర్స్ ప్రసంగాలు, వ్యాపారవేత్తల సక్సెస్ స్టోరీస్. ఔత్సాహిక మహిళలకు స్ఫూర్తినిస్తాయి అంటున్నారు షైఫాలిక . ❑

# నెయ్యి స్వచ్ఛమైందో కాదో..



**దేశీ నెయ్యిలో పోషకాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలూ మెండు. దీని వల్ల రుచితోపాటు ఆరోగ్యమూ. ఇన్ని ప్రయోజనాలున్న ఈ నెయ్యి స్వచ్ఛమైందో కాదో తెలుసుకునేదెలా..**

**నీళ్లతో పరీక్ష..** గ్లాసు నీటిలో చెంచా నెయ్యి వేయండి. నెయ్యి నీళ్లపై తేలితే అది స్వచ్ఛమైంది. అదే అడుగుకు చేరితే కల్తీ అని.

**వేడి చేయడం ..** పాన్‌లో రెండు మూడు చెంచాల నెయ్యి వేసి కాసేపు వేడి చేయాలి. ఆ తర్వాత ఓ రోజంతా దాన్ని అలా వదిలేయాలి. మరుసటి రోజు అది చిన్న చిన్న రేణువుల్లా మారి సువాసనలు వెదజల్లుతుంటే స్వచ్ఛమైందేనని. మద్దలానే ఉంటే కల్తీ అని.

**ఉప్పుతో..** రెండు చెంచాల నెయ్యిలో అర చెంచా ఉప్పు వేసి పక్కన పెట్టాలి. ఇరవై నిమిషాల తర్వాత నెయ్యి రంగు మారితే అది కల్తీ అనే అర్థం.

**ఇలా కూడా కనిపెట్టొచ్చు...**

- కాస్త నెయ్యిని అరచేతిలో వేసుకోండి. కాసేపటికి అది కరిగితే నాణ్యమైందని అర్థం.
- చెంచా నెయ్యిని పాన్‌లో వేసి వేడి చేయాలి. వెంటనే కరిగి ముదురు చాక్లెట్ రంగులోకి మారితే అది స్వచ్ఛమైంది. కరగడానిక ఇఎక్కువ సమయం పట్టి లేత పసుపు రంగులోకి మారితే మాత్రం తేడా ఉన్నట్లు. ❑

# వీటి నిల్వలో జాగ్రత్తలు

**శాకాహారం, మాంసాహారం.. ఏదైనా ఘుమఘుమలాడాలంటే మసాలాలు దట్టించాల్సిందే! అయితే వాటిని నిల్వ చేయడంలో కొన్ని జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. అవేంటంటే !**

దాల్చినచెక్క, లవంగం, ధనియాలు, జీలకర్ర.. ఏ మసాలాలయినా గాలి చొరని గాజు సీసాల్లో ప్యాకెట్లు చింపి గాలికి వదిలేస్తే.. తేమ చేరి బూజు పడుతుంది. ఘాటైన వాసనలూ పోతాయి. ఫలితంగా వంటకాల్లో వాడినప్పుడు రుచిని కూడా క్రమంగా కోల్పోతాయి.

దినుసుల్ని నూనె లేకుండా వేటికవే దోరగా వేయించుకుని.. అప్పుడు పొడి కొట్టుకుంటే మంచి పరిమళం ఉంటుంది. ఎండుమిర్చీ, ధనియాలూ, సోంపూ, కరివేపాకూ, జీలకర్ర వంటివాటినీ విడిగా దోరగా వేయించుకుని తర్వాత తగుపాళ్లలో కలిపి మసాలా పొడిలో కలుపు కోవాలి. ఆ కొట్టిన మసాలాపొడిని కూడా గాజు సీసాల్లోనో, చిన్నజాడీలోనో వేసుకుంటే మంచిది. కాసిన్ని ధనియాలూ, కొద్దిగా ఎండు మిర్చీ, జీలకర్ర కలిపి వేయించి పొడి చేసి పెట్టుకోండి. మీ పని సులువవుతుంది. ఈ పొడి చల్లితే వేపుళ్లు సువాసన వస్తాయి. ఈమిశ్రమానికి కాస్త మిరియాల పొడిచేర్చి చాట్ మసాలాలా వాడుకోవచ్చు. ❑



# కాజూ చికెన్



**కావలసిన పదార్థాలు:** చికెన్ (బోన్‌లెస్): ఒక కప్పు, జీడిపప్పు, పావుకప్పు, శెనపిండి రెండు టేబుల్ స్పూన్లు, కార్న్‌ఫ్లోర్, మైదా, ఒక టేబుల్ స్పూన్ చొప్పున, పచ్చిమిర్చి: రెండు , కారం రెండు టీస్పూన్లు, పసుపు: పావు టీస్పూన్, ఉప్పు తగినంత, అల్లం వేల్లుల్లి పేస్ట్ : అర టీస్పూన్, మిరియాల పొడి: పావు టీ స్పూన్, తరం మసాలా, పావు టీసూప్పన్, నూనె: సరిపడా, కరివేపాకు, కొత్తిమీర కొద్దిగా, ఫుడ్ కలర్: చిటికెడు

**తయారీ విధానం :** ముందుగా చికిన్‌ను బాగా కడిగి చిన్నచిన్న ముక్కల్లా కోసు కోవాలి. గిన్నెలో చికెన్, చికెన్, బీడి పప్పు, శెనపిండి, మైదా, కార్న్‌ఫ్లోర్, తురిమిన పచ్చిమిర్చి, కారం మిరియాల పొడి, అల్లం వెల్లుల్లి పేస్ట్ పసుపు, ఉన్పు, గరం మసాలా, ఫుడ్‌కలర్ వేసి బాగా కలిపి అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక చికెన్ మిశ్రాన్ని విడివిడిగా వేసుకుని ఎర్రగా వేయించుకోవాలి. పై నుంచి కరివేపాకు, కొత్తిమీర తురుము చల్లుకుంటే కరకరలాడే కాజూ చికెన్ పకోడి సిద్ధం. ❑


# ఈ అలవాట్లతో ఆనందంగా..

**కొంతమంది అమ్మయిలు తెల్లవారుతుందంటేనే బోరు కొడుతున్నట్లు అనిపిస్తుంది. రోజంతా ఏదో పోగొట్టుకున్నట్లు ఉంటుంది. ఈ ఆలోచన లొస్తున్నాయంటే ఈ కింది అలవాట్లు నేర్చుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.**

**నవ్వుతూ..** ముఖంపై చిరునవ్వు చెదరకూడదు. నవ్వడంవల్ల మెదడులో డోపమైన్ విడుదలై మరింత సంతోషాన్నిస్తుంది. అలాగని తెచ్చి పెట్టుకున్నట్లుగా కాకుండా మనస్ఫూర్తిగా నవ్వాలి.

ఆ భావం మనసును ఉత్సాహపరుస్తుంది. నిద్ర లేవగానే అద్దంలో చూసుకొంటూ.. ఓసారి నవ్వి చూడడి. ఉల్లాసంగా రోజు మొదలవ్వడమే కాదు, ప్రతికూల ఆలోచనలూ.. రావు. నవ్వు ముఖ కండరాలకు వ్యాయామంగా మారి రక్త ప్రసరణ కూడా బాగా జరుగుతుంది. దీంతో మీ ముఖారవిందం మరింత అందాన్ని తెచ్చిపెట్టుకుంటుంది. మరింకెందుకాలస్యం.. ఉదయం లేవగానే కోపం, విసుగులను దూరంగా నెట్టేసి, ఓసారి హాయిగా నవ్వేయండి.

**వ్యాయామం ...** ఉదయం శరీరమంతా బద్ధకంగా



అనిపించొచ్చు. కండరాలకు కాస్తంత కదలిక వచ్చేలా చిన్నచిన్న వ్యాయా మాలు చేస్తే చాలు. శరీరం ఉత్సాహాన్ని తెచ్చుకుంటుంది. లేదంటే రోజంతా ఆ బద్ధకం అలాగే ఉఏంది, ఏ పనీ చేయబుద్ధికాదు. నిరుత్సాహంగానూ అనిపిస్తుంది. వ్యాయామంతో రోజుని ప్రారంభిస్తే ఎంతో ఆరోగ్యం. ఒత్తిడి, ఆందోళన వంటివీ.. దూరమై సంతోషం, ఆత్మ విశ్వాసం దరిచేరతాయి. ఇవన్నీ ముఖంలో ప్రతిఫలించి అందం, ఆరోగ్యం రెండూ సొంతమవుతాయి.


**నిద్ర...** రాత్రి మంచంపైకి చేరడానికి రోజూ నిర్ణీత సమయాన్ని పాటించాలి. 6-7 గంటల సమయాన్ని నిద్ర కేటాయిస్తేనే, తెల్లారే సరికి మెదడు ఉత్సాహంగా ఉంటుంది. రోజంతా చురుకుగా పని చేయగలుగుతుంది. లేదంటే అలసటగా అనిపించి, సమయం దొరికితే చాలు.. చిన్న కునుకు వేద్దామా అనిపిస్తుంటుంది. ఏ పనిపైనా.. ఆసక్తి రాదు.

**కృతజ్ఞతగా..** మనిషిగా జీవించగలిగే అదృష్టం కలుగుతున్నందుకు కృతజ్ఞతగా ఉండాలి. ఎన్నో అనారోగ్యాలు, కష్టాలు, సమస్యలమధ్య బతుకుతున్న ఆరికన్నా మన పరిస్థితి నయం కదా అనుకోవాలి. అప్పుడే జీవితాన్ని ప్రేమించగలుగుతాం. రోజూఐ ఎవరికైనా చిన్న సహాయాన్ని చేయాలనే నియమం ఎంతో ఆనందాన్నిస్తుంది. ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉంటూ.. ప్రతి నిమిషాన్నీ సంతోషంతగా మలుకోవడానికి ప్రయత్నిస్తే చాలు అంతా ఆనందమే. ❑

# దేవి పద్మాక్షి



**ఆమె పద్మోద్భవ, పద్మముఖి,** ఆ దేవి పద్మాక్షి, పద్మప్రియ. ఆ తల్లి పద్మహస్త, పద్మసుందరి, అంతటి మహిమా న్విత, మహామాత పద్మావతిగా శ్రీ వేంకటేశ్వరుని వక్షస్థలంపై కొలువుతీరింది. కోటి ప్రభలతో భక్తుల పాలిట కొంగు బంగారమై కరుణరసాన్ని కురిపిస్తోంది. అలమేలు మంగగా, ఆపదమొక్కులవాడికి సమంగా ఆరాధనలు అందుకుంటోంది. తిరుమలలో తండ్రి శ్రీనివాసుడు అధినేత అయితే, తిరుచానూరులో తల్లి పద్మా వతి అధినేత్రి. అయ్యవారిది సూర్య ప్రభ అయితే అమ్మవారిది చంద్రప్రభ ! అలమేలు అర్ధభాగమై లేనినాడు మంగ పతి వైభవమూ అసంపూర్ణమేనని భక్తుల విశ్వాసం. స్వామివారి తిరుమల క్షేత్రం ఎంత ప్రాచీనమో, శ్రీలక్ష్మికి నెలవైన తిరుచానూరూ అంతే ప్రాచీనం. ఒకే దివ్యశక్తి రెండు రూపాలుగా ఇరుక్షేత్రాల్లో ప్రకటితమవుతోంది. ఈ క్షేత్రానికి అలమేలుమంగపట్నమని కూడా పేరు. పూర్వం ఇక్కడ శుకమహరి ఆశ్రమం ఉన్నందున శ్రీశుకుని ఊరుగా పిలిచే వారట. అదే 'తిరుశుక నూరు'గా తిరుచ్చుకనూరు'గా కాలక్రమంలో 'తిరుచానూరు'గా మారిందంటారు. ఊరి నడిబొడ్డునున్న పద్మ సరోవరమనే కోనేటిలోనే సాక్షాత్తూ, శ్రీమహాలక్ష్మి బంగారు పద్మంలో అవతరించిందని పురాణ కథనం. ఆ దేవియే పద్మావతి, అలమేలుమంగ పేర్లతో పూజలు అందుంటోంది. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి నుంచి పద్మావతీదేవికి పసుపు కుంకుమలు, చందనం, చీరసారె, ప్రసాదాలు పంప టం ఆనవాయితీ. ఆ రోజు తిరుమల నుంచి అర్చకులు, భక్తులు కాలినడకన, ఏనుగులపై సారెను సంప్రదాయబద్ధం గా తిరుచానూరుకు మంగళ వాయిద్యాల తో తీసుకొస్తారు. వాటితో పద్మ సరోవర తీరాన పద్మావతి అమ్మవారికి, సుదర్శన భగవానునికి ఎంతో వైభవంగా తిరు మంజనం నిర్వహిస్తారు. ❑



ఆధ్యాత్మికం

# సానుకూల పెంపకం అవసరం

**సానుకూల పెంపకమేపిల్లల ఎదుగుదలకు, వారు భవిష్యత్తులో పురోభివృద్ధి దిశగా అడుగులేయడానికి ఉపయోగపడిందని ఓ అధ్యయనం ద్వారా తెలిసింది. వారి పెంపకంలో ప్రధానంగా నాలుగు రకాలు కనిపించాయి. మీదే రకమో చూడండి..**

**అధికార పూర్వకం..** ఈ తరహా పెంపకంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు కఠినంగా ఉంటూ తాము పెట్టిన నియమాలను శివసావహించేలా చేస్తున్నారు. ఎదురు ప్రశ్నించడానికి తల్లిదండ్రులు అనుమతించరు. పిల్లల వల్ల పొరపాటు జరిగితే శిక్షించడానికి కూడా వెనుకాడరు. దీంతో పిల్లల్లో ఆత్మవిశ్వాసం కొరవడటం, ఆందోళన, ఒత్తిడి, భయం వంటివి ఎక్కువగా కనిపించాయి.

**అదో లోకం...** పిల్లలతో అతితక్కువ కమ్యూనికేషన్, వారి జీవనశైలితో ప్రమేయం లేకుండా తల్లిదండ్రులు బాధతారహితంగా ఉంటారు. ఈ పెంపకంలో పెరిగిన పిల్లలు ఎదుటి వారి భావోద్వేగాలకు ప్రతిస్పందించడంలో వెనకబడ్డారు. ఆందోళన, ఒత్తిడితో కనిపించారు. ఎదుటి వారిని ప్రేమించలేక పోవడంతోపాటు అనవసర ద్వేషాన్ని పెంచుకొని హింసకి కూడా వెనుకాడని ప్రమాదకరమైన స్వభావం ఈ పిల్లల్లో కనిపించింది.

**మితి మీరిన స్వేచ్ఛ..** పిల్లలు అడిగిన వాటన్నింటికీ అనుమతివ్వడం, క్రమశిక్షణ, నియమాలు లేకుండా పెంచడం కనిపించింది. పిల్లలతో తమకెటువంటి సంఘర్షణ ఎదురు కాకూడదని తల్లిదండ్రులు భావించారు. వారిపై నమ్మకతోపాటు ఎదురయ్యే అనుభవాలతో వారే పాఠాలు నేర్చుకుంటారనే ఉద్దేశంతో స్వేచ్ఛనిచ్చారు పిల్లల ప్రవర్తనలో చెడు కనిపిచినా హద్దులు గీయలేదు. ప్రతికూల పరిణామాలెదురైనా నిర్లక్ష్యంగా వ్యవహరిచారు. ఇలా పెరిగిన పిల్లల్లో ఆలోచన లేకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం,



నియమాలను, హద్దులను అంగీకరించక పోవడం, దూకుడు స్వభావం అలవాటై పోయాయి.

**సానుకూల ధోరణి...** ముఖ్యమైన అంశాల్లో మాత్రమే చిన్నారులకు నియమాలు, నిబంధనలు విధించారు. భవిష్యత్తులో అవి ఎలా ఉపయోగపడతాయో సున్నితంగా అవగాహన కలిగించి, ఇష్ట పూర్వకంగా పాటించేలా చేశారు. సమయ పాలన విలువ తెలిసేలా చేశారు. వారికి ఎక్కవ సమయాన్ని కేటాయించడం వారు చెప్పేది వినడంతో పాటు, వారి భావోద్వేగాలకు స్పందించారు. పొరపాటు జరిగినప్పుడు మరోసారి అలా కాకుండా అవగాహన కలిగించారు. సొంత నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహిం చారు. ఇవన్నీ వారిలో అందరిపట్ల గౌరవ మర్యాదలు, ప్రేమ వంటివి కలిగేలా చేశాయి. ❑

# స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం మృత్యుంజయునికి అభిషేకం


శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యకళ్యాణోత్సవం దృశ్యం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 9 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్య కళ్యాణం పచ్చతోరణంలా భక్తుల సందడితో కళ కళలాడుతుంది.సోమవారం ఉదయం నుంచి ఆలయంలో భక్తుల సందడి చోటు చేసుకుంది. సాధారణంగా సోమవారం ఉదయం అభిషేకాలకు భక్తులనుంచి విశేష స్పందన వచ్చింది. ఆదివారం రాత్రి నుంచే భక్తులు తరలి వచ్చారు. ఉదయం నుంచి ఆలయంలో భక్తుల తాకిడిని కట్టడి చేయటానికి ఓ వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,మరో వైపు ఇఒ కె వి సాగర్‌బాబులు పర్యవేక్షించారు.ఆలయఆదా యానికి గండికొట్టె సంప్రదాయాలకు దళారులకుచెక్ పెట్టెందుకు డెప్యూటీ ఇఒ వెంకట సుబ్బయ్య, ఎఇఒ ధనపాల్‌లు పట్టుదలగా పనిచేసారు. దాంతో ఆలయంలో ప్రత్యేకంగా ప్రవేశించే వారికి చెక్ పడింది.

**అభిషేకాలకు విశేష స్పందన:** ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు పచ్చతోరణం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహపూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి ప్రత్యేకాలంకారాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజ మాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కనకదుర్గమ్మ సేవకు!

## శ్రీకాళహస్తి ఆలయ ఇఓగా సాగర్‌బాబే కొనసాగింపా?

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి ఆర్‌డిఓగా పని చేస్తున్న కె.యస్ రామారావును ప్రభుత్వం విజయవాడ దుర్గామల్లేశ్వర కనకదుర్గమ్మ ఆలయ ఇఓగా నియమిస్తూ ఈ నెల 8న ఉత్తర్వులు జారి చేసింది. వెంటనే ఆయనను విధుల్లో చేరాలని ఆదేశించారు.కానీ ఆర్‌డిఓ కె విజయవాడలో చేర వచ్చునని ఇక్కడకు సమాచారం అందింది. ఇక్కడ ఆర్‌డిఓ డ్యూటీల నుంచి మాత్రం రిలీవ్ అయ్యారు.

**ధార్మిక వాది:** శ్రీకాళహస్తి ఆర్‌డిఓగా ఏడాది నుంచి పని చేస్తున్న కె.యస్.రామారావు ధార్మిక వాది తన అభిరుచికి అనుగుణంగా శ్రీకాళహస్తీశ్వరుని


ప్రిన్సిపల్ కార్యదర్శి,దేవాదాయశాఖ కమిషనర్‌లకు జాయినింగ్ రిపోర్టును అందిస్తున్న ఆర్‌డిఓ కె.యస్.రామారావు

యస్.రామారావు ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసినా తనకు కుటుంబ సమస్యలున్నాయని తన తండ్రి 97 ఏళ్ళ వయస్సులో ఉన్నారని ప్రభుత్వానికి మొరబెట్టుకున్నారు.కానీ ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలనే లక్ష్యంతో సోమవారం ప్రిన్సిపల్ కార్యదర్శి కరికాలవల్లవన్, దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ సమక్షంలో జాయినింగ్ రిపోర్టు ఇచ్చినట్లు సమాచారం. మంగళవారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం. ప్రభుత్వం విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం ఇఓగా సమర్థవంతంగా పని చేసిన భ్రమరాంబను అక్కడి రాజకీయ నాయకుల వత్తిడితో బదిలి చేసారు. ఆమె స్థానంలో శ్రీనివాస్ అనే అధికారిని నియమించారు. కానీ ఆయనను దేవాదాయశాఖ చేర్చుకోవటానికి సుముఖత చూపలేదు. కారణం అక్కడి నాయకుల ఆమోదం లేదనే చర్చ సాగింది. దాంతో వెంటనే గతంలో రెండు సంవత్సరాల పాటు శ్రీశైలం ఇఓగా పని చేసిన అనుభవం, టిటిడి ధర్మప్రచార ఇన్‌చార్జిగా పని చేసిన కె.యస్ రామారావును నియమించారు. అయితే శ్రీకాళహస్తి అర్‌డిఓగా పని చేస్తున్న కె.యస్ రామారావును శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓగా నియమించుకొనుటకు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి ప్రయత్నించారు. కానీ రామారావుకు విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ఇఓగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వటంతో ఇక శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓగా ఆర్ జెసి. కె.వి సాగర్‌బాబే కొనసాగుతారనేచర్చ సాగుతుంది. మరి ఏం జరుగుతుందో అని పరిశీలకులు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.అయితే రామారావు సేవలో తరించే వారు. ఆలయానికి సంబంధించిన ప్రతి కార్యక్రమానికి హాజరై దిశ దెశ నిర్దేశం చేసే వారు. అంతేకాక చుట్టుపక్కల ఉన్న శైవాలయాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించే వారు. అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే రెండు శివరాత్రులను సమర్థవంతంగా నిర్వహించుటకు దేవస్థానం అధికారులు, పాలకులకు ఎంతో సహాకరించారు. అంతేకాక ధర్మకర్తల మండలితో సత్సంబంధాలు కల్గి ఉంటూ పలు గ్రంధాల రూపకల్పనలో కె.యస్.రామారావు సహాకరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో చోటు చేసుకున్న పరిస్థితిని చక్కబెట్టడంలో కె.యస్.రామారావు సమర్థవంతంగా పనిచేస్తారని స్థానికులు కూడా భావించారు.ఆర్‌డిఓ రామారావు గతంలో శ్రీశైలం ఇఓగా సమర్థవంతంగా పని చేసారు. టిటిడి ధర్మ ప్రచార పరిషత్ ఇన్‌చార్జిగా ధార్మిక కార్యక్రమాలను పండిత పామరులకు అందించటంలో ఆయన సేవ సాటిలేనిదని చెప్పవచ్చు. దైవం ఆయన సేవలను శ్రీకాళహస్తీశ్వరుని పాదాల చెంత కాదని విజయవాడలోని దుర్గా మల్లేశ్వరస్వామి లో అవసరముందని అక్కడకు అవకాశం కల్పించారు. రామారావు తాను పని చేసిన ప్రతి చోటు నిర్వివాదాంసులుగా రాణించారు.శ్రీకాళహస్తిలోని రెవెన్యూ సమస్యల పరిష్కారంలోనూ, పరిశ్రమలకు స్థలాలు కేటాయింపుల్లో చుట్టుపక్కల మండలాల తహశీల్దార్లతో సమన్వయంగా పని చేసారు. అనతి కాలంలోనే అందరి మన్ననలను అందుకున్న కె.యస్, రామారావు బదిలి ఎవరూ ఊహించలేదు.

# బిసి కుల జనగణనకు సిడబ్ల్యుసి ఏకగ్రీవ తీర్మానం చరిత్రాత్మకం


### ఏపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

**విజయవాడ, అక్టోబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి :** దేశంలో బిసిల కుల జనగణన కోరుతూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సోమవారం చేసిన ఏకగ్రీవ నిర్ణయం పట్ల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తరపున హర్షం వ్యక్తం చేస్తున్నామని ఏపిసిసి రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. దేశంలోని బలహీనవర్గాల సామాజిక న్యాయ ప్రస్థానంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయం ఒక గొప్ప ముందడుగుగా నిలిచిపోనున్నది. 2011లో జరిగిన జనగణనలో సామాజిక అంశాల వారీగా జనగణన జరిగి 2015లో నివేదిక మోడీ ప్రభుత్వం ముందుకి వచ్చినప్పటికి ఇప్పటివరకు దానిని బయట పెట్టకపోవడం బలహీనవర్గాలు వ్యతిరేక విధానానికి నిదర్శనమని స్పష్టం చేస్తున్నాం. సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ అత్యున్నత విధాన నిర్ణయ కమిటీ అయిన సిడబ్ల్యుసి ఏకగ్రీవ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన రాహుల్‌గాంధీ దేశంలో బిసిల జనగణన ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగినదని చెప్పడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వెంటనే బిసిల కుల జనగణన చేపడుతున్నట్లు చెప్పడం బిసిల ఆకాంక్షను పార్టీ దేశవ్యాప్తంగా ముందుకు తీసుకెళుతుందని రుజువైంది. కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుతం ఉన్న నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులలో ముగ్గురు బిసి వర్గానికి చెందినవారు కావడం బిసిలకు కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ప్రాధాన్యానికి నిదర్శనం. ప్రస్తుత 10 రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉన్నప్పటికి ఒకేఒక బిసి ముఖ్యమంత్రి కావడం చూస్తుంటే బిసిల పట్ల బిజెపి విధానం ఏమిటో స్పష్టమవుతోంది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీసుకున్న నిర్ణయం పట్ల రాష్ట్రంలోని బిసి వర్గాలు సంపూర్ణంగా హర్షం వ్యక్తం చేస్తాయని నమ్ముతున్నాం.

# రూ.500 కోట్ల ప్రజాసొమ్మును తగలేసిన ఎపిడిసి

## టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ వీడియో ప్రదర్శన

**అమరావతి, అక్టోబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల సొమ్ము వారికి తెలియకుండానే ఎంతో చాకచక్యంగా ఈ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందో రాష్ట్రమంతా తెలియాలనే, జగన్‌రెడ్డి తన పబ్లిసిటీ పిచ్చి కోసం ఈ నాలుగున్నరేళ్లలో రూ.500 కోట్ల జనం సొమ్మును తన ప్రచార పిచ్చికి తగలేశారని టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు.సోమవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎపిడిసి (ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్) పేరుతో అక్షరాలా నాలుగున్నరేళ్లలో వైకాపా సర్కార్ రూ. 500 కోట్ల ప్రజాధనాన్ని ప్రచార మోజుకి తగలేసిందన్నారు. ప్రజల సొమ్మును నిస్సిగ్గుగా తన పబ్లిసిటీ కోసం వాడుకోవటం ఈ సోకాల్డ్ సిఎంకే సాధ్యమైందన్నారు.




**వైకాపా సోషల్ మీడియా సిబ్బంది... ఎపి డిజిటల్ కార్పొరేషన్ ఉద్యోగులు:** వైకాపా ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో కేవలం అభ్యంతరకర ప్రకటనల కోసమే రూ.500 కోట్ల ప్రజల సొమ్మును తగలేసిందన్నారు.. దీన్ని ప్రజలు, ప్రతిపక్షాలన్నీ స్కాం అంటుంటే,... ప్రభుత్వమేమో ముద్దుగా స్కీమ్ అంటోందన్నారు.. టిడిపి ప్రభుత్వం గతంలో వివిధ ప్రభుత్వ శాఖలకు ఆయా శాఖలకు సంబంధించిన అంశాల కంటెంట్ తయారీ కోసం కంటెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు.. సదరుకార్పొరేషన్ కంటెంట్ తయారుచేసే శాఖలకు ఇచ్చినందుకు గాను, వాటినుంచి నిర్ణీత రుసుం వసూలు చేసేవన, జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే అలాంటి కార్పొరేషన్‌ను ఎపి డిజిటల్ కార్పొరేషన్‌గా మార్చారని అన్నారు.ఇలా మార్చాలంటే కేబినేట్ అప్రూవల్ తీసుకోవాలన్నారు. కానీ అదేమీ జరగలేదని మాకున్న సమాచారాన్నిబట్టి తెలుస్తోందన్నారు. వివిధ ప్రభుత్వవ శాఖల పనితీరు పెంపొందించటానికి టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషనను వైకాపా ప్రభుత్వం తమ పారీన సోషల్‌మీడియా కార్యకర్తలకు పునరావాస కేంద్రంగా మార్చేసిందన్నారు.. దాదాపు 125 మంది వైకాపా వారిని డిజిటల్ కార్పొరేషన్‌లో నియమించారని తెలిపారు. వీరిని నియమించటానికి ఎలాంటి నిబంధనలు, రాతప రీక్షలు నిర్వహించలేదన్నారు. ఇలా నియమించిన వారిలో ఎక్కువ మంది కరుడగట్టిన జగన్‌రెడ్డి వీరాభిమానులే అన్నారు. గతంలో టిడిపి యువ నేత నారా లోకేష్ పై పనిగట్టుకుని విషప్రచారం చేసిన ఇంటూరి రవికిరణ్ వాళ్లలో ఒకరన్నారు.. ఎపి డిజిటల్ కార్పొరేషన్‌లో పనిచేసి చాలా మంది వైకాపా సోషల్ మీడియాలో కూడ కీలక స్థానాల్లో ఉన్నారని తెలిపారు. వీళ్లందరితోపాటు ఐ డ్రీమ్ అనే యూట్యూబ్ కంటెంట్ ఛానల్ యజమానిని నేరుగా ఎపి డిజిటకార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ , చైర్మన్‌గా నియమించారన్నారు. డిజిటల్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ కార్యకలాపాల ముసుగులో అధికార పార్టీ తన కార్యకలాపాలను చక్కబెట్టుకుంటోదని అన్నారు.

**డిజిటల్ కార్పొరేషన్ ప్రకటనలు...** ఐ ప్యాక్ ప్రకటనల్లోని సమాచారం ఒక్కటే అని అన్నారు. ఎపి డిజిటల్ కార్పొరేషన్‌ప్రభుత్వం , సిఎంని కీర్తిస్తూ, గూగుల్‌కు ప్రకటనలు ఇచ్చినట్టే వైకాపా కోసం పనిచేస్తునన ఐ ప్యాక్ సంస్థ కూడ ఆ పార్టీ ప్రచార ప్రకటనలు కొన్ని గూగుల్‌కు ఇస్తోందన్నారు . కానీ డిజిటల్ కార్పొరేషన్ ఇచ్చే ప్రకటనల్లోని సమాచారం... ఐప్యాక్ సంస్థ వైకాపా తరపున ఇచ్చే ప్రకటనల్లోని సమాచారం ఒకేలా ఉండటమే ఇక్కక కీలక అంశమని అన్నారు. ఐప్యాక్ సంస్థ వైకాపా కోసం గూగుల్ కు ఇచ్చిన ప్రకటనల్లో దాదాపు 5 నుంచి 6వేలవరకు అంశాల్లోని సమాచారం ఒకేలా ఉందన్నారు. ఇదే అంశాన్ని గూగుల్ కూడ గమనించి డిజిటలష్ కార్పొరేషన్ అనేది ప్రభుత్వ సంస్థ అయితే అది రాజకీయ పార్టీల మాదిరిగిగా పొలిటికల్ యాడ్స్ ఇవ్వటమేంటి అనే సందేహం వెలిబుచ్చిందన్నారు.. గూగుల్ సంస్థ లేవనెత్తిన సందేహాలకు ఎపి డిజిటల్ కార్పొరేషన్ సరైన సమాధానం ఇవ్వలేక పోయిందన్నారు. దాంతో గూగుల్ మీరు ఇచ్చే ప్రకటనలు ప్రసారం చేయమని, నిలిపివేస్తామి డిజిటల్ కార్పొరేషన్ ను హెచ్చరించిందన్నారు. ఈ విధంగా ప్రభుత్వ సంస్థ ముసుగులో ఎపి డిజిటల్ కార్పొరేషన్‌ను హెచ్చరించిందన్నారు. ఈ విధంగా ప్రభుత్వ సంస్థ ముసుగులో ఎపి డిజిటల్ కార్పొరేషన్ ఈ నాలుగున్నరేళ్లలో దాదాపు రూ. 500 కోట్ల వరకు ప్రజల సొమ్మును జగన్‌రెడ్డి పబ్లిసిటీ పిచ్చికోసం తగలేసిందన్నారు.

# 28 సాయంత్రం ఆలయ కవాట బంధనం

### 29న 9 గంటల నుండి భక్తులకు దర్శనాలు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఆశ్వీయుజ పౌర్ణమి అనగా ది.28.10.2023 శనివారం రాత్రి రాహుగ్రస్త చంద్రగ్రహణము సందర్భంగా ఆలయ వైదిక కమిటీ సూచన మేరకు ఆగమ శాస్త్ర ప్రకారం ప్రధానాలయంతో పాటు ఉపాలయాలు అమ్మవారికి ప్రదోష కాల హారతులు నిర్వహించిన అనంతరం సాయంత్రం 6.30 గంటలకు కవాట బంధనం జరుగుతుంది. 29న ఉదయం 3 గంటలకు ప్రధాన మరియు ఉపాలయాలు కవాట ఉద్ఘాటన చేసి దేవతామూర్తులకు స్నపనాభిషేకములు నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల లోపు ఆర్జిత సేవలు నిలుపుదల చేయడమైనది. ఉదయం 9 గంటల అనంతరం భక్తులకు దర్శనం మరియు ఆర్జిత సేవలు ప్రారంభించడం జరుగుతుంది.



క్యూలైన్ షెడ్డు పనులు పర్యవేక్షిస్తున్న చైర్మన్, ఆశీర్వచన మండపంలో రాష్ట్ర మంత్రి ఉషశ్రీచరణ్

**దసరా నవరాత్రుల పర్యవేక్షణ:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఆశ్వీయుజ మాస దసరా నవరాత్రుల ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణాధికారి, దసరా చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్‌తో కలసి దసరా-2023 ఉత్సవాలను పురస్కరించుకొని జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఇందులో భాగంగా సీతమ్మవారి పాదాల వద్ద కేశఖండ ఏర్పాట్లు, హోల్డింగ్ ఏరియా, ప్రసాదం కౌంటర్లు, స్నాన ఘాట్లు, షవర్లు, క్యూలైన్ ఏర్పాట్లు పార్కింగ్ ప్రదేశాలు తదితరప్రదేశాల వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. వీరితో ఆలయ ఈఈ లింగం రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు. క్యూలైన్లు మరియు షెడ్లు యొక్క పనులను ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు పరిశీలించి, వీలైనంత త్వరగా మరియు అత్యంత పటిష్టంగా నిర్మించాలని ఆలయాధికారులకు సూచనలు చేశారు.

**ఆలయంలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి ఉషశ్రీ చరణ్ రాగా ఆలయాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి అమ్మవారి దర్శనం కల్పించారు.

అనంతరం వీరికి వేదపండితులు ఆశీర్వచనాలు అందచేయగా అధికారులు ప్రసాదము శేషవస్త్రము అందచేశారు.

# విద్యా విధానంలో ఎపి ప్రపంచంతో పోటీపడుతోంది: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యా విధానంలో ఆంధ్రప్రదేశ్ ప్రపంచంతో పోటీ పడుతున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.గత 52 నెలల్లో మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధించిన అపార మేథ ప్రపంచాన్ని ఆశ్చర్య చకితులను చేసింది.ఇది తనకు అత్యంత సంతోషదాయకమైన విషయమే కాక,లక్ష్యసాధనలో అడుగులు తడబడకుండా వేస్తున్నాననే నమ్మకం కలిగిందన్నారు.ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించిన విద్యార్థిని,విద్యార్థులు ఇటీవల అమెరికా పర్యటించారు.వారు ఐక్యరాజ్యసమితి సదస్సుతో పాటు, ప్రపంచబ్యాంకు,ఐఎంఎఫ్:, కొలంబియా విశ్వవిద్యాలయాల సదస్సులు, అంతర్జాతీయ యువజన సమావేశాల్లో పాల్గొన్నారు.ఏపీలో పూర్వ ప్రాథమిక విద్యా విధానం నుంచి ఉన్నత విద్యావరకు తీసుకుని వచ్చిన సంస్కరణలను, సీఎం జగన్ విద్యకు అందించే సహకారాన్ని అమెరికాలో అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడుతూ వివరించారు.అమెరికా శ్వేత భవనంలో వారి యాత్ర సాగింది.సోమవారం సాయంత్రం సీఎం జగన్‌ను ఆయన మజిలీ కార్యాలయంలో కలుసుకుని తమ


సీఎం జగన్‌ను కలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం తరపున అమెరికాలో కీలకసదస్సుల్లో పాల్గొని వచ్చిన విద్యార్థులు

విదేశీయాన ముచ్చట్లు తెలిపారు.మన పాఠశాలల ఆధునీక సదుపాయాల గురించి.మన సీఎంజగన్ గురించి చెబుతున్నప్పుడు అగ్రదేశాల,అభివృద్ధి చెందిన విద్యార్థులు అబ్బురాని గురయ్యారని తెలిపారు.విమానం గురించి వినడం,ఆకాశంలో వెళ్తున్నప్పుడు చూడటం తప్పించి.దానిలో విదేశాలకు వెళ్తామని అనుకోలేదని విద్యార్థులు చెబుతున్నప్పుడు వినడానికి సీఎం జగన్ ముచ్చట పడ్డారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో మీరు మంచి ఫలితాలను సాధించాలని ఆశీస్సు అందించారు.విద్యాశాఖా మంత్రి బొత్స నారాయణ,అమెరికాలో పర్యటించి వచ్చిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు శివలింగమ్మ, చంద్రలేఖ, గణేష్. రాజేశ్వరి, గాయత్రి, రిషితారెడ్డి, యోగీశ్వర్,షేక్ అమ్మాజాన్,మనస్విని సీఎం జగన్‌ను కలుసుకుని తమ అనుభవాలు వివరించారు.

# ప్రజల ద్రోహి జగన్‌రెడ్డికి 5కోట్ల జనానికి యుద్ధం

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెనాయుడు ప్రకటన

**అమరావతి, అక్టోబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్ళుగా జగన్‌రెడ్డి కంటికి వైకాపా ప్రజాప్రతినిదులు కన్పించలేదని, తాడేపల్లి ప్యాలెస్‌లోకి వారికి అనుమతిలేదని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు.పంచాయతీల నిధులు రూ., 8,600 కోట్లు దారిమళ్లింపును ప్రశ్నించిన వైకాపా సర్పంచ్‌లపై లాఠీ చార్జి చేయించారన్నారు. అక్రమం కేసులో జైల్లో పెట్టారనానరు. ఎన్నికలు సమీపించటంతో ఇపుడు వైకాపాలోని ప్రజా ప్రతినిధులపై కపట ప్రేమ ఒలకబోస్తున్నారని దుయ్యబట్టారు. పేదలపై జగన్‌రెడ్డికి కొంగజపం అని పేదలపై చూపేది కపట ప్రేమ అని అన్నారు. పేదలకుజగన్‌రెడ్డిచేసింది నమ్మకద్రోహం అన్నారు.. జగన్‌రెడ్డినిమించిన పెత్తందారుల మరెవరూ లేరన్నారు. పేదల ద్రోహి జగన్‌రెడ్డి మాత్రమే అని విమర్శించారు.

# తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బందోబస్తుకు పోలీసులు సన్నద్ధం

**అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాల ఏర్పాటు**

**ఆయా జిల్లాలు, కమిషనరేట్లకు; డిజి కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం**

**ఎక్కడ ఏంజరిగినా క్షణాల్లో పసిగట్టి చర్యలు తీసుకునే అవకాశం.. హైదరాబాద్‌లో గతంలోనే తొలిసారిగా అమలు**

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీకి వచ్చే నవంబర్ 30న జరగనున్న ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లకు పోలీసు శాఖ సన్నద్ధ మవుతోంది. దేశంలోనే తొలిసారిగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమె రాలను ఏర్పాటు చేయడం, వీటిని ఆయా జిల్లాలు, కమిషనరేట్లలోని కం ట్రోల్ రూంలకు అనుసంధానించడం ఒక ఎత్తయితే అక్కడి వ్యవస్థలను హైదరాబాద్‌లోని డిజి కంట్రోల్ రూంకు నేరుగా అనుసంధానం చేయడం మరోఎత్తు. వాస్తవానికి 2018 అసెంబ్లీ ముందస్తు ఎన్నికల వేళలోనే ఈ ఏర్పాట్లు మొదలయ్యాయని చెప్పాలి. అయితే అప్పట్లో చాలావరకు ఈ ఏర్పాట్లు పూర్తికాలేదు. ఈసారి వీటిని పూర్తిస్థాయిలో పటిష్టంగా అమలు చేసేందుకు పోలీసు శాఖ సమాయత్తమవుతోంది. 2011లో హైదరాబాద్‌లో బల్దియా ఎన్నికల సమయంలో పశ్చిమ మండల పరిధిలో కొన్ని ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా అమలుచేసి ఫలితాలు సాధించిన ఈ హైటెక్ భద్రత ఆ తరువాత 2018 అసెంబ్లీ ఎన్నికల్లో చాలావరకు అమలవగా ఈసారి పూర్తిస్థాయిలో అమలుకానుంది. ఈ వ్యవస్థ వల్ల ఎక్కడ ఏంజరిగినా హైదరాబాద్ నుంచి పసిగట్టి తగిన చర్యలు తీసుకునేందుకు అవకాశం వుంటుందని అధికారులు భావిస్తున్నారు.

ఎన్నికలంటే ఆషామాషీ వ్యవహారం కాదన్న సంగతి అందరికి తెలిసిందే. అందునా అసెంబ్లీ ఎన్నికలంటే మరింత కష్టసాధ్యమైన వ్యవహారమన్నది కూడా విదితమే. ఈ ఎన్నికల నిర్వహణ సర్కారీ విభాగాలకు ముఖ్యంగా శాంతి భద్రతలు పర్యవేక్షించే పోలీసు విభాగానికి కత్తిమీద సాములా వుంటోందనేది బహిరంగ రహస్యమే. ఎ న్నికల సమయంలో అల్లర్లు, గొడవలు, పార్టీల నాయకుల మధ్య బాహాబాహీలు కూడా వుంటాయి. వీటివల్ల సామాన్య జనం ఎన్నో ఇక్కట్లు పడడం, దీనివల్ల పోలింగ్ శాతం తగినంత లేక పోవడంతో పాటు కొన్నిసార్లు ప్రజా జీవనంపై ప్రభావం కూడా చూపడం ఎప్పటి నుంచో జరుగుతోంది. అయితే అల్లర్లు, గొడవలు, ఘర్షణలను ని లువరించేందుకు పోలీసులు చాలా సార్లు బలప్రయోగం చేసిన ఉదంతాలు కూడా వున్నాయి. వీటన్నింటిని నివారించేందుకు పోలీసు శాఖ ముందస్తు కసరత్తులు చేబట్టి నా అనేకానేక కారణాల వల్ల పూర్తిస్థాయిలో ఆశించిన ఫలితాలు సాధించలేక పోయింది. వీటి నివారణకు తొలిసారిగా 2011 బల్దియా ఎన్నికల సమయంలో హైదరా బాద్‌లోని పశ్చిమ మండల పరిధిలో గల సున్నిత, అతి సున్నితమైన కొన్ని ప్రాంతాలలో పోలీసు శాఖ పెద్ద సంఖ్యలో సిసి కెమెరాలు ఏరా ్పటు చేసి వాటిని పోలీసు కంట్రోల్ రూంకు అనుసంధానం చేసింది.

ఈ ప్రాంతాలలో అమర్చిన కెమెరాల వల్ల ఆయా ప్రాంతాలలో జరిగిన పోలింగ్‌తో పాటు అక్కడ జరిగిన అన్ని ఘటనలు పో లీసు కంట్రోల్ రూంలోని అధికారులు నేరుగా తెలుసుకునేందుకు వీలు కలిగింది. దీనివల్ల ఆయా ప్రాంతాలలో కొన్ని అవాంఛనీయ ఘటనలను పోలీసులు ముందుగానే నివారించ గలిగారు. సిసి కెమెరాలు వున్న ప్రాంతాలలో పోలీసుల నిఘా వున్నా కంట్రోల్ రూంలోని అధికారుల నిరంతర పర్యవేక్షణ వల్ల అల్లరిమూకల కదలికలను ముందుగానే పసిగట్టేందుకు వీలు కలిగింది. దీనివల్ల ఆయా ప్రాంతాలలో ఎలాంటి గొడవలు లేకుండా ఎన్నికలు సాఫీగా జరిగాయి. 2011 బల్దియా ఎన్నికల వేళ హై దరాబాద్‌లో వందల సంఖ్యలో మాత్రమే సిసి కెమెరాలు వుండేవి. ఆ తరువాత 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన సమయంలో తొలిసారిగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల నాటికి హైదరాబాద్‌లో వేల సంఖ్యలో సిసి కెమెరాలు ఏర్పాటయ్యాయి. ఆ సమయంలో మరికొన్ని ప్రాంతాలకు హైటెక్ భద్రతను విస్తరించారు. ము ఖ్యంగా పాతబస్తీలో ఈ వ్యవస్థ వల్ల పోలీసు శాఖకు చాలా వరకు మేలు జరిగిందని చెప్పాలి. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పోలీసు విభాగం ఇదివరకెన్నడూ లేనంతగా బలోపేతం అవడంతో పాటు దేశంలోని ఏ పోలీసు శాఖకు లేనంత సాధన సంపత్తిని సొంతం చేసుకుంది. ఇందులో మొదటగా చెప్పాల్సింది లక్షల సంఖ్యలో వున్న సిసి కెమెరాలు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడు ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల ఆధ్వర్యంలో 30 లక్షల వరకు సిసి కెమెరాలు వున్నాయంటే వీటికి లభిస్తున్న ప్రాధాన్యత ను ఊహించుకోవచ్చు. ఇదే సమయంలో నిత్యం కొన్ని వందల సిసి కెమెరాలు ఎక్కడో ఒకచోట ఏర్పాటవుతూనే వున్నాయి.

ఇక పోలీసు శాఖ ఆధ్వ ర్యంలో అన్ని ముఖ్యమైన కూడళ్లు, కీలక ప్రాంతాలు, ప్రాముఖ్యం వున్న ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వీటిని నేరుగా ఆయా పోలీసు స్టేషన్లలో ఏర్పాటు చేసిన వ్యవస్థలకు అనుసంధానం చేసింది. అక్కడి నుంచి జిల్లా పోలీసు, కమిషనరేట్లలోని కంట్రోల్ రూంలకు అనుసంధానం చేశారు. ఈ వ్యవస్థలను ని రంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా కొందరు సిబ్బందిని 24 గంటలు పనిచేసేలా నియమించారు. జిల్లా పోలీసు, కమిషనరేట్లలోని పోలీసు కంట్రోల్ రూంలలో వున్న వ్యవస్థలను హైదరా బాద్‌లోని డిజి కంట్రోల్ రూంకు అనుసంధానించారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా వున్న లక్షలాది సిసి కెమెరాలను డిజి కంట్రోల్ రూంతో పాటు బంజారాహిల్స్‌లో కొత్తగా ఏర్పాటైన కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయడం దేశంలో ఇదే తొలిసారిగా చెప్పాలి.

# తెలంగాణకు పట్టిన పీడ వచ్చే నెల 30న విరగడ



## అవినీతి సొమ్ముతో గెలుపొందాలని కెసిఆర్ కుట్ర
## ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చడానికి బిజెపి కూడా..
## అర్థంకాని అసదుద్దీన్, అక్బరుద్దీన్ అసహనం
## మీడియాతో మాట్లాడిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణకు పట్టిన పీడ 30నవంబర్‌న విరగ అవుతుందని తెలంగాణ విముక్తి కలిగే తేదిని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించిందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకటన వెలువడిన వెంటనే స్పందించారు. న్యూఢిల్లీలో సోమవారం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు మంచి రోజులు రాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే విజదశమిని ఉత్సా హంగా జరుపుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు రాబోతున్నాయని ఆమె అన్నారు. తెలంగాణలో గత తొమ్మిదేళ్ళుగా కెసిఆర్ కుటుంబం లక్షకోట్లు కొల్లగొట్టిందని పదివేల ఎకరాల భూములు దురాక్రమణ చేశారని ఆయన ఆరోపించారు. సచివాలయం, అమరజ్యోతి స్థూప నిర్మాణంలో కూడా కెసిఆర్ కుటుంబం దోపిడి చేసిందని నిందించారు. అవినీతి సొమ్ముతో కెసిఆర్ గెలుపొందాలని కుట్రలు చేస్తున్నాడని రేవంత్‌రెడ్డి విమర్శించారు.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ప్రకటించగానే కెసిఆర్ చలిజ్వరం వచ్చింది. కెసిఆర్ ఇక విశ్రాంతి తీసుకొనే సమయం ఆసన్నమైనది. ఆయన ఇక ఫాంహౌజ్ నుంచి బయటకు రావాల్సిన అవసరంలేదు. తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ఎవరిని గెలిపించాలో ఇప్పటికే ప్రజలు నిర్ధారణకు వచ్చారని అన్నారు. డిసెంబర్ నెలలో అద్భుతం జరగబోతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతున్నదని రేవంత్ జోస్యం చెప్పారు. పదేళ్ళలో కెసిఆర్ పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ఆయన ఆవేదన చెందారు. కెసిఆర్ కుటుంబం మాత్రమే శ్రీమంతులైనారని ఆయన అన్నారు. ప్రజలకు ఒరిగింది ఏమి లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రతి మహిళకు 2,500 రూపాయలు నెలకు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు.రూ.500కు గ్యాస్ సిలెండర్ అందిస్తామని చెప్పారు. ఇంటి నిర్మాణంకు ఐదులక్షల రూపాయల నగదు ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తాం. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణసౌకర్యం కల్పిస్తాం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం తో పదిలక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని అన్నారు. ప్రతి రైతుకు కౌలురైతుకు సంవత్సరానికి ప్రతి ఏటా 15వేల రూపాయలు అందిస్తాము. సంపద పెంచుతాం పేదలకు పంచుతాం ఇది మా కాంగ్రెస్ విధానం అని ఆయన చెప్పారు. అధికారం కోల్పోతున్నామన్న భయం బిల్లా రంగాలలో మొదలైంది అన్నారు. అందుకే స్థాయి లేకపోయినా సోనియా రాహుల్‌ను విమర్శిస్తున్నారు. బిల్లా రంగాలకు సూటిగా సవాల్ విసురుతున్నా 2014 నుంచి 2023 వరకు బిఆర్ఎస్ పాలనలో మీరు చేసిన అభివృద్ధితో మీరు చర్చకు రండి 2004నుంచి 2014 వరకు మేం చేసిన అభివృద్ధితో చర్చలకు వస్తాం తేది చెప్పండి అరవీరుల స్థూపం వద్ద చర్చకు మేం సిద్ధం మీరు సిద్ధమా అని ప్రశ్నించారు. అక్బరోద్దిన్ అసదోద్దిన్ ఎందుకు అసహనం వ్యక్తం చేస్తున్నారో అర్థం కావట్లేదు అని అన్నారు. వారు ఎవరి పక్షాన నిలబడ్డారో ఎవరికి మద్దతుగా నిలుస్తారో తేల్చుకోవాలి అని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చేందుకు బిజెపి ప్రయత్నంచేస్తున్నది, 2018న బిజెపి చేసింది కూడా ఇదే అని ఆయన అన్నారు. బిజెపి బిఆర్ఎస్ ఫెవికాల్ బంధం ప్రజలకు అర్థమైంది కాంగ్రెస్ గెలుపును అడ్డుకునేందుకే బిజెపి బిఆర్ఎస్ డ్రామాలు చేస్తున్నాయి అని రేవంత్ భాష్యంచెప్పారు. 105 నియోజకవర్గాల్లో 2018లో డిపాజిట్లు కోల్పోయిన పార్టీ బిజెపి అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ బిజెపి కుట్రలు తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతి తెలంగాణ బిడ్డపై వుంది అని ఆయన అన్నారు.

### కల్వకుంట్ల స్కామ్లీకి కౌంట్‌డౌన్

కల్వకుంట్ల స్కామ్లీకి ఇక కౌంట్‌డౌన్ ప్రారంభమైందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికపై ట్వీట్ చేశారు. ఇదీ దగాపడిన యువత ఆగమైన అన్నదాత కన్నెర చేస్తూ చెప్తున్న కౌంట్ డౌన్. మోసపోయిన దళితుడు, రక్షణలేని ఆడకూతురు చెప్తున్న కౌంట్‌డౌన్‌ఇది. ఇది కన్నీళ్ళు పెట్టిన సర్కారీ బడి చిన్నారి పింఛన్ కోసం కాళ్ళరిగేలా తిరగబడిన పెద్ద మనిషి చేస్తున్న కౌంట్ డౌన్. ఇది నిలువ నీడలేని పేద కుటుంబం, మాట్లాడే స్వేచ్ఛలేని మేధావి వర్గం నినదిస్తున్నకౌంట్‌డౌన్ . ఈ 52రోజులు కౌంట్‌డౌన్ నాలుగు కోట్ల ప్రజలు మీ నియంతసర్కార్ కు రాస్తున్న మరణశాసనం.




# ఓటు ఆయుధంతో అధికార పార్టీని ఓడించండి

## బిఎస్‌పి అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు

**హైదరాబాద (గన్‌ఫౌండ్రి), అక్టోబరు 9, ప్రభాతవార్త:** దొరల పాలనను తరిమికొట్టి, కాన్షీరాం పోరాటబాటలో బహుజన తెలంగాణను సాధించుకుని ప్రగతి భవన్‌పై నీలా జెండాను ఎగుర వేసేందుకు ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని బహుజనులకు తెలంగాణ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు నిచ్చారు.నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో సోమవారం కాన్షీరాం 17వ వర్ధంతి సభలో బిఎస్‌పి ఎన్నికల నగరాను ఏర్పాటు చేసింది. ముందుగా కాన్షీరాం చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నలుమూల నుండి పెద్దఎత్తున బహుజనులు తరలి రావడంతో అధికార పార్టీకి చెమ్మటలు పడుతున్నాయన్నారు. ఎన్నో సంవత్సరాల కల బహుజన్ సమాజ్‌తో తీరనున్నందన్నారు. గడిల పాలనను ఓటు అనే ఆయుధంతో తరిమి కొట్టాల న్నారు. రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతంజీ మాట్లాడుతూ తెలంగాణలో బహుజన సమాజం రావాలంటే బిఎస్‌పి అభ్యర్థుల ఏనుగు గుర్తుకు ఓటు వేయాలన్నారు. మొదటి దఫాలో ప్రకటిం చిన 20 మంది బిఎస్‌పి అభ్యర్థులు ప్రసంగించారు. మరో 90సీట్లకు త్వరలోనే అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి బిఎస్‌పి నాయకులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలను మోసం చేస్తున్న పార్టీలను ఓటుతో ఓడించాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు దయానంద్, బిఎస్‌పి కోఆర్డినేటర్ మంద ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎన్నిక వివాదం
# తీర్పు నేటికి వాయిదా

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** మంత్రి శ్రీనివాసగౌడ్ ఎన్నిక వివాదంపై తీర్పు వాయిదా పడింది. ఈ మేరకు తీర్పును మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర హైకోర్టు వెల్లడించింది. శ్రీనివాసగౌడ్ ఎన్నిక చెల్లదంటూ 2019లో మహబూబ్‌నగర్‌కు చెందిన రాఘవేంద్రరాజు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శ్రీనివాసగౌడ్ 2018లో ఎన్నికల సందర్భంగా సమర్పించిన అఫిడవిట్‌లో తన ఆస్తులు, అప్పుల గురించి తప్పుడు సమాచారం అందించారని రాఘవేంద్రరాజు హైకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో ఆయనను ఎమ్మెల్యేగా అనర్హునిగా ప్రకటించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. ఎన్నికల అఫిడవిట్‌ను ఒకసారి రిటర్నింగ్ అధికారికి సమర్పించి మళ్లీ వెనక్కి తీసుకుని సవరించి అందజేశారని పేర్కొన్నారు. ఇది చట్టవిరుద్ధమనీ, ఆయన ఎన్నికను రద్దు చేయాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు.



# మిషన్ భగీరథ వైస్‌చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉప్పల వెంకటేష్

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైఎస్ చైర్మన్ పదవీబాధ్యతలను ఉప్పల్ వెంకటేష్ స్వీకరించారు. సోమవారం ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ ప్రధాన కార్యాలయంలో మిషన్ భగీరథ ఈఎన్‌సి కృపాకర్‌రెడ్డి సమక్షంలో ఉదయం 11గంటలకు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మిషన్‌భగీరథకు వైఎస్ చైర్మన్‌గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందని, తనను వైఎస్ చైర్మన్‌గా నియమించినందుకు సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌కు ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, రాష్ట్ర ఎవిఓపిఏ అధ్యక్షులు మలిపెద్ది సురేష్‌లుతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# కామ్రేడ్లకు చెరో రెండు సీట్లు!

## అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్సీలు ఇస్తామంటున్న కాంగ్రెస్

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీతో కమ్యూనిస్టుల పొత్తుల అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. రాష్ట్రంలో సీపీఐ, సీపీఎం పార్టీలకు కాంగ్రెస్ చెరి రెండు సీట్లను ఇవ్వడానికి కాంగ్రెస్ సుముఖంగా ఉంది. అయితే తమకు కనీసం చెరో మూడు స్థానాలు ఇవ్వాలని కమ్యూనిస్టులు పట్టుబడుతున్నారు. మొదటిసారిగా కమ్యూనిస్టులతో చర్చలు జరిగిన సమయంలో కేవలం ఒక్కో సీటు మాత్రమే ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది. ఆ తరువాత చెరో సీట్లు ఇవ్వడానికి కాంగ్రెస్ నేతలు సిద్ధమయ్యారు. వాస్తవంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెస్‌తో పొత్తులపై చర్చల సందర్భంగా రెండు పార్టీలు కూడా తమకు చెరో 5 స్థానాలను కేటాయించాలని కోరాయి. అయితే చెరి 5 స్థానాలు ఇవ్వడానికి కాంగ్రెస్ సుముఖంగా లేకపోవడంతో కమ్యూనిస్టులు తమకు కనీసం చెరో 3 స్థానాలను కేటాయించాలని కాంగ్రెస్‌ను కోరాయి. అయితే కాంగ్రెస్ మాత్రం సీపీఐ, సీపీఎం పార్టీలకు చెరో రెండు సీట్లు ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదని స్పష్టం చేసింది. మూడు సీట్ల గురించి ప్రస్తుతం కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య చర్చలు మధ్యలో నిలిచిపోయాయి. తాఉ అధికారంలోకి వచ్చిన తరువాత మరో రెండు ఎమ్మెల్సీను ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఒప్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే సీపీఎం, సీపీఐ నేతలతో కాంగ్రెస్ నాయకులు ఈ ఆదివారం లోపు మరోసారి చర్చలు జరిపి పొత్తులను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ పొత్తుల సమయంలోనే ఇరువురు పూర్తిస్థాయిలో చర్చించి పొత్తులకు సంబంధించిన సీట్లను ఫైనల్ చేయనున్నారు. సీపీఎం మిర్యాలగూడ, భద్రాచలం, ఇబ్రహీంపట్నం, పాలేరు, మధిర నియోజకవర్గాలను ఇవ్వాలని కోరింది. వాటిలో మిర్యాలగూ, భద్రాచలం నియోజకవర్గాలను సీపీఎంకు కేటాయించాలని నిర్ణయించినట్టు సమాచారం. అయితే భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ సీటు అయినప్పటికీ అక్కడ గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి పొడెం వీరయ్యను పినపాక నియోజకవర్గానికి పంపాలని కాంగ్రెస్ నిర్ణయించినట్టుగా తెలిసింది. సీపీఐ కూడా 5 సీట్లను కోరింది. ఖమ్మంలోని కొత్తగూడెం, వైరా అసెంబ్లీ స్థానాలతోపాటు నల్లగొండలోని మునుగోడు, ఆదిలాబాద్ జిల్లాలో బెల్లంపల్లి, కరీంనగర్ జిల్లాలో హుస్నాబాద్ అసెంబ్లీ స్థానాలను సీపీఐ కోరుతోంది. అయితే ఖమ్మంలో రెండు సీట్లను ఇవ్వలేమని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. కొత్తగూడెం ఒక్క సీటు అలాగే నల్లగొండలోని మునుగోడు సీటును ఇవ్వడానికి కాంగ్రెస్ సుముఖంగా ఉన్నట్టు చెప్పింది. అయితే వాటితోపాటు హుస్నాబాద్ సీటును కూడా ఇవ్వాలని సీపీఐ పట్టుబడుతోంది. ఆదివారం లోపు కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల చర్చలు కొలిక్కివచ్చే అవకాశం ఉంటుందని ఇరు పార్టీల నేతలు చెబుతున్నారు కమ్యూనిస్టులు కోరినన్ని సీట్లు ఇవ్వకపోయినప్పటికీ వారికి నష్టం జరగకుండా తగినవిధంగా కాంగ్రెస్ చర్చలు జరుగుతాయని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# బతుకమ్మ, దసరాకు టిఎస్ఆర్టీసి సన్నద్ధం

## పోలీస్, రవాణా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం
## వైట్ నంబర్‌ప్లేట్ వాహనాల్లో ప్రయాణించొద్దు : విసి సజ్జనార్



**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** బతుకమ్మ, దసరా పండుగలకు ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సిద్ధమైంది. ఈనెల 13 నుంచి 24 వ తేదీ వరకు 5265 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిన సంస్థ ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తోంది. అందులో భాగంగానే సోమవారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో సోమవారం టీఎస్ఆర్టీసీ ఎండి వీసీ సజ్జన్నార్ అధ్యక్షతన పోలీస్, రవాణా శాఖ అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సజ్జన్నార్ మాట్లాడుతూ టీఎస్ఆర్టీసీకి పోలీసు, రవాణా శాఖలు ఎంతగానో సహకరిస్తున్నాయనీ, ముఖ్యంగా పండుగల విషయంలో సంస్థ ఉద్యోగులతో కలసి వారు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. సంస్థకు వస్తోన్న ఫలితాల్లో పోలీస్, రవాణా శాఖల పాత్ర కూడా ఉందనీ, గతంలో మాదిరిగానే ఈ దసరాకు ఆయా శాఖలు సహకరించాలని కోరారు. బతుకమ్మ, దసరా పండుగలకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామనీ, ఈనెల 20 నుంచి 23 వరకు రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉండటంతో ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించారు. గత దసరా కన్నా ఈసారి అదనంగా దాదాపు 1000 బస్సులను అదనంగా తిప్పుతున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ప్రయాణికులు వైట్ నంబర్‌ప్లేట్ కలిగిన ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణిం చవద్దని సూచించారు.

ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్‌రోడ్, ఎల్బీనగర్, ఆరాంఘర్, కూకట్‌పల్లి, గచ్చిబౌలి, బోయిన్‌పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బోరబండ, శంషాబాద్‌లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. బతుకమ్మ, దసరా ప్రత్యేక సర్వీసులలో ముందస్తు రిజర్వేషన్‌ను సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో చేసుకోవాలని కోరారు. దసరా స్పెషల్ సర్వీసులకు సంబంధించి పూర్తి సమాచారం కోసం టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్లను సంప్రదించాలని ఈ సందర్భంగా సజ్జనార్ కోరారు.

# విలీనం తప్ప గత్యంతరం లేదా?

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ పరిస్థితి ఏమిటి? కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలంటూ పలు సార్లు ప్రతిపాదనలు చేసినా ఫలితం లేదు. ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్‌ను ప్రకటించింది. కానీ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ నుంచి ఉలుకుపలుకు లేదు. పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై నేతలు మండిపడుతున్నారు. తమకు భవిష్యత్తు ఉంటుందని పార్టీలోకి వస్తే, పార్టీనే మూసేసే స్థితికి వచ్చిందంటూ మండిపడుతున్నారు. ఇటీవల కాలంలో షర్మిల చేస్తున్న

## ఆ ప్రకటనతో వైఎస్సార్‌టిపికి దూరమవుతున్న నేతలు
## డెడ్‌లైన్ దాటినా కాంగ్రెస్ నుంచి స్పందన కరవు
## పార్టీని నడపలేని పరిస్థితి ఏర్పడిందా?

ప్రకటనలు నేతలను, కార్యకర్తలను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలతో విలీనానికి సంబంధించి డెడ్‌లైన్ విధించింది. కానీ అక్కడి నుంచి ఎవరూ స్పందించడం లేదు. అయితే ఏం చేయాలన్నదానిపై స్పష్టత లేదు. తెలంగాణలో వైఎస్ఆర్ వారతసత్వపు రాజకీయ ముద్ర చూపించాలనే ఆశతో పార్టీ స్థాపించి, ప్రస్తుతం కొనసాగిస్తున్న షర్మిల కాంగ్రెస్‌లో విలీనం చేయాలనుకున్న ఆలోచన లాభం చేస్తుందా? నష్టం చేస్తుందా అన్న అంశాలపై ప్రస్తుతం చర్చ జరుగుతుంది. పార్టీ నడపలేక మూసేస్తుందంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

పార్టీని ప్రారంభించిన రోజులలో సిఎం కెసిఆర్‌తో పాటు అన్ని పార్టీలపై దాడికి దిగిన షర్మిల ప్రస్తుతం ట్విట్టర్‌లపై పరిమితం అయిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతుతున్నాయి. తానొక్కతే కెసిఆర్‌ను మట్టికరిపిస్తానని, తన పార్టీని అధికారంలోకి తీసుకుని వస్తానంటూ ఆర్భాటపు ప్రకటన చేశారు. కానీ నేడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. తాను అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు కష్టాలుండవని, ఉద్యోగులకు మంచి రోజులని, ఉద్యమకారులను ప్రాధాన్యత ఉంటుందని, వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తానని ఎంతో ఆర్భాటపు ప్రకటనలు చేశారు. ఇప్పుడు విలీనం ప్రకటనతో షర్మిల మాటలు గాలిమాటలుగానే మిగిలిపోయాయన్నది స్పష్టంగా తేలిపోయింది. కాంగ్రెస్ పార్టీలో విలీనం అయ్యేందుకు ఎప్పుడు అనుమతి ఇస్తారో అన్నదానిపై షర్మిల ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

పార్టీ విలీనంపై కాంగ్రెస్ పార్టీ నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. ఇప్పుడు ఏం చేయాలన్నది షర్మిలకు తోచడం లేదని పలువురు నేతలు అంటున్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌ను రెండు మూడు సార్లు కలిసింది. మొదటి సారి కలిసినప్పుడు కాంగ్రెస్ పార్టీలో విలీనం అవుతుందని అందరూ భావించారు. అలాంటిది ఏమీ ఉండదంటూ షర్మిల ప్రకటించారు. ఆ తరువాత ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీతో భేటి అవ్వడంతో పార్టీ విలీనం తప్పదని తేలిపోయింది. ఆ తరువాత షర్మిల కాంగ్రెస్ పార్టీకి డెడ్‌లైన్ విధించింది. సెప్టెంబరు 30వ తేది వరకు కాంగ్రెస్‌కు డెడ్‌లైన్ విధించింది.

సెప్టెంబరు 30వ తేది తరువాత ఎలాంటి స్పందన రాకపోతే ఒంటరిగానే పోటీచేస్తానని ప్రకటించింది. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో ఒంటరిగా బరిలోకి దిగుతుందా? లేదంటే ? సొంతగా పోటీ అన్న విషయాలు పార్టీలోని కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తున్నాయి. అయితే విలీనానికి షర్మిల మొగ్గుచూపుతుంది. అయితే షర్మిల సొంత పార్టీని నడపలేకపోతుందని, అందుకే విలీనానికి వెంపార్లడుతుందన్న అంశం పార్టీ నేతలతో పాటు కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తుంది. ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ పిలుస్తుందా? ఎప్పుడు విలీనం చేద్దామా అన్నదానికి షర్మిల ఎదురుచూడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

# ప్రభుత్వరంగ బ్యాంకులకు 12 మంది ఇడిల నియామకం

- చీఫ్ జనరల్ మేనేజర్, జనరల్ మేనేజర్లకు పదోన్నతులు
- కేంద్ర కేబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆమోదముద్ర

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** దేశంలోని పలు ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ల (ఇడి) నియామకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం వివిధ బ్యాంకుల్లో చీఫ్ జనరల్ మేనేజర్లు, జనరల్ మేనేజర్లుగా పనిచేస్తున్న వారికి పదోన్నతులు కల్పించి వారిని ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లుగా నియమించినట్లు సమాచారం. ఈ మేరకు కేబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆమోద ముద్ర వేసినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. అధికారవర్గాల వివరాల ప్రకారం ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర జనరల్ మేనేజర్గా పనిచేస్తున్న సంజయ్‌రుద్రను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా నియమితులయ్యారు. అదే బ్యాంకు నుండి మరో జనరల్ మేనేజర్ విజయ్‌కుమార్ కాంబ్లే యూకో బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా నియమించగా, కెనరా బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్గా వ్యవహరిస్తున్న భవేంద్రకుమార్‌ను అదే బ్యాంకునకు ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా పదోన్నతి కల్పించారు. అలాగే పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో చీఫ్ జనరల్ మేనేజర్గా పనిచేస్తున్న బిభుప్రసాద్ మహాపాత్రాను అదే బ్యాంకులో ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగాను, జనరల్ మేనేజర్గా పనిచేస్తున్న రవిమెహ్రాను పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకకు ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజీవ్ మిశ్రాను బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా, బ్యాంక్ ఆఫ్ బరోడాలో చీఫ్ జనరల్ ఏనేజర్ బ్రజేశ్‌కుమార్‌సింగ్ ఇండియన్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా నియమితులయ్యారు. వచ్చే ఏడాది మార్చి నెలలో ఈయన బాధ్యతలు చేపట్టనున్నారు. అదేవిధంగా ఇండియన్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ రోహిత్‌రిషిని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా నియమించారు. ఈయన వచ్చే నెల నవంబరులో బాధ్యతలు చేపట్టనున్నారు. వీరితోపాటు బ్యాంక్ ఆఫ్ బరోడాకు లాల్‌సింగ్, ఇండియన్ బ్యాంక్‌కు శివ్ భజరంగ్‌సింగ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు మహీంద్రదోహారే, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌కు ధనరాజ్‌ను ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లుగా నియమించింది.

# ఈ యేడాదే తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఖాయం

## నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణ ఎన్నికలలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని నిజామబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 25 సీట్లు వచ్చినా...60 సీట్లు వచ్చినా తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కామారెడ్డితో సహా ఆర్మూర్, కోరుట్లా పార్టీ ఎక్కడ నుంచి పోటీ చేయమంటే అక్కడ నుంచి పోటీకి తాను సిద్ధమన్నారు. బిఆర్ఎస్‌తో కలిసి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ప్రసక్తే లేదన్నారు. కెసిఆర్‌తో కలిసే ప్రసక్తి లేదని స్వయంగా ప్రధాని మోడి చెప్పారని గుర్తు చేశారు. తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి బిజెపి అగ్రనేతలు రాబోతున్నారన్నారు.

# ముగ్గురు వ్యవసాయ అధికారులపై వేటు

## యూరియా కొరతపై దర్యాప్తు
## నిల్వలపై తప్పడు నివేదికలు

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణలో యూరియా కొరత విషయంలో దర్యాప్తు కొనసాగుతోంది. నిల్వలు ఉన్నా కొరత ఎందుకు ఏర్పడిందనేదానిపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే వ్యవసాయ అధికారులపై వేటు పడింది. రాష్ట్రంలోని నల్లగొండ జిల్లాలో యూరియా కొరత రిపోర్టుల అంశంపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు దర్యాప్తు జరుగుతోంది. యూరియా కొరత ఉందని నల్లగొండ జిల్లాల్లోని పలు మండలాల్లో ఇటీవల కాలంలో రైతులు ఆందోళన చేశారు. అయితే ఎలాంటి యూరియా కొరత లేదని 14 వేల టన్నుల యూరియా నిల్వ ఉందంటూ వ్యవసాయ శాఖ కమిషనర్‌కు నల్లగొండ జిల్లా అధికారులు నివేదికను సమర్పించారు. మరోపక్క యూరియా కొరతపై రైతులు చేసిన ఆందోళనలపై జిల్లా కలెక్టరు విచారణ జరిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారితో కలిసి కలెక్టరు జిల్లాలోని సంబంధిత ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, ఎరువుల డీలర్లు, వ్యాపారుల వద్ద ఉన్న యూరియా నిల్వలను క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. కేవలం కేవలం అధికారుల సమన్వయ లోపం కారణంగా రైతులు ఆందోళనలు చేశారంటూ జిల్లా కలెక్టరు ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. కేవలం 2 వేల టన్నుల యూరియా మాత్రమే ఉన్నట్లు గుర్తించి ఆ మేరకు నివేదికలో ఈ విషయాన్ని పేర్కొన్నారు. అయితే అధికారులు యూరియా 14 వేల టన్నులు ఉందంటూ తప్పుడు నివేదికలు అందించడాన్ని సంబంధిత వ్యవసాయ శాఖ కమిషనర్ సీరియస్‌గా తీసుకున్నారు. అంతేకాకుండా నివేదిక అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారించడంపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో నల్లగొండ జిల్లా దేవరకొండ ఏడీఏ వీరప్ప, జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ టెక్నికల్ ఏవోపి గిరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్‌లను సస్పెండ్ చేశారు. ప్రస్తుతం తప్పుడు నివేదికల అంశంపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. ఇది పూర్తయితే మరికొందరిపై వేటు పడే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# బొగ్గు గని దీపావళి బోనస్‌కు కోల్ ఇండియా గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** బొగ్గు గని కార్మికులకు దీపావళి బోనస్ చెల్లించేందుకు కోల్ ఇండియా లిమిటెడ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోల్ ఇండియా యాజమాన్యం, జాతీయ కార్మిక సంఘాల మధ్య తాజాగా జరిగిన చర్చల్లో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా సింగరేణి కార్మికులకు 85 వేల రూపాయల చొప్పున దీపావళి బోనస్‌ను చెల్లించేందుకు అంగీకారం కుదిరింది. గత ఏడాది సింగరేణి కార్మికులకు 76,500 రూపాయల చొప్పున బోనస్ చెల్లించగా, ఈ ఏడాది దీపావళికి 85 వేల రూపాయలు చెల్లించేందుకు కోల్ ఇండియా యాజమాన్యం అనుమతినిచ్చింది.

# 19న చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ 'సద్భావన'

## మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వెంటనే అమలుపరచండి
## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** రాజీవ్‌గాంధీ సద్భావన కార్యక్రమాలు ఈనెల 19న చార్మినార్ వద్ద చేపట్టడం జరుగుతుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ తెలిపారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన సోమవారం మాట్లాడుతూ సమాజంలో విశిష్ట సేవలు అందించిన వారికి అవార్డులు అందిస్తామని ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ తెలంగాణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది కావున ఈరోజు నుంచి ఎన్నికల కోడ్ ఆఫ్ కాండక్ట్ స్టార్ట్ అయిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఖర్చులతో ఏర్పాటు చేసిన ప్రచార హోర్డింగ్ ఇతర ప్రచారాలు అన్ని వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై ప్రధాన మంత్రి మోదీ, ముఖ్యమంత్రి ఫోటోలతో ఉండే ప్రచారాలను తొలగించాలని కోరారు. రాజకీయపార్టీలకు ప్రచారంలో సమాన అవకాశాలు కల్పించాలని ఆయన ఎన్నికల సంఘంకు విజ్ఞప్తి చేశారు.ఓటర్ల జాబితా లోపరహితంగా అత్యంత చక్కగా తయారించామని ఎన్నికల అధికారులు చెబుతున్నారు కానీ ఓటర్ల జాబితాలో చాలా వరకు తప్పులు ఉన్నాయి. స్పెషల్ సమ్మరి ఓటర్ల పరిశీలన అంటే ఇంటింటికి తిరిగి పరిశీలించాలని ఆయనఅన్నారు.

# విరాట్ కోహ్లికి గోల్డ్ మెడల్... ఎందుకో తెలుసా..?

**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచకప్‌లో టీంఇండియా శుభారభం చేసింది. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. అసీస్ నిర్దేశించిన 200పరుగుల లక్ష్య చేధనలో రోహిత్, ఇషాన్ కిషన్, శ్రేయల్ అయ్యర్, విఫలమైనా కోహ్లి (85), కేఎల్ రాహుల్ (97) నిలదొక్కుకుని భారత్‌కు అద్భుతమైన విజయాన్ని అందించాడు. ఈమ్యాచ్‌లో కోహ్లి బ్యాటింగ్‌లోనే కాదు ఫీల్డింగ్‌లోనూ అదరగొట్టాడు. ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ కూడా మంచి డ్రైవ్‌లు చేశారు.



ఈనేపథ్యంలో మ్యాచ్‌లో అత్యుత్తమ ఫీల్డింగ్ చేసిన ఆటగాడికి ''బెస్ట్ ఫీల్డర్ ఆఫ్ ది మ్యాచ్ '' అవార్డుతోపాటు గోల్డ్ మెడల్ ఇవ్వాలని భారత ఫీల్డింగ్ కోచ్ దిలీప్ నిర్ణయిచారు. ఈఅవార్డు కోసం కోహ్లి, శ్రేయస్, ఇషాన్ పోటీ పడగా.. చివరకు విరాట్‌కు అవార్డు దక్కింది. బుమ్రా బౌలింగ్‌లో అసీస్ ఓపెనర్ మిచెల్ మార్ష్ (0) ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో ఉన్న కోహ్లి మెరుపు వేగంతో డ్రైవ్ చేసి అందుకున్నాడు. దీంతో అతడిని బెస్ట్ ఫీల్డర్‌గా ఎంపిక చేశారు. ఇషాన్ శ్రేయస్ అయ్యర్ కూడా బాగా ఫీల్డింగ్ చేశారని దిలీప్ ప్రశంసించాడు.

గోల్డ్‌మెడల్ విజేతగా కోహ్లి పేరుతో ప్రకటించగానే భారత ఆటగాళ్లందరూ కేరింతలు కొట్టారు. అనంతరం కోచ్ దిలీప్ గోల్డ్‌మెడల్ బహుకరిస్తుంగా..కోహ్లి మెడలో వేయాలని కోరాడు. దీంతో బంగారు పతకాన్ని కోహ్లి మెడలో వేశాడు. అనంతరం ఫోటోలకు ఫోజులిచ్చారు.



# న్యూజిలాండ్ వరుసగా రెండో విజయం

## నెదర్లాండ్‌పై 99పరుగుల తేడాతో గెలుపు

## ఐదువికెట్లు పడగొట్టిన బౌలర్ మిచెల్ శాంటర్న్

## పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన కివీస్

**హైదరాబాద్:** వన్డేప్రపంచ కప్ 2023లో న్యూజిలాండ్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ గెలుపొందింది. ఉప్పల్‌వేదికగా నెదర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 99పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో ప్రపంచ కప్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని పదిలం చేసుకుంది. 323పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్46.3 ఓవర్లలో 223పరుగులకు ఆలౌటైంది. నెదర్లాండ్ బ్యాటర్లలో కోలిన్ అంకెర్మాన్ (69: 73బంతుల్లో, 5ఫోర్లు ) అర్థశతకంతో రాణించగా మిగిలినవారు విఫలం అయ్యారు. కివీస్ బౌలర్లలో మిచెల్ సాంటర్నర్ ఐదువికెట్లతో నెదర్లాండ్ పతనాన్ని శాసించగా మాట్ హెన్రీ మూడు వికెట్లు, రచిన్ రవీంద్ర వికెట్ పడగొట్టారు.

అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7వికేట్ల నష్టానికి 322 పరుగులు చేసింది. కివీజ్ బ్యాటర్లలో విల్‌యంగ్ (70: 80బంతుల్లోన్ల 7ఫోర్లు,2సిక్స్‌లు),టామ్ లాథమ్ (53: 46బంతుల్లో 6ఫోరున్ల , 1సిక్స్ ), రచిన్ రవీంద్ర (51: 51బంతుల్లో 3ఫోర్లు ,1సిక్స్ )ఆఫ్ సెంచరీలు చేశారు.

డారిల్ మిచెల్ (48: 47బంతుల్లో 5ఫోర్లు , 2సిక్స్‌లు )త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. డేవాన్ కాన్వే (32) రాణించగా ఆఖరి ఓవర్లో మిచెల్ సాంట్నర్ (36: 17బంతుల్లోన్ల 3ఫోర్లు ,2సిక్స్‌లు )దూకుడుగా ఆడటంతో కివీస్ స్కోర్ మూడు వందలు దాటింది. నెదర్లాండ్ బౌలర్లలో ఆర్యన్ దత్, పాల్ వాన్ మీకెరెన్, రోలోఫ్ వాన్‌డెర్ మెర్వేలు తలా రెండు వికెట్లు తీయగా బాస్‌డి లీడే ఓవికెట్ పడగొట్టాడు.

# స్పోర్టింగ్ నేషన్‌దిశగా భారత్ పయనం

## అందుకు ఆసియా క్రీడల ఫలితాలే ఉదాహరణ

### -ఒలింపిక్ గోల్డ్‌మెడలిస్ట్ నీరజ్‌చోప్రా




**హైదరాబాద్:** భారత్ స్పోర్టింగ్ నేషన్‌దిశగా పయనిస్తుందని ఒలింపిక్ గోల్డ్‌మెడలిస్ట్ నీరజ్‌చోప్రా అన్నారు. సోమవారం హైదరాబాద్ వచ్చిన నీరజ్ గచ్చిబౌలిలోని గోపీచంద్ అకాడమీని సందర్శించాడు. అనంతరం బంజారాహిల్స్‌లో జరిగిన ఓకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోలిస్తే క్రీడారంగ పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయన్నారు. క్రీడాకారులు, క్రీడారంగం అభివృద్ధి చెందుతుందని అనడానికి ఆసియా క్రీడల ఫలితాలే నిరద్శనం అన్నారు. గత ఆసియాకప్ కంటే ఈసారి 37పథకాలు అధికంగా సాధించడంతో పాటు 100మెడల్స్ మైలురాయిని కూడా అధిగమిచామని పేర్కొన్నారు. ఈస్ఫూర్తితో మరింత మంది క్రీడాకారులు తయారువుతారని ఇంత పెద్దదేశంలో ఇప్పటికిప్పుడు అత్యద్భుతంగా క్రీడామౌలిక సదుయాలను మెరుపర్చాలంటే కష్టమని ఇందుకు కొంత సమయం పడుతుందన్నారు. ఈలోపు యువత తమకు అదుబాటులో ఉన్న సదుయాలను ఉపయోగించి, పట్టుదల ఓపికతో లక్ష్యం దిశగా ప్రయాణం చేయాలని సూచించారు. హైదరాబాద్ గురించి మాట్లాడుతూ తాను గచ్చిబౌలి నుంచి వస్తుండగా చేస్తే ఎత్తైన భవనాలు, ఎంఎన్సీ కంపెనీలతో రూపురేఖలు మొత్తం మారిపోయాయని తెలిపారు. హైదరాబాద్‌లో స్పోర్టింగ్ కల్చర్ చాలా బాగుంటుందని ఇక్కడ బ్యాడ్మింటన్, వాటర్ స్పోర్ట్స్‌కు మంచి సదుపాయాలున్నాయని నీరజ్ చోప్రా పేర్కొన్నారు.

# ఇద్దరు క్రికెటర్లపై హెచ్‌సిఎ వేటు

## మహ్మద్ బాబిల్లేవ్, శశాంక్ మెహ్రోత్రాలపై ఐదేళ్లపాటు నిషేధం

### జట్టు ఎంపిక సమయంలో తప్పుడు పత్రాలు అందజేశారని ఆరోపణ

**హైదరాబాద్:** హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సిఏ ) తాజాగా ఇద్దరు క్రికెటరన్లపై నిషేదం వేటు వేసింది. అండర్ 19, క్రికెటర్ మహ్మద్ బాబిల్లేవ్, రిజిస్టర్ అటగాడు శశాంక్ మెహ్రోత్రాలను ఐదేళ్లపాటు నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జట్టు ఎంపిక సమయంలో వీరిద్దరూ తప్పుడు పత్రాలు సమర్పించినట్లు హెచ్‌సిఏ నిర్ధారించింది. మోసపూరితంగా పత్రాలు రూపొందించి, వాటి సాయంతో జట్టుకు ఎంపికవ్వాలని భావించారని హెచ్‌సిఏ ఆరోపించింది.

దీనిపై హైదరాబాద్ క్రికెట్ సంఘం సిఈఓ సునీల్ కాంటే స్పందించారు. తమ విచారణలో సదరు ఆటగాళ్లు దోషులని నిర్ధారణ అయియ్యిందని, దాంతో వారిని జట్ల నుంచి తొలగించామని వెల్లడించారు. హెచ్‌సిఏ నిబంధనల పట్ల క్రికెట్ క్లబ్బులు, కోచింగ్ అకాడమీలు ఆటగాళ్లకు అవగాహన కల్పించాలని సూచించారు. మెరుగైనక్రికెట్ వ్యవస్థ కోసం తాము కృషి చేస్తున్నామని కాంటే పేర్కొన్నారు.

# చమురు ధరలు పైపైకి

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ ఇజ్రాయెల్‌పై పెద్దఎత్తున రాకెట్ల దాడి చేసింది. ఈ దాడిలో ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంతం ఎక్కువగా దెబ్బతింది. వందలాది మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి ప్రారంభించిన తర్వాత చమురు ధరలు సోమవారం 4శాతానికిపైగా పెరిగాయి. ముడిచమురు అధికంగా ఉన్న ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొనడంతో చమురు సరఫరాలపై ఆందోళనలు తలెత్తాయి. దీంతో ముడి చమురు ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఆసియా మార్కెట్లో బ్రెంట్ 4.7 శాతం పెరిగి 86.65 డాలర్లకు చేరుకోగా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియన్ 4.5శాతం పెరిగి 88.39 డాలర్లకు చేరుకుంది. రష్యా, సౌదీ అరేబియా ఉత్పత్తి కోతల కారణంగా సరఫరా తగ్గిపోవడంతో చమురు ధరలు ఇప్పటికే పెరిగాయి. తాజాగా ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధ సంక్షోభం ప్రపంచ ద్రవ్యోల్బణ ఆందోళనలను మరింత పెంచుతోంది. ప్రధాన చమురు ఉత్పత్తి దేశాల్లో ఇరాన్ కూడా ఒకటి. తాజాగా ఈ దేశం హమాస్‌కు మద్దతిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి ప్రతీకారంగా ఒకవేళ ఇరాన్‌పై దాడులు జరిగితే పరిస్థితులు దిగజారుతాయి. చమురు సరఫరాకు కీలకంగా ఉన్న హార్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు తప్పవు. గతంలో ఓ సారి అమెరికా యుద్ధనౌకల్ని పంపేందుకు యత్నించిన సమయంలో హార్మూజ్‌ను మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించింది. తాజా ఉద్రిక్తతలు ప్రస్తుతం ఈ ప్రాంతానికి మాత్రమే పరిమితమైతే ఫర్వాలేదు. కానీ సౌదీ అరేబియా సహా ఇతర దేశాల వరకు పాకితే మాత్రం ప్రమాదం పొంచి ఉన్నట్లేనని నిపుణులు విశ్లేషిస్తున్నారు.





# 'షెకెల్'కు సెంట్రల్ బ్యాంకు మద్దతు

**జెరూసలేం, అక్టోబరు 9:** ఇజ్రాయెల్, గాజా మధ్య నెలకొన్న యుద్ధం, సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో బ్యాంకు ఆఫ్ ఇజ్రాయెల్ సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. బహిరంగ మార్కెట్లో గరిష్టంగా 30 బిలియన్ డాలర్ల విదేశీ కరెన్సీని విక్రయించే ప్రణాళికలను సోమవారం ప్రకటించింది. దీంతో ఆ దేశ కరెన్సీ షెకెల్ భారీ నష్టాల నుంచి కోలుకుంది. గాజాలో పాలస్తీనా తీవ్రవాదులతో ఇజ్రాయెల్ పోరు నేపథ్యంలో ఆర్థిక పరిస్థితిని స్థిరీకరించే లక్ష్యంతో సెంట్రల్ బ్యాంకు ఈ నిర్ణయం తీసుకుందని నివేదిక వెల్లడించింది. స్వాప్ మెకానిజమ్ ద్వారా లిక్విడిటీని అందించేలా కృషి చేయనుంది. అలాగే మారకపు రేటులో అస్థిరత, మార్కెట్లు సాఫీగా కార్య కలాపాలకు అవసరమైన ద్రవ్యతను నిర్ధారించడానికి రాబోయే కాలంలో మార్కెట్లో జోక్యం చేసుకుంటామని తాజాగా విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. ప్రకటనకు ముందు షెకెల్ 2 శాతానికిపైగా క్షీణించింది. డాలర్ మారకంలో 3.92 వద్ద 7-1/2 సంవత్స రాల కనిష్టస్థాయికి చేరుకుంది. ఇప్పటికే బలహీనంగా ఉన్న షెకెల్ 2023లో యునైటెడ్ స్టేట్స్ కరెన్సీకి వ్యతిరేకంగా 10శాతం క్షీణతను నమోదు చేసింది. ఈ క్షీణతకు ప్రధానంగా ప్రభుత్వ న్యాయపరమైన సమగ్ర ప్రణాళిక కారణంగా చెబుతున్నారు. ఇది విదేశీ పెట్టుబడులను గణనీయంగా పరిమి తం చేసిందని కూడా తెలిపింది. ముఖ్యంగా దేశంలోని టెక్ రంగానికి విదేశీ ప్రవాహాల పెరుగుదల మధ్య 200 బిలియన్ డాలర్లకు మించిన విదేశీ నిల్వలు పేరుకుపోవడంతో, ఇజ్రాయెల్ 2008 నుంచి విదేశీ కొనుగోళ్ల ద్వారా గణనీయమైన మొత్తాన్ని సంపాదించింది. ఎగుమతిదారులను రక్షించేలా ఈ ప్రణాళిక లని బ్యాంకు ఆఫ్ ఇజ్రాయెల్ గవర్నర్ అమీర్ యారోన్ రాయిటర్స్‌కు తెలియ చేశారు. కాగా ఇజ్రాయెల్ పాలస్తీనా యుద్ధంతో గ్లోబల్ క్రూడాయిల్ ధరలు భగ్గుమంటున్నాయి. ఇజ్రాయెల్‌పై హమాస్ మిలి టెంట్ల మెరుపుదాడి, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు వరుస వైమానిక దాడులు అక్కడి ప్రజలకు అతలాకుతలం చేస్తున్నాయి.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, అక్టోబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభ మైన మార్కెట్లు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఉద్రిక్తతలు మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. చమురు ధరలు పెరగడమూ సూచీలను కలవరపెట్టింది. ఇదే కారణంతో అంతర్జాతీయ మార్కెట్లలోనూ అనిశ్చితులు నెలకొన్నాయి. చివరికి సెన్సెక్స్ 483.24 పాయింట్లు క్షీణించి 65,512.39 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 141.15 పాయింట్లు నష్టపోయి 19,512.35 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సి ఎల్ టెక్నాలజీ, టిసిఎస్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, ఎస్‌బిఐ, ఏసియన్ పెయింట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టైటాన్ కంపెనీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. ప్రధానమంత్రి కుసుమ్ నుంచి రూ.149.71 కోట్ల ఆర్డర్ లభించి నట్లు శక్తి పంప్స్ సోమవారం వెల్లడించింది. దీంతో ఈ షేరు 1.78శాతం క్షీణించి రూ.900 వద్ద నిలిచింది. కొత్త వెబ్ ఆధారిత కమొడిటీ డెరైవేటివ్స్ ప్లాట్‌ఫామ్‌ను తెరిచేందుకు సెబి టెక్ ప్యానెల్ నుంచి తమ ఆమోదం లభించినట్లు ఎంసిఎక్స్ వెల్లడించింది. కంపెనీ షేర్లు 1.25శాతానికిపైగా పెరిగి రూ.2,065 వద్ద నిలిచింది. ఇంట్రాడేలో ఈ షేరు రూ.2,150 వద్ద యేడాది గరిష్టానికి చేరింది.

# పసిడి ధరలపై ఇజ్రాయెల్-హమాస్ 'వార్' ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. వరుసగా నాలుగు రోజుల నుంచి బంగారం ధర ఏకంగా 10 గ్రాములకు రూ.1000 వరకు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు సోమవారం రూ.200 మేర పెరిగింది. చెన్నైలో రూ.53,650, ముంబైలో రూ.53,350, ఢిల్లీలో రూ.53,500, కోల్‌కతాలో రూ.53,350, బెంగళూరులో రూ.53,500, కేరళలో రూ.53,350, వడోదరలో రూ.53,400, జైపూర్‌లో రూ.53,500, కోయంబత్తూరులో రూ.53,650, మంగళూరులో రూ.53,500, నాసిక్‌లో రూ.53,380, బళ్లారిలో రూ.53,500గా ఉన్నాయి. ఇక 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.220 మేర పెరిగింది. ఈ క్రమంలో దేశంలో ప్రముఖ నగరాల్లో రిటైల్ ధరలనుగమనిస్తే, చెన్నైలోరూ.58,530, ముంబైలో రూ.58,200, ఢిల్లీలో రూ.58,350, కోల్‌కతాలో రూ.58,200, బెంగళూరులో రూ.58,200, కేరళలో రూ.58,200, వడోదరలో రూ.58,250, జైపూర్‌లో రూ.58,350, కోయంబత్తూరులో రూ.58,530, మంగళూరులో రూ.58,200, నాసిక్‌లో రూ.58,230, బళ్లారలో రూ.58,200 వద్ద కొనసాగుతున్నాయి. అదేవిధంగా విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,350లు ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.58,200లుగా కొనసాగుతున్నాయి. వెండి ధర కేజీకి రూ.500 పెరిగి రూ.75,500 వద్ద రిటైల్ విక్రయాలు కొనసాగుతున్నాయి.



# టాప్‌గేర్‌లో రిటైల్ వాహన విక్రయాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** సెప్టెంబరులో వాహన రిటైల్ విక్రయాలు 20 శాతానికిపైగా పెరిగాయి. పండుగ సీజన్ నేపథ్యంలో విక్రయాలు ఊపందుకున్నాయని వాహన డీలర్ల సమాఖ్య సోమవారం తెలిపింది. 2022 సెప్టెంబరులో 15,63,735 యూనిట్ల విక్రయాలు నమోదైనట్లు వెల్లడించింది. అవి గత నెలలో 20శాతం పెరిగి 18,82,071 యూనిట్లకు చేరినట్లు పేర్కొంది. దేశవ్యాప్తంగా 1,352 ఆర్‌టిఓ కార్యాలయాల నుంచి సమాచారాన్ని సేకరించినట్లు వెల్లడించింది. ద్విచక్ర వాహన విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 22 శాతం పెరిగి 13,79,137 యూనిట్లకు చేరాయి. క్రితం యేడాది ఇవి 10,78,286 యూనిట్లుగా ఉన్నాయి. ప్రయాణికుల వాహన రిజిస్ట్రేషన్లు క్రితం యేడాది సెప్టెంబరులో 2,79,137 యూనిట్లుగా నమోదు కాగా, ఈ సారి అవి 19శాతం పెరిగి



3,32,248 యూనిట్లకు చేరాయి. కొత్త వాహనాల విడుదల కూడా విక్రయాలు పుంజుకోవడానికి దోహదం చేసినట్లు ఫాడా తెలిపింది. ట్రాక్టర్ల విక్రయాలు మాత్రం క్రితం యేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం సెప్టెంబరులో 10శాతం తగ్గి 54,492 యూనిట్లకు పడిపోయాయి. త్రిచక్ర వాహన విక్రయాల్లో 49శాతం వృద్ధి నమోదైంది. క్రితం యేడాది 68,937 యూనిట్లు అమ్ముడు కాగా, ఈ సంవత్సరం అవి 1,02,426 యూనిట్లకు చేరాయి. వాణిజ్య వాహన విక్రయాలు వార్షిక ప్రతిపాదికన ఐదు శాతం పెరిగి 80,804 యూనిట్లకు చేరాయి.

# వాణిజ్యం

## అరేబియా పెట్రోలియం షేర్ల పతనం

**ముంబై, అక్టోబరు 9:** అరేబియా పెట్రోలియం సోమవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. మార్కెట్లోకి షేర్లు 10.57 శాతం ప్రీమియం రేటును లిస్ట్ అయ్యాయి. అయితే సోమవారం బలహీన మార్కెట్లలో అరేబియా పెట్రోలియం షేర్లు రూ.77.40 వద్ద లిస్టయ్యాయి. అయితే తర్వాత కొద్దిసేపటికే ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో 4శాతం మేర క్షీణతను నమోదుచేశాయి. దీంతో ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ ప్లాట్‌ఫారమ్‌లో కంపెనీ షేరు ధర పడిపోయి రూ.74.25కి చేరుకున్నాయి. అరేబియన్ పెట్రోలియం ఐపిఒ మొత్తం 19.91 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ ఐపిఒ రిటైల్ కోటా 23.19 రెట్లు, ఇతర కేటగిరీల్లో సభ్యత్వం 15.72 రెట్లు నమోదైంది. ఐపిఒ కోసం లాట్ పరిమాణాన్ని 2వేల షేర్లుగా కంపెనీ నిర్ణయించింది. ఎవరైనా ఇన్వెస్టర్ఇందులోపాల్గొనాలంటే రూ.1,40,000 కనీస పెట్టుబడిగా పెట్టారు. సెప్టెంబరు 25న తెరవబడి ఐపిఒ సెప్టెంబరు 27న ముగిసింది. ఈ క్రమంలో ఐపిఒ ధరను రూ.70గా కంపెనీ ప్రకటించింది. దీని ద్వారా కంపెనీ రూ.20.24 కోట్లను మార్కెట్ల నుంచి సమీకరించింది.

## ఇ-ఫ్యాక్టరీ ఎక్స్‌పీరియన్సెస్ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, అక్టోబరు 9:** స్టాక్‌మార్కెట్లో సోమవారం ఇ-ఫ్యాక్టరీఎక్స్‌పీరియన్సెస్ ఐపిఒ ఎంట్రీ ఇచ్చింది. స్టాక్ మార్కెట్లో 53.33 శాతం ప్రీమియంతో ఐపిఒ ఎన్‌ఎస్‌ఇలో రూ.115 ధర వద్ద అద్భుతమైన జాబితాను నమోదుచేసింది. పైగా లిస్టింగ్ జరిగిన కొద్ది సేపటికే కంపెనీ షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో కంపెనీ షేరు ధర రూ.120.75 స్థాయికి చేరుకుంది. ఇ-ఫ్యాక్టరీ ఎక్స్‌పీరియన్సెస్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్‌కోసం సెప్టెంబరు 27నుంచి అక్టోబరు 3 వరకు తెరవబడింది.ఐపిఒ కోసం ప్రైస్ బ్యాండ్ రూ.71 నుంచి రూ.75గా కంపెనీ నిర్ణయించింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ 25.92 కోట్లకు చేరింది. దీని కోంస 34.56 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. ఐపిఒలో ఒక్కో లాట్ పరిమాణం 1600షేర్ల చొప్పున విక్రయించింది. అంటే ఐపిఒలో పాల్గొనాలంటే ఇన్వెస్టర్లు కనీసం రూ.1,20,000 పెట్టుబడిగా పెట్టారు. ఈ ఐపిఒకు మార్కెట్ల నుంచి అపూర్వమైన స్పందన రావడంతో 4 రోజుల్లో 80 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.7.38 కోట్లను సమీకరించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.